అనుబంధము

[Registered No. 1118]

ఆంధ్రపత్రిక

విడిపత్రిక అణా.

Founder
K. NAGESWARA RAO

ANDHRA PATRIKA

Editor
S. SAMBHU PRASAD

Vol. 28 ★ మదరాసు 18-5-41 ఆదివారము MADRAS, SUNDAY MAY 18, 1941 ★ No. 47

లిబియాలో
బ్రిటిషు విజయములు

చైనా - జపాను
తీవ్రపోరాటము

సిరియాలో అధికంగా జర్మను విమానాలు

ఫ్రాన్సుప్రభుత్వాభిప్రాయం:-

"సిరియాపై బ్రిటిష్ బాంబుప్రయోగం సిరియాపై దండెత్తుట కాజాలదు"

సిరియాలోని ఇటలీ ఆఫీసరులస్థానే జర్మను ఆఫీసర్లు చేరుచున్నారు

లండను, మే 17:—

సిరియా ముఖ్యపట్టణమగు డమస్కసునగరంలో మరొక 16 జర్మను విమానాలు వచ్చి చేరినవి. నిన్న అలెప్పోలో దిగిన విమానాలుగాక యివి కొత్తగా వచ్చినవై యున్నవి.

కెయిరో, మే 17:—

గత 48 గంటలలోను సిరియాలోని విమానాశ్రయములలోనికి మరికొన్ని జర్మను విమానాలు వచ్చి చేరినవి.

లండను, మే 17:—

సిరియాలోని ఇటాలియను అధికార్లు ఫ్రాన్సు ఓడిపోయిన పిమ్మట వ్రాసికోబడిన యుద్ధవిరామ ఒడంబడిక మరతుల ప్రకారం సిరియాలో చేరియున్నారు. కాని, యిటలి ఇటాలియను అధికారులస్థానే జర్మను అధికారులు సిరియాకు పంపబడుచున్నారు. ఇది వరకు ఇచట సాధారణపౌరులుగా ఉండినవారివలెగాక వీరు జర్మనుప్రభుత్వం తరఫు ఏజంట్లుగా అధికార యోగ్యతాపత్రములతో సహా వ్యవహరింప బోవుచున్నారు. ఇచటి ఇటాలియనులు ఇచటినుండి త్వరలోనె వెడలిపోవుదురు. ఈ విషయము సిరియాలోని ఫ్రెంచివారికి ఆందోళన కలుగజేయుచున్నది.

సిరియాలోని ఫ్రెంచిప్రభుత్వంతో బ్రిటిష్‌వారికి పోరాటం అసహ్యకరం

లండను, మే 17:—

సిరియా ఫ్రెంచివారిది. అచటనున్న ఫ్రెంచిప్రభుత్వంతో బ్రిటిష్‌వారికి పోరాటము వచ్చునని బ్రిటిష్‌వారు ఇదివరకే యూహించి యుండిరి. కాని అట్టి పరస్పర సంఘర్షణ చాలా అసహ్యకరమైనది. బ్రిటిష్‌వారి మనస్సుకు కంటకమైనది.

ఫ్రాన్సు యుద్ధములో ఓడింపబడక పూర్వం సిరియాలో 60 వేల ఫ్రెంచిసైన్యం ఉండేది. ఈ సైన్యం అప్పుడు వేగాండు సేనాని ఆధిపత్యంక్రింద ఉండేది. కాని ఫ్రాన్సు ఓడిపోయిన తర్వాత చాలా సైన్యం రద్దు చేయబడింది.

అందులో ఇప్పుడు సగంవంతుమాత్రమే సిరియాలోఉన్నది. ఈసేన యావత్తు జనరలు డెంట్జుగారి ఆధిపత్యంక్రింద ఉన్నది. ఈ సైన్యానికి మందు సామగ్రికూడ చాలా తక్కువగా ఉన్నది. ఫ్రాన్సు ఓడిపోయిన పిమ్మట, ఇటాలియను అధికార్లున్ను జర్మను అధికార్లున్ను కలిసిన కమిటీ సిరియాకు పంపబడినది. ఈ కమిటీవచ్చి యీ మందుసామగ్రి ఆయుధసామగ్రిని చాలావరకు నాశనం చేసింది.

ఇప్పుడు డెంట్జుసేనాని తనసేననుజర్మను సేనతో చేర్చేయుటల, బ్రిటిషువారికి చిక్కులను కల్పించినవాడగును.

సిరియామీద బ్రిటిషువిమానాలు బాంబులను వేయుటవల్ల ఫ్రాన్సుయెడల బ్రిటిషువారు శత్రుత్వమును ప్రకటించినట్లే యగును.అని జనరలు డెంట్జుగారు అన్నారు. కాని, ఫ్రాన్సులోని విచీ ప్రభుత్వమువారు అట్లా అనలేదు. బహుశః జర్మను ప్రభుత్వం వారి సలహా ననుసరించి విచీప్రభుత్వం పల్కియుండవచ్చును. "సిరియామీద బ్రిటిష్ బాంబులు ప్రయోగింపబడినంతమాత్రమున సిరియాపై బ్రిటిష్‌వారు దండెత్తినట్లుగా భావింపజాలము." అని విచీ ప్రభుత్వం చెప్పినది.

ఫ్రెంచివారు జర్మనీకి తోడ్పడుటకూడదని అమెరికానుండి ప్రెసిడెంటు రూజువెల్టుగారు హెచ్చరించియున్నారు. కనుక సిరియాలోని తమ ప్రతినిధియగు జనరలు డెంట్జు తన సేనను జర్మనులకు తోడ్పాటుగా ఇవ్వకూడదని ఫ్రెంచి ప్రభుత్వము ఉత్తరవు చేయవలెను.

కెయిరో, మే 17:—

సిరియాలోని ఫ్రెంచిగవర్నరు అను జనరలు డెంట్జుగారు (అచటి ఫ్రెంచి సేనాని కూడా)అచటి దీవటులోనున్న బ్రిటిష్‌కాన్సులు జనరలు తన అధికారిణి తెలియజేసెను:-

సిరియను విమానాశ్రయములపై బ్రిటిషు విమానాలు బాంబులువేయడం అక్రమం అని అధికారిణి పేర్కొనెను.

స్వతంత్ర ఫ్రెంచిసేనలు సిరియాలోని ఫ్రెంచిసేనలతో పోరాడును

లండన్, మే 17:—

మధ్య ప్రాచ్యములోని స్వతంత్ర ఫ్రెంచి పక్షనాయకుడైన జనరలు కౌట్రూగారు సిరియాలోని ఫ్రెంచివారిని ప్రబోధించుచు ఇట్లు విజ్ఞాపించిరి— ఫ్రెంచి సామ్రాజ్యంలోని దేశాలను జర్మనీవారు ఆక్రమించుకొనుము అని అంటున్నారు.

ఈమాట నమ్మకండి. ఇది మోసం. బ్రిటిష్‌వారిమీదకు జర్మనులు దండెత్తుటకు వీలుగా సిరియాను ఫ్రాన్సుప్రభుత్వం జర్మనులకు ఒప్పగించింది. ఇక్కడకు వచ్చిన జర్మను విమానాలు ఇరాకుమీదకు దండెత్తుచున్నవి. అచటి బ్రిటిష్‌సేనతో పోరాడుటకు పోవుచున్నది. జర్మనులు సిరియాలో ప్రవేశించి సిరియా తమదే అంటారు. సిరియాలో 800 టన్నుల ఆయుధములు మందుసామగ్రి బాల్బేకులోని గిడ్డంగులనుండి బాగ్దాదుకు (సిరియాకు రైలుమీద) జర్మనులు చేర్చుచున్నారు మెసపొటేమియాలో యుద్ధం చేయుటకు సంకల్పించియున్నారు.

ఈ విధంగా జర్మనులు చేస్తుంటే సిరియా ప్రభుత్వం చెయ్యనిచ్చుచున్నది. దీనిపే రేమనగా శత్రువుకు సహాయం చెయ్యడమన్న మాట. ఇది మాతృదేశానికి ద్రోహం చెయ్యడం ఉండదు. మీరు ఇట్టిపని చెయ్యవద్దు. ఆయుధములు చేతబట్టి జర్మనులను ఎదిరించి పోరాడండి. శత్రువులను తరిమివేయండి.

ఇరాకులో కిరసనాయిలుగనులుపోతే బ్రిటిషువారికి నష్టంలేదు కాని కొంచెంనష్టం

మాస్కో, మే 17:—

రష్యాలోని రెడ్‌స్టార్ పత్రిక యిట్లు వ్రాసెను:—ఇరాకులోని మోసూలువద్దనున్న కిరసనాయిలుగనులు ధ్వంసమై బ్రిటిష్‌వారికి దక్కకపోయినప్పటికి బ్రిటిషువారికి నష్టం లేదు. ఇరాకులోను, బహ్రేనులోను, సౌదీ అరాబియాలోను ఉన్నటువంటి బ్రిటిష్‌వారి తాబూకు ఇతర కిరసనాయిలు గనులవల్ల సౌదీనా 125 లక్షల టన్నుల కిరసనాయిలు లభింపగలదు

అయితే పర్షియను సింధు శాఖ ద్వారా కిరసనాయిలు రవాణానావలద్వారా తెప్పించుకోవలసి ఉంటుంది. అందువల్ల ఎక్కువ కిరసనాయిలు రవాణానావలు మాత్రంకావాలి. ఇరాకులోని కిరసనాయిలు గనులు బ్రిటిషువారి వశములోనుండి పోయినందువల్ల బ్రిటిషువారికి చాలా నష్టం కలుగునని బ్రిటిష్ పత్రికలు వ్రాసినవి కాని, అంతమాత్రంచేత బ్రిటిషువారికి విపరీతనష్టం కలుగజాలదు.

బ్రిటిషు యుద్ధమంత్రి కెప్టను మెర్గసనుగారు విమానవిధ్వంసక ఫిరంగులను తణికీచేయుట.

హబానియాపై జర్మనువిమానదాడి

ఇటాలియను విమానములు ఇరాకు చేరినవి

రాజకీయఖైదీలను రషీదాలీ విడిపించెను

కెయిరో, మే 17:—

జర్మను హెంకెలుబాంబర్లు మెస్సరుష్మిట్సు విమానసమూహంతో హబానియాలోని బ్రిటిషువిమానస్థానముపై దాడి జరిపినవి. నష్టం స్వల్పము, జనహాని తక్కువ, అని బ్రిటిషు విమానశాఖవారు ప్రకటించిరి.

ఇరాకుకు ఇటాలియనువిమానములు చేరినవి

రోము, మే 17:—

ఇటాలియనువిమానములు ఇరాకు విమానాశ్రయములకువచ్చి చేరినవని ఇస్టాంబూలు నుండి ఇటాలియనువార్తాసంఘమునకు తెలిసినది. అవి చేరినట్లు లండనులో ఇంకా గ్రువపడలేదు.

రాజకీయఖైదీలను రషీదాలీ వదిలిపెట్టెను

కెయిరో, మే 17:—

రషీదాలీ ప్రభుత్వము రాజకీయఖైదీలనందరిని విడుదలజేసెనని బాగ్దాదునుండి వార్త వచ్చినది.

అందులో మాజీప్రధానియైన హెల్మీత్ సూలేమాన్ ఒకడు. ఆయనను ఇప్పుడు మాస్కోలో ఇరాక్ మంత్రిగ నియమించారు.

ఇరాక్ యుద్ధమంత్రి అంకారానుండి వెళ్లెను

అంకారా, మే 17:—

ఇరాక్ యుద్ధమంత్రి నజీ షౌకత్ నిన్న టారస్ ఎక్స్‌ప్రెస్సులో సిరియాకు వెళ్లెను. అతనికి ఇరాకుప్రతినిధి, టర్కీ విదేశాంగ మంత్రి కార్యదర్శి వీడ్కోలునిచ్చిరి.

సోవియటు వాలంటీర్లు వెళ్లుటలేదు

లండను, మే 17:—

సోవియటుపెలట్లు ఇరాకీ విమానదళములో వలంటీర్లుగా చేరవచ్చునని సోవియటుప్రభుత్వము అనుమతించుచున్నదని బాగ్దాదురేడియో తెలిపినవార్త నిజం కాదని టాస్ ఏజెన్సీ తెలిపినదని మాస్కోరేడియో చెప్పినది. బాగ్దాదువార్త కేవలం ఊహా కల్పితమట.

బ్లాంబర్గు శవ ఖననము

లండను, మే 17:—

జర్మనుఫీల్డుమార్షలుకుమారుడైన అర్నస్ట్ వాన్ బ్లాంబర్గుయొక్క శవమును ఖననమునకు కొనిపోవునప్పుడు రషీదాలీ స్వయంగా వెళ్లెనని స్వతంత్ర ఫ్రెంచి ఏజెన్సీ కెయిరో విలేఖరి తెలుపుచున్నారు.

కలోను, బలోనుపై బ్రిటిషు దాడి

ఫ్రెంచి కోస్తాపై శనివారంరాత్రి పెద్దదాడి

జర్మను బారుఫిరంగులపై గురిపెట్టి దెబ్బ తీయబడెను

లండను, మే 18:—

శనివారంరాత్రి బ్రిటిషు బాంబర్లు అలలు అలలుగా వెళ్లి ఫ్రెంచి కోస్తాలో ముఖ్యస్థానములపై బాంబులు కురిపించినప్పుడు, జోనరు జలసంధులకు ఇంగ్లీషువైపు పట్టణములు కదలిపోయినవి.

దండయాత్రా రేవులపై వరసగా బ్రిటిషు విమానదాడి జరుగుట ఇది మూడో రాత్రి. ఈ దాడులలో ఇంత గొప్పగా పేలుళ్లు దక్షిణ ఇంగ్లాండులో ఇంతకుముందు వినబడలేదు.

ఇండ్ల కిటికీలు తలుపులు వణికిపోయినవి. తీరువాలలో భద్రంచేసిన కుటుంబాలంకారములు పడిపోయినవి. ఆకాశాన్నంతా వెలుతురు వ్యాపించింది. దానిని బట్టి బ్రిటిషు బాంబర్లు కొత్తరకం గొప్ప బాంబులు వినియోగించినట్లు తెలిసినది. డంకర్కు-బలోను మధ్యకోస్తామీద ముఖ్యంగా దాడి జరిగినది. అనేక శోధన దీపములు ఆకాశాన్ని తుడిచివేసినది. జర్మను ధూరక్షణ ఫిరంగులు అద్భుతంగా ఉల్లిపాయ గుండ్లు గుప్పించినవి. కౌఫ్గ్నిస్నెజ్, కలేలోని జర్మను బారుఫిరంగులపై బాంబు చేసినట్లు కనబడినది.

కలోను, బలోనుపై దాడి

లండను, మే 15:—

నిన్న (శుక్రవారం) రాత్రి కలోనుపై బ్రిటిషుబాంబర్లు తీవ్రమైనదాడి జరిపినవి. దాడినది రెండువైపుల పరిశ్రమిక స్థానములలో పెద్దమంటలు రేగినవి

చిన్నబాంబర్ల జట్టులలోను డాకులపై జయప్రదంగా దెబ్బతీసినవి.

నిన్నపగలు నార్వేలోస్తా ప్రాంతనావలపై బ్రిటిషు విమానములు దాడిజరిపినవి. 2500 టన్నుల సరఫరానావ ముంచబడినవి.

ఇరాక్ - బ్రిటనుతగాదా

(33)

ప్రెసిడెంటు రూజువెల్టు మధ్యవర్తిత్వము చేయవలెను

టర్కీలో ఆఫ్‌గన్ రాయబారి విజ్ఞాపనము

అంకారా, మే 18:—

ఇరాక్-బ్రిటను తగాదాలో ప్రెసిడెంటు రూజువెల్టు మధ్యవర్తిత్వము చేయవలెనని టర్కీలో ఆఫ్‌గన్ రాయబారిగానున్న యతడు విజ్ఞాపన పంపుచున్నట్లు నమ్మకముగా తెలియుచున్నది. ఈయన యిదివరకు ఆఫ్‌గనిస్థాన విదేశాంగమంత్రిగా నుండెను.

లిబియా విజయములు

(33)

500 జర్మనులు ఖైదీలయినారు

అంబాఅలాగీ రెండువైపుల సామ్రాజ్యసేనచేరెను

సోమాలిలాండులో డాంటీ రేవును ఆక్రమించుట

కెయిరో, మే 17:—

బ్రిటిషుసైన్యప్రధానస్థానమువారిట్లు తెలిపిరి:—

నిన్న లిబియాలో కాపుజోను రక్షించుచున్న జర్మనులపై బ్రిటిషుయంత్రదళములు దూకి, 500 కు పైగా జర్మను ఖైదీలను పట్టుకొనిరి. జర్మను కవచిత యుద్ధశకటములు అనేకములు పనికిరాకుండా జేయబడినవి.

టొబ్రూకుప్రాంతమున బదులు దాడిలో బ్రిటిషుసైనికులు ఇద్దరు అధికార్లను, 60 మంది జర్మను, ఇటాలియను సైనికులను పట్టుకొనిరి.

అబిసీనియాలో ఉత్తరమునుండి భారతీయ సైనికులు దక్షిణమునుండి దక్షిణాఫ్రికా సైనికులు అంబాఅలాగీని ఇంచుమించు చుట్టివైచిరి. దక్షిణప్రాంతమున ఆజ్జేకు 12 మైళ్లు ఉత్తరమున గియాబిసీరౌను మన సైనికులు ఆక్రమించిరి.

ఇటాలియను సోమాలిలాండు ఈశాన్యమున ఇటలీవారి ముఖ్యరేవైన డాంటీని మనసైనికులు ఆక్రమించిరి.

లండను వార్త

లండను, మే 17:—

టొబ్రూకు రక్షణప్రాంతములలో బ్రిటిషువారు తమ పంక్తులను ముందుకుసెట్టినారని లండనులో తెలిసింది.అబిసీనియాలోసెఫెల్లీ ఉత్తరమున 50 మైళ్లలోనున్న అడ్డోలవద్దకు బ్రిటిషుసైనికులుచేరిరి. శత్రుసైన్యము నుండి పారిపోయివచ్చిన 80 మంది అక్కడ ఉండిరి.

అంబా అలాగీవద్ద యుద్ధం

అంబా అలాగీలో కరెన్ వలెనే 10 వేల అడుగుల ఎత్తుకు,వంపుగానున్నరస్తా ఉన్నది. అక్కడ యుద్ధం జరుగుచున్నది. అది మంచి దుర్గము. మెట్లలను పట్టుకొనడానికి యుద్ధం జరుగుచున్నది. బ్రిటిషువారు ప్రతిదినం ఖైదీలను, పారిపోయివచ్చినవారిని పట్టుకొంటున్నారు. అంబా అలాగీలో 10,15 వేల ఇటాలియను సైన్యం ఉంటుంది. దానిగతి తెలిసిపోయినదే. అది పడిపోయిన తర్వాత, గోండార్, జిమ్మా, మాత్రమే మిగిలియుండును. జిమ్మా సమీపమున శత్రుసైన్యం చేరియున్నది. కాని అంబా అలాగీ పతనమైన తర్వాత, అడ్డిస్ అబాబా-అస్మారా పెద్దరస్తాలో శత్రువు లేకుండును, దేశము నంతను నడప వీలగును.

బ్రిటిషు విమానచర్యలు

బ్రిటిషు విమానములు శుక్రవారం చేసిన పనులనుగురించి ప్రకటన చేయబడినది. శత్రుసైన్యములు, యంత్రదళములపై మరఫిరంగులు ప్రేల్చబడినవి. రెండు మెస్సరుష్మిట్లను బ్రిటిషువిమానములు కూల్చినవి. అబ్రోమాలో దక్షిణాఫ్రికావిమానములు ఒక జంకర్సు విమానమును కూల్చినవి. బెంఘాజీ, డెర్నా- ఎలిగజలా, బార్జిపై బ్రిటిషు బాంబర్లు దాడిజరిపి ప్రతిచోట చాలా నష్టం కలిగించినవి. మేనిడి, హసానీ, అను గ్రీకు విమానాశ్రయములపై మే 13-14, 14-15 రాత్రులలో తీవ్రమైనదాడులు జరిపి, హసానీలో 9 శత్రువిమానములను, మేనిడీలో రెండు విమానములను నాశనంచేసినవి.

బ్రిటిషు విమానదాడి

లండను, మే 18:—

గత రాత్రి బ్రిటిషు విమానాలు కలోను మీద బాంబులు వేసెను.

మధ్యచైనాలో జపానుయత్నం భగ్నమైనది

షెన్సీలో చైనీయులు వెనుకకు మరలుచున్నారు

చోయాంగును జపానీయులు పట్టుకొన్నారు

చంకింగు, మే 17:—

మధ్యచైనాలో మేనెలలో జపానీయులు ప్రారంభించిన పెద్దయత్నం దక్షిణషెన్సీలో తప్పు, తక్కిన అన్నిచోట్ల భగ్నమైపోయింది. దక్షిణషెన్సీలో చైనీయులు శత్రుబలం చాలా ఎక్కువగానున్నందున యెల్లోనది ప్రాంతములను వదలి, జపానీయుల వెనుకవైపునకు తిరుగుచున్నారని, శనివారంనాటి చైనీయ సెంట్రల్ డెయిలీన్యూసు తెలుపుచున్నది. దక్షిణహోనాను, ఉత్తరహూపేలో, జపానీయులకు అనితనష్టంకలిగించి, వారిని తొలి స్థానములకు చైనీయులు తరిమివేసిరి.

ఒక నగరం పాతికభాగం నాశనమయ్యెను

శుక్రవారంనాడు నూటికిపైగా జపాను విమానాలు వుంగాంగైలుమార్గాన, యెల్లోనది దక్షిణతీరమునున్న ఒక ముఖ్యనగరమైన లోయాంగుపై దినమంతా దాడిజరిపి, 500 బాంబులువేసి, నగరం పాతికభాగమును నాశనం చేసినవి.

ఉత్తరహోపీలో జపానీయులు వెనకకు తరుమబడిరి. వారు యెల్లోనదివద్దకువచ్చి మళ్లీ వెళ్లిపోయిరని చైనీయ యుద్ధక్షేత్ర నివేదికలు నేడు తెలిపినవి.

జపానీయులు చోయాంగును పట్టుకొనుట

హాంకో, మే 17:—

హోనాను రాష్ట్రి సరిహద్దున ఉత్తర హూపె రాష్ట్రంలో చైనీయ దుర్గమైన చోయాంగును జపానీయ సైనికులు పట్టుకొనిరి.చైనీయ సైనికులు 1653 మందిహతులైరి. 169 మంది ఖైదుచేయబడిరి.

దక్షిణ షెన్సీలో చర్యలు

టోకియో, మే 17:—

దక్షిణ షెన్సీలోని లత్తు చరకింగు సైనికులచుట్టూ జపానీయులు వేసిన సైన్య వలయము క్రమేణ బిగింపబడుచున్నది. అక్కడ చైనీయ 5 వ గ్రూపు సైన్యం, 14 వ గ్రూపు సైన్యం, 9 వ సైన్యం కూడా ఉన్నవి. తూర్పు చేకియాంగులో 10 డివిజనుల చైనా సైన్యము ఓడింపబడెను. జపానీయులు చూకీకి దక్షిణమున 20-30 కిలో మిటర్లు చేరినవి. అక్కడి షెన్సీ ముఖ్యపట్టణమైన హుంగ్సో 45 కిలోమిటర్ల దూరము చూకీకి దక్షిణమున 50 కిలోమిటర్ల దూరమున నున్న పీషాన్ బెకును జపానీయ అగ్రదళములు ఆక్రమించియున్నవి. టుంగ్యాంగునది ఉత్తరతీరమున జపానీయులు చైనీయ 86 వ సైన్యమును డీకొనదగు స్థానముల నేర్పరిచిరి.

చంకింగుపై విమానదాడి

చంకింగు, మే 17:—

శుక్రవారంనాడు 63 జపానువిమానములు ఈ నగరంపై దాడి వచ్చినవి. చైనాపోరాట విమానములు, ఫిరంగులు ఎదిరించినవి. 200 బాంబులు పడినవి. 100 ఇండ్లుకూలినవి.

ముళ్లకంచె

హాంకాంగ్, మే 17:—

చైనాగోరిల్లాలను రాకుండజేయడానికి గాను హాంకాంగుకు 60 మైళ్లదూరమున నున్న సూచౌకు తూర్పున వైల్వేపొడుగున 5 మైళ్ల వరకు ముళ్లతీగలు వేయడానికి జపానీయ సైనికాధికారులు ఆలోచిస్తున్నారు.

హాంకాంగ్ నాంకింగు ఎక్స్‌ప్రెసును సూచౌ దగ్గర రెండువారాలలో రెండో పర్యాయం బాంబుపెట్టి పడగొట్ట యత్నించిన తర్వాత ఈ ఆలోచన జరుగుచున్నది. 14 బండ్లు పడినవి. 8 గంటలసేపు రాకపోకలు ఆగినవి. అనేకమందికి గాయములైనవిగాని ఎవరూ చావలేదు. రైలుమార్గాన అన్ని వంతెనలవద్ద జపానీయులు కట్టిన అడ్డుగదులవల్ల గోరిల్లాలను ఆపవీలులేకపోయినది.

టర్కీనుంచి సిరియాగుండా పోరాదు

బ్రిటిష్ పౌరులు ఆపివేయబడిరి

అంకారా, మే 18:—

టర్కీలోని ఇస్టాంబుల్ నగరమునుండి అంకారానగరమునుండి 40 మంది బ్రిటిష్ పౌరులు సిరియామీదుగా పాలస్తీనాకు పోవలెనని రైలు ఎక్కిరి. సిరియామీదుగా పోవుటకు వీలులేదని బ్రిటిష్‌కాన్సులు సలహా యిచ్చి వారిని అడానావద్ద శనివారం ఉదయము దింపివేసెను.

ఇరాకుకు టర్కీద్వారా మందుసామగ్రి

రైలుబండ్లమీద విశేషంగా పోవుచుండుట

అంకారా, మే 18:—

సిరియానుండి ఇరాకుకు శుక్రవారంనాడు శనివారంనాడు,అనేకరైళ్లమీద అపారమైన యుద్ధాయుధసామగ్రి పంపబడెను. ఈ రైలు టర్కీద్వారా పోవును. యుద్ధసామగ్రులను టర్కీగుండా పంపేయెడల ఒక్కవాగెనుకంటె హెచ్చు అయినయెడలను టర్కీ ప్రభుత్వమునకు తెలియజేయవలెను. కాని ఒడంబడిక పద్ధతిప్రకారం టర్కీ అందుకు అభ్యంతర పరచజాలదు. సిరియాలో ఉన్న పెట్రోలుగాని మందు సామగ్రిగాని స్వల్ప మగుటచేత ఈ రవాణా రహదారి యెక్కువ కాలం సాగదు.

సిరియాలో జర్మనులకు ఫ్రెంచి సహాయం

ఫ్రెంచి మోటారు లారీలలో సైనికులు ఇరాకుకు పంపబడుట

అంకారా, మే 18:—

సిరియాలోని గిడ్డంగులలో ఉన్న సరకులను తీసికొనుటకు ఇటాలియనులు అనుమతించుచున్నారు. ఫ్రెంచి ఉక్కుమోటారు లారీలు మరమ్మతు చేయబడుచున్నవి. సిరియను వాలంటీర్లు అరబ్బీ వాలంటీర్లు సిరియా నుండి ఇరాకుకు ఫ్రెంచి లారీలలో ఎక్కి ఎబూక్ మాత్కు పోవుచున్నారు. ఈ మోటారు లారీల శ్రేణిపై బ్రిటిషు విమానాలు బాంబులను వేసెను.

ఫ్రాన్సు - జర్మనీ సైనికసహాయం

అమెరికాప్రభుత్వ నిర్ణయం

వాషింగుటను, మే 18:—

ఫ్రాన్సున్ను, జర్మనీయున్ను వ్రాసికొన్న ఒడంబడిక పరస్పరసైనికసహాయంకొరకేఅని రాయబారులద్వారా నిర్ధారణగా తెలియుచున్నదనియు యీ ఒడంబడిక పరస్పరము అమెరికా ఖండమునకు అపాయకరములనియు అమెరికా విదేశాంగకార్యదర్శి యనుకార్డెలుహుల్లుగారు గతరాత్రి చెప్పిరి.

అమెరికాలో విదేశీయులను అరెస్టు చేయుట

పోలీసులు హోటళ్లను క్లబ్బులను సోదా చేయుట

న్యూయార్కు, మే 18:—

అమెరికా సంయుక్తరాష్ట్రములలోనున్న విదేశీయులనందరిని పోలీసులు చెకికి సోదాలు చేయుచున్నారు. రోడ్ అను దీవిలో శనివారంరాత్రి వందలకొలది విదేశీయులను పట్టుకొని పోలీసులు సోదాచేసి ప్రశ్నించిరి. హోటళ్లలోను రాత్రి క్లబ్బులలోను ముఖ్యంగా చెకుచున్నారు.

9 వ ఆర్యవైశ్యయువజన మహాసభ

నెల్లూరులో నేడు సమావేశము

శ్రీ కొల్లా కాశీవిశ్వనాథగుప్త అధ్యక్షోపన్యాసము

రాజకీయ స్వాతంత్ర్యముతో నితరసమస్యలన్నియు పరిష్కారమగును

వైశ్య యువజన ధర్మములు

(ట్రంకుటెలిఫోను ద్వారా)

(స్వకీయవిలేఖరి)

నెల్లూరు, మే 18:—

ఆర్యవైశ్య యువజనమహాసభ నేడుదయము సమావేశమైనది. దాదాపు 8 వేల జనమువచ్చిరి. సభ్యులకు శ్రీ తెలిబోలు రాధాకృష్ణయ్యశెట్టిగారు స్వాగతమొసంగిరి. సభకు అధ్యక్షులుగా శ్రీ కొల్లా కాశీ విశ్వనాథంశ్రేష్ఠిగారిని శ్రీ యం. వి. పాపన్నగుప్తగారు ఉపపాదింపగా అంగీకరింపబడి అధ్యక్షస్థానము నలంకరించి తమ యుపన్యాసమును జదివిరి. శ్రీ గోపాలక్‌గారు సభనుప్రారంభించిరి. సభ యింకను జరుగుచున్నది.

అధ్యక్షోపన్యాసము

సోదరులారా!

ఈ నెల్లూరు పట్టణమున జరుగు 9 వ ఆర్యవైశ్య యువజన మహాసభకు, అధ్యక్షపీఠ మలంకరించ వలసినదిగా, వివిధ ప్రాంతములలో నేర్పడిన యువజన సంఘముల యొక్కయు కేంద్ర సంఘముయొక్క ఆజ్ఞ అనుల్లంఘనీయమని, శిరసావహింప వలసి వచ్చినది. గత వత్సరము యువకులచే నిర్వబడిన సహకారము పూర్తిగ యీ వత్సరము గూడ పొంద గలనని విశ్వాసముతో యీ పీఠము నలంకరించుటకు సాహసించితిని. నాకీ గౌరవము మరల లభింపజేసినందులకు మిత్రులకు వందనములు.

యువక సోదరులారా!

యువకులు నవ్యభావావేశములచే ప్రేరేపింపబడి, మత, రాజకీయ, సాంఘిక, ఆర్థిక విజ్ఞాన విషయములందు వర్తమాన కాలమున కనుగుణ్యమగు నూతనాశయములతో, సంఘ కళ్యాణమునకు, దేశ కళ్యాణమునకు తోడ్పడుటయే యువజనోద్యమ ముఖ్య లక్ష్యము మత, సాంఘిక, ఆర్థిక సమస్య లన్నియు, నూతన పునాదులపై నిర్మించి, సామాజిక ధర్మమును, ధర్మ సమ్మతముగ జేసిన గాని, నేడు మన మెదుర్కొనుచున్న చిక్కులన్నియు పరిష్కరింపబడ జాలవు. నేటి సంఘమును నావహించిన మూఢనమ్మకములు, విశ్వాసములు అర్థములేని ఆచారములు, మత దురభిమానము, నిరంకుశము, అమాయకత్వము, వీటిని నెదుర్కొనవలెనన్న వైశ్యయువకులు ఒక నూతన చైతన్యోద్యమము ప్రారంభించిన గాని విప్లవ సూచకమయిన మార్పు గలుగజాలదు. ఇట్టి భావావేశములచే నుజ్జ్వలితులగు పరివర్తనోద్యమము మన యువకుల నాకర్షించు చున్నది. వీరి ఉత్సాహము, చిత్త సంస్కారము కలిగిన కార్యదీక్ష ఆశాజనక మగుచున్నది. గత వత్సరము వివిధ ప్రాంతములలో ప్రాథమిక సంఘము లేర్పడి, వీరి కార్యదీక్షకు ఒక స్వరూపము గలిగినది.

ఇట్టి ఉత్సాహము, చిత్త సంస్కారము కలిగిన కార్యదీక్ష జూచియె గాబోలు, కొన్ని శక్తులు, యువజన సభ లెందు కన్న ప్రశ్న లేవనెత్తి కొంత కలవరము కలుగజేయ ప్రయత్నించు చున్నారు. అంగ బలము, అర్థబలము నున్న యీ శక్తులు, మతము, మతముపేర, సంఘముపేర, గడ్డెనెక్కి గర్జించుచు, అమాయకులకు ఆవేశము కల్పించి, నేటి ప్రపంచమునకు కొరమాలిన విషయములకు ప్రాధాన్యమిచ్చు నాయకత్వమే యీ శక్తుల ఆశయము. సంఘ పెత్తనదారులనియు, రక్షణకర్తలనియు, వీరి చెప్పచేతలలోనే సంఘము, సంఘీయులు మెలంగ 'వలయునని,' విజ్ఞప్తిని, యీ శక్తులన్నియు ఒక యీప్తిండియా కంపెనీవలె తయారయి, మహాసభను ఆవరింప ప్రయత్నించుచున్నవి. యువజనసభ లెందుకు, యువజనోద్యమ మెందుకు యన్న ప్రశ్న లేవనెత్తి, నిరంకుశముగ, యువజనోద్యమము నిర్మూలింపప్రయత్నము జేయుచున్నవి. వైశ్యయువజనోద్యమము యొక్క పూర్వచరిత్ర మరిచినవి గాబోలు, భారతజాతీయ నిర్మాణమంతయు యువకుల భావిభాగ్యోదయమునకే యనియు, వైశ్య సభలన్నియు వైశ్యయువకుల భాగ్యోదయమునకేయని, కాటికి కాళ్లు జాచిన, యీశక్తులేల గమనించరు? ఈ శక్తులకు చిత్తసంస్కారములేదు సరిగదా, ఏ విషయమునందైనా, ఒక నిర్దుష్ట అభిప్రాయములేక, నిర్మాణ కార్యక్రమములేక, యేయెండ కాగొడుగు బట్టి, నాయకత్వమునకు పెనుగులాడుచుందురు.

యువకులారా, ఇట్టివారినిజూచి మీరు భయపడనక్కరలేదు. హిందూసంఘము నందు మెజారిటీకి చెందిన యితర సంఘీయులాచరించిన గోదానము, శాంతి, హిరణ్యదానము, అపమృత్యుదానము, సంతానోత్పత్తికి నాగప్రతిష్టలు, మతముపేర, దైవముపేర భౌతికసంపాదనకు వలయుకర్మలు, యీ శక్తుల నాకర్షించునేగాని, వైశ్యయువకుల నిరుద్యోగసమస్య, ఆర్థికసమస్య, యింతయేల యువకుల జీవితసమస్యలన్నియు యీ శక్తుల నాకర్షింపలేకున్నవి. అంతటితో తృప్తిపడి వూరకకూర్చుందు శక్తులుగావివి. యేదో లేనిపోని అల్లకల్లోలము కలిగించి, చిత్తసంస్కారము లేని పాండిత్యప్రదర్శనమును పామరులఎదుట ప్రదర్శించు నాయకత్వ మొక్కటియే గన్పట్టుచున్నది. లోగడ చచ్చినజీవికి ఆశౌచము 10 యా లేక 15 దినవసములా యన్నప్రశ్న లేవనెత్తిరి. యిప్పుడు గోత్రములగోల కల్పించిరి. ఈ గోత్రములగోలతో సభలకాలము వినియోగించుట నాకంతగ ఆశ్చర్యణీయముగలేదు. నేటి యువకుల నెదుర్కొనుచున్న జీవిత సమస్యలే యువకుల నాకర్షించును.

నేటియుగము, కలియుగముగాదు. మతయుగముగాదు. యియ్యది యువకయుగము. నిరంకుశత్వము, నియంతృత్వము, ఎచ్చటయేరూపమున తలఎత్తినను, వానిని నిర్మూలించి, సర్వులు, జీవయాత్ర సుఖప్రదముగ జేయుటకువలయు సామాజిక, రాజకీయ ధర్మములను ప్రతిష్ఠించుటయే యువకుల ఆశయము. మతముపేర, దైవముపేర, భౌతిక సంపాదనకు వలయు, తాంత్రిక కర్మల నెదుర్కొనుటయే యువకుల లక్ష్యము. దేశ పరాధీనత బాపి, భారత స్వరాజ్యలక్ష్మిని ప్రతిష్ఠించుటయే యువకుల లక్ష్యము. అంతియగాదు-భారత భవిష్యత్తు - యువకుల భాగ్యత.

యువకులారా! గాఢనిద్ర జెందియున్న భారతావనికి మేలుకొలుపు గీతములు పాడబడుచున్నవి. రామమోహనునందలి ప్రభాత కాంతి, రామకృష్ణునియందు దీప్తిఅయ్యెను. రవీంద్రుని భావనాశక్తిలోను, రాధాకృష్ణుని తత్వజ్ఞానములోను, అరవిందుని యోగసాధనములోను, గాంధిమహాత్ముని యాదర్శ జీవనములో, నవ్యభారత భానుని నవీనకాంతులు ప్రస్ఫుటమగుచున్నవి.

ఓ యువకులారా, సంఘము, సంఘమని, ఒక్క సంఘస్వభావములకే ప్రాధాన్యమిచ్చు సభలకాలము గతించినది. దేశ మిప్పటికే మత, సాంఘిక, అల్లకల్లోలములతో నిండిపోవుచున్నది. జనాబ్ జిన్నా సాహెబు, హిందూదేశ విభజనకు శంఖారావము పూరించుచున్నాడు. ప్రభువులు వీరికి ప్రక్కతాళము వేయుచున్నారు. దీనికితోడు ప్రపంచ సంగ్రామము మరల తటస్థించినది. ప్రజాప్రభుత్వ ధర్మరక్షణకు శక్తిమాసితి మని మన ప్రభువులు ప్రకటించిరి. భారతప్రజల సంప్రదింపు, అనుమతిలేకయే యీ యుద్ధమునకు భారతదేశమును పార్టిగజేసిరి. ధర్మపన్నములు జదువు ప్రభువులధర్మనిరతి ఎట్టిదో హిందూదేశమున ముందుగ ప్రతిష్ఠించి భారతదేశ విశ్వాసమును పొందిన గాని యుద్ధమునకు భాగస్వాములగుటకు, భారతనాయకులు నిరాకరించిరి. మంత్రి పదవుల త్యజించిరి. ప్రభుత్వ ప్రతిష్ఠంభన కల్పించిరి. ఎన్ని జరిగినను ప్రభువులు చలించలేదు. యుద్ధధర్మ మెట్టిదో, ఆశయము లెట్టివో నిర్దుష్టముగ ప్రకటించలేదు. అంతియేగాదు, గాంధీజీ నాయకత్వమున భారత జాతీయ మహాసభ సహకారము పొందుటకు నిరాకరించిరి.

కేంద్రమున జాతీయప్రభుత్వము ప్రతిష్ఠించి భారతనాయకులను, భారతదేశమును యుద్ధమునకు, భాగస్వాములుగజేయు నుద్దేశ్యమే లేదు. అట్టిచో యీయుద్ధ మెందులకు? ఎవ్వరికోసము యీ రణరంగమునకు దుముకుట? ఏధర్మము ప్రపంచమున ప్రతిష్ఠించుటకు? యీయుద్ధము, బానిసదేశములనిముక్తికా? లేక సామ్రాజ్యరక్షణకా? ఈ ప్రశ్నలన్నియు మనలను, మన నాయకులను నెదుర్కొనినవి. మన ప్రభువుల హస్తగతమయిన, భారతప్రభుత్వ అధికారము వదలుకొనుట కిష్టములేదని శ్రీ తేజ్ బహదూర్ అంతటి మితవాది ఎట్టచేలకు ప్రకటించినాడు!

ఇంక రానురాను పరిస్థితులు దుర్భరమగుచున్నవి. వ్యక్తిసత్యాగ్రహము ప్రస్తుత పరిస్థితులలో ఫలితము నొందలేకున్నది. భారతదేశీయమహాసభ, యీ అరణ్యవాసమునుండి తరలి, హస్తినాపురమునందు, జాతీయ ప్రభుత్వ ప్రతిష్ఠాపన జరిగినగాని, యీ విషమ పరిస్థితులు చక్కబడజాలవు.

యువకులారా,

యిట్టి పరిస్థితులలో మన వైశ్య యువకుల కర్తవ్య మేమి? మన సభల కర్తవ్య మేమి? పంచాంగములలోని నక్షత్ర, వర్జ వారముల గుణించుటయా, లేక, దేశములో విచ్చలవిడిగ విహారముజేయు శక్తులపేవనివారణార్థము రుద్రాభిషేకముం జేయించుటయా? రుద్రాభిషేకములతోటి, వర్జవారముల గణితములతో మన కార్యక్రమము నెగవేరునా? మత సాంఘిక విషయములకే సభలకాలము వినియోగించు దృక్పథము నేడెంతమాత్రము మన కుపకరించదు. ఏలనన, రాజకీయస్వాతంత్ర్యము ప్రతిష్ఠించిన తప్ప సాంఘిక, ఆర్థిక, మతసమస్య సమగ్రముగ పరిష్కరింపబడుటకు వీలులేదు. యీరెంటికిని అవినా భావసంబంధము గలదు. అందువలన భారతరాజకీయసమస్యలకు ప్రాధాన్యమిచ్చి, వాటి పరిష్కారములకు తోడ్పడుటయే మన కుపకరించును. నవ్యభారతనిర్మాణమునకు వైశ్యులు భాగస్వాములు గావలెను. వైశ్యుల భాగ్యసంపద, భారత జాతీయ సంపద కుపకరింపవలెను. అట్టి ఉత్కృష్ట ఆశయములతో, వైశ్యయువజనమహాసభ నిర్మాణకార్యక్రమమును, జాతీయ మహాసభ నిర్మాణకార్యక్రమమునకు జోడింపవలయును. అట్టి పంచవర్ష ప్రణాళిక నొకటి ఏర్పాటుజేసి సంఘ నిర్మాణ కార్యక్రమమునకు గడంగవలయునని కోరుచున్నాను. అట్టి నిర్మాణకార్యక్రమము నిర్దుష్టముగ అమలు జరిపినచో సంఘమునందు నూతన చైతన్యము గలిగి మన సాంఘిక సమస్యల పరిష్కారమునకే గాక రాజకీయ సమస్యల పరిష్కారమునకు గూడ దోహదము కలుగునని విన్నవించుచున్నాను.

(తంతి)

అశ్విన్ ఎల్లరకు సులభముగా తెలియునట్లు, ఇంగ్లీషు, తెనుగు, హోమియోపతి, బయోకెమిస్ట్రి, ప్రకృతి చికిత్సావిధానములనుగూర్చి విపులముగా వ్రాయబడిన వైద్యగ్రంథము. మూడుభాగములు కలిసి రు 8-0-0 లు. త్రిగ్రంథపుధర రు 6-8-0 లు. ఒకరూపాయిని ముందుగా పంపువారికి వీ. పి. చార్జీలు వుచితము. ఎడ్రస్సు:— డాక్టర్ ప్రదర్సు, చేబ్రోలు, C/o పోష్టుమాష్టరు, తాడేపలిగూడెం తాలూకా ప॥ గోదావరి.

త్వరపడి గెల్వండి! ★ నేషనల్ పోటీ నెం. 5A.

మా సీలు ఆన్సరుతో ప్రతిసంఖ్య సరిగా సరిపోవు ఆన్సర్లు పంపినవారికి రూ. 22,000 లున్నూ, మా సీలు ఆన్సరులోని 2 వరుసలతో మీరు పంపెడి ఆన్సర్లులో అదే రెండు వరుసలు సరిగా పంపినవారికి రూ 6,000 లున్నూ, మా సీలు ఆన్సరులోని 1 వరుసతో మీరు పంపెడి ఆన్సర్లులో అదే వరుస సరిగా పంపినవారికి రూ 3,000 లున్నూ, హెచ్చు ఆన్సర్లుపంపినవారికి రూ 1000 లున్నూ యివ్వబడును. మద్రాసు సెంట్రల్ బ్యాంకు ఆఫ్ యిండియా లిమిటెడ్‌లో సీలు ఆన్సరు సీలుచేసి వుంచితిమి

54



ప్రవేశరుసుము మొదటి చతురము అ. 8/-

తరువాత చతురం 1-కి అ. 4/-

ముగింపుదినము: 30-5-41. ఫలితము: 8-6-41.

ఈ చతురములో 6 మొదలు 21 వరకు గల సంఖ్యలు వాడి అడ్డము, నిలువు, మూలగాను వేసి కూడినచో 54 మొత్తం రావలెను. ప్రతి చతురములోను ఒక సంఖ్య ఒకసారి మాత్రమే వేయవలెను.

నిబంధనలు:—పైన తెల్పిన రేటుప్రకారం యెన్ని చతురములైనను తెల్లకాగితము మీదవేసిపంపవచ్చును. ప్రవేశ రుసుము మనియార్డరుద్వారాగాని పోష్టల్ ఆర్డరుద్వారాగాని పంపవలెను. మనియార్డరుకట్టినయెడల మనియార్డరు రశీదు చతురములతో పంపవలెను. బహుమతులు పంచిపెట్టు మొత్తములు మాకు వచ్చే సొమ్ముపై ఆధారపడియుండును. ఫలితములుకొరకు చతురములతో అణాకాని కవరు పంపవలెను. ముగింపు రోజునకూడా మీగ్రామములో సొమ్ము మనియార్డరుచేసి చతురములు పంపుకోవచ్చును మద్రాసులో వున్నవారు స్వయముగా మా ఆఫీసుకువచ్చి కట్టి రశీదు పొందవచ్చును.

ఈ పోటీకి సంబంధించిన అన్నివిషయములలో మేనేజరు నిర్ధారణకేకడపటిది. అదే న్యాయరీత్యాబద్ధమైనది. ఇది ప్రవేశమునకు ముఖ్యమైనషరతు.

లోగడ	సీలు	ఆన్సరు		
1 వరుస	17	7	18	4
2 వరుస	14	8	13	11
3 వరుస	5	19	6	16
4 వరుస	10	12	9	15

షరా:—సొమ్ము పంపకుండా చతురములు పంపిన యెడల అవి కేన్సల్ చేయబడును. యీ పజిలు విషయమై వుత్తర ప్రత్యుత్తరాలు జరుపబడవు.

ఆన్సర్లు మణియార్డర్లు ఈ క్రింది విలాసమునకు పంపవలెను.

The National Competition (A)
1/9, Francis Joseph Street, G. T., MADRAS.

ప్రతిష్టంభన తొలగించు మార్గము

ప్రధానులసభ జరుగవలెనని సర్ సికందర్‌హయత్

మాంచెస్టరు గార్డియను విలేఖరితో సంభాషణ

(మా ప్రత్యేక విలేఖరి)

సిమ్లా, మే 17:—

పంజాబు ప్రధాని సర్ సికందర్‌హయత్ ఖానుగారు మాంచెస్టరు గార్డియను పత్రికా విలేఖరితో మాట్లాడుచు వెలిబుచ్చిన అభిప్రాయములను లండను కేబిలు వార్త ప్రకటించుచున్నది. ప్రస్తుత రాజకీయ ప్రతిష్టంభనమును తొలగించుటకు ప్రధానుల సమావేశము జరుగవలెనను సూచనకు పంజాబు ప్రధాని అనుకూలుడని వార్తలో కలదు. ఏనను, తత్పక్షములో సర్ తేజబహద్దూర్ సప్రూగారి వంటి ప్రముఖులను చేర్చవలెనని సర్ సికందర్ తలచుచున్నాడు. తానుబొంబాయిసభ తీర్మానములో నిమిడియున్న సిద్ధాంతము నంగీకరించుచున్నట్లు శాసనసభలో చెప్పినమాటలను సర్ సికందర్ ఉటంకించెను. అంతర్జాతీయ స్థితి చాల క్లిష్టమగుచుండుటచేత పాకిస్థానుకు అనుకూలముగాన ప్రచారము జరుగరాదని సర్ సికందర్ అభిప్రాయము. భారతదేశ మంతయుఒక్కనిగలే తన దృష్టిని యుద్ధ ప్రయత్నమునందు కేంద్రీకరింపవలెనని సర్ సికందర్‌గారు కోరుచున్నాడు.

(తంతి)

శ్రీ కాకుమాను లక్ష్మయ్య చౌదరిగారు 9 మాసములు

కఠినశిక్ష 8 వందలు జరిమానా

బెజవాడ, మే 17:—

పశ్చిమ కృష్ణాజిల్లా కాంగ్రెసు సంఘ నియంత కాకుమాను లక్ష్మయ్య చౌదరిగారు 15-5-41 తేది సత్యాగ్రహముచేయగా ఈ రోజున బెజవాడ సబు కలెక్టరుగారు లక్ష్మయ్యచౌదరిగారికి తొమ్మిది మాసములు కఠిన శిక్ష ఎనిమిది వందల రూపాయిలు జరిమానాను అది చెల్లించనిచో మరి నాల్గునెలలు కఠినశిక్ష విధించుచు తీర్పు చెప్పిరి. బి. తరగతి నొసంగిరి. వీరిని రాజమండ్రి జైలుకు ఈ రాత్రే తీసుకుని వెళ్లెదరు. (స్వ. వి)

హెస్ స్నేహితులను అరెస్టు చేయలేదట

(ఖ)

జర్మను రేడియోలో హెస్ ప్రస్తావన మానినారు

హెర్బరు మారిసను వ్యాఖ్య

లండను, మే 17:—

రుడాల్ఫు హెస్ స్నేహితులను మరికొందరిని జర్మను అధికార్లు అరెస్టు చేసారని న్యూయార్కుకు వార్తనచ్చినది. మొదట ఈవార్త నిజమని గాని, అబద్ధమని గాని బర్లినులోని ఉద్యోగులు చెప్పలేదు. కాని, తర్వాత, హెస్ స్నేహితులను అరెస్టుచేయలేదన్నారు. జర్మను రేడియోలలోని దేశీయ ప్రసారములందు హెస్ ప్రస్తావన ఎత్తడం మానివేసినారు.

హెస్‌ను గురించి మారిసన్ వ్యాఖ్య

ఈ దుష్టుడు బ్రిటిషువారి అధీనంలో ఉండును, అని నేటిరాత్రి లండనులో ఉపన్యసించుచూ, దేశీయ, దేశభక్తతా మంత్రి అయిన హెర్బర్టు మారిసన్ అన్నాడు.

ఇప్పుడు ప్రతివారూ హెస్‌ను గురించి నీఊహ ఏమి అని అడుగుతున్నారు. ఇలాంటి కష్టకాలంలో, మరెందుకు కాకపోయినా, బ్రిటిషు ప్రజలకు కావలసినంత విసోదం కలిగించినందుకు మనం నాజీ ఉపనాయకునికి కృతజ్ఞులం గా ఉండవచ్చు. హెస్‌నుగురించి నా ఊహ ఏమీలేదు. అతడు పశుప్రాయుడైన నరహంతకుడు. అతని యజమానియైన హిట్లరు వలెనే, అతడుకూడా ఈకాలంలో జరిగిన అతినీచపాపిష్టి రాజకీయకార్యములతో సంకలితమై యున్నాడు. అతడు ఎలాంటి మృగమైనాసరే, ట్రాయిలో గ్రీకులు తెచ్చిపెట్టిన కర్రగుర్రంలాంటి వాడైనాసరే, స్టీమరుమీద బోనునప్పుడు ముందుగా పారిపోవు ఎలుకలలో మొదటి ఎలుకైనాసరే, అతనిని బోనులో పెట్టి యుంచినాము. అది ముఖ్యమైన సంగతి, అని మారిసన్ అన్నాడు.

కీ. శే. గోపిశెట్టి బ్రహ్మానందంనాయుడుగారు

మదరాసు, మే 18:—

మైలాపూరు హిందూ పర్మినెంటు ఫండు కార్యదర్శి శ్రీ గోపిశెట్టి బ్రహ్మానందం నాయుడుగారు యీ ఉదయము 9-30 గంటలకు బ్రాడీసురోడ్డులో తమ గృహమున చనిపోయిరని తెల్పుటకు చాల విచారమగుచున్నది. వారి మరణమునకై వారి కుటుంబమును, యెందరో బంధువులు మిత్రులును విచారమున మునిగి యున్నారు. రేపు ఉదయము దహనసంస్కారము జరుగును.

మోసల్‌పై బ్రిటిషు విమానదాడి

కైయిరో, మే 17:—

ఇరాకులో మోసల్ విమానాశ్రయమున నున్న కొన్ని జర్మను విమానములపై మరఫిరంగులు ప్రయోగించబడినవి. ఒక హెంకెలు విమానం తగులబడి నాశనమైంది. లక్కినవి పాడయినవి. అమారాలోని నూనె, పెట్రోలు టాంకులపై నాకాదళానికి చెందిన విమానములు బాంబులు వేసినవి. హబానియా విమానాశ్రయముపై జర్మను విమానములు జరిపినదాడిలో జననష్టం స్వల్పము. మెట్టమీదనుండిన ఆంబులెన్సుపై జర్మను విమాన మొకటి మరఫిరంగులు పేల్చినది.

స్వేచ్ఛయందు నార్వేప్రజల నమ్మకము

(ఖ)

బ్రిటనుప్రధాని ప్రశంస

నార్వేప్రజలకు చర్చిల్ సందేశము

లండను, మే 17:—

నేడు లండనునందలి నార్వేప్రజలు స్వాతంత్ర్యోత్సవములను జరిపిరి. ఈ ఉత్సవమునకు నార్వేరాజు హాకన్‌గారు గూడ హాజరైరి. సభవారికి బ్రిటిషుప్రధాని చర్చిల్‌గారు ఈ క్రింది సందేశము పంపిరి. "నాజీల క్రూర పరిపాలనముక్రింద కష్టపడుచున్న మీ ప్రజలకు ఈ సంవత్సరము స్వాతంత్ర్యోత్సవములు దుఃఖకరమైనవిగా నున్నను మీ ధైర్యోత్సాహములు మాత్రము నశింపలేదని నే నెరుంగుదును: ఈ ప్రపంచమునుండి జర్మను, స్వేచ్ఛ, స్వపరిపాలనము నశింపరాదని బ్రిటను అమెరికా ప్రజలు చేసినప్రతిజ్ఞ మీకు గూడ అంగీకారమై యున్నది.

నార్వే నౌకాదళమును బ్రిటిషుమంత్రి ప్రశంసించుట

నార్వే నౌకాదళము చేసిన పనిని ప్రశంసించుచు నౌకాశాఖ ప్రధానాధికారి ఏ. వి. అలెగ్జాండరుగారు హాకన్‌రాజుకు ఈక్రింది సందేశ మంపెను:—

యుద్ధములో మీ నౌకాదళము చూపుచున్న ధైర్యసాహసములను ఈ స్వాతంత్ర్య మహోత్సవముల సందర్భమున మా నౌకాదళ పక్షమున ప్రకాశించుచున్నాను. ఈ యుద్ధములో మన శత్రువుకు అపజయము తప్పక కలుగును.

శ్రీ పోతిని గణపతిరావుపాత్రుడు

(ఖ)

విడుదల - అరెస్టు

(స్వకీయవిలేఖరి)

బెజవాడ, మే 17:—

బెజవాడ మునిసిపల్ వైస్‌చైర్‌మెన్ పోతిని గణపతిరావుపాత్రుడుగారు సత్యాగ్రహముచేయగా లోగడ ఆరువారములు కఠినశిక్ష ఏడువందల రూపాయిలు జరిమానా చెల్లించనిచో మూడు నెలలు కఠిన శిక్ష విధించిరి. నిన్నటితో సదరు నాలుగు నెలల పదిహేనురోజుల శిక్షాకాలము ముగిసి విడుదలకావలసియుండెను. ఆప్రకారం విడుదలకాగానే రాజమండ్రిజయిలు గేటులోపలనే ఇండియా రక్షణశాసనముక్రింద డెటిన్యూగా నిర్బంధింపబడిరి. రాయవెల్లూరు తీసుకుపోగలందులకు నిన్న సాయంత్రం ప్యాసింజరులో తీసుకువచ్చి రాయవెల్లూరుకు తీసుకుపోయిరి.

బాయన పాపయ్యగారు అను సత్యాగ్రహి రాజమండ్రిజయిలునుండి విడుదలకాబడి ఆ ప్యాసింజరులోనే బెజవాడ వచ్చిరి. కొత్తపేటచౌకునందు పాపయ్యగారి అధ్యక్షతక్రింద బహిరంగసభ జరిపి వారి నభినందించిరి.

శ్రీయుత కాకాని సుందరరావుగారి విడుదల

గుంటూరు, మే 17:—

ఈ రోజు శ్రీయుత కాకాని సుందరరావుగారు అధ్యక్షేటు తమ శిక్ష పూర్తి అయినతరువాత, బళ్లారిజైలునందు విడుదల కాబడి గుంటూరుకు వచ్చినారు. (స్వ. వి.)

ఇంగ్లండువై విమాన దాడి స్వల్పం

ఒక శత్రువిమానం పడగొట్టబడెను

లండను, మే 19:—

శనివారం రాత్రి ఇంగ్లండు పై జర్మను విమానదాడి చాలా స్వల్పంగా జరిగెను.—

ఇంగ్లండు తూర్పుభాగంలో ఒకటి రెండు చోట్ల మాత్రం కొలదిబాంబులు పడెను. కొద్ది జనహాని కలిగెను. ఒక శత్రువిమానం దక్షిణతీరాన్తాన్ద పడగొట్టబడెను.

ఆదివారం వేకువదాడి

లండను, మే 18:—

మిడ్లండ్సుతోసహా వివిధప్రాంతములపై శత్రువిమానములు అక్కడక్కడ తిరిగినవి; గాని బాంబులువేసినట్లు వార్తరాలేదు. పెద్దయెత్తుదాడి జరగలేదు. వేకువవరకు లండనులో హెచ్చరిక జరగలేదు.

ఆర్యవైశ్య మహిళాసభ

(6 వ పేజి తరువాయి)

నా యోపినంతవరకు నే నాచరించుచున్న యంశములలో కొన్నిటి చెప్పితిని. ఎక్కడనో రాజమహేంద్రవరమున నేను చేయ గలిగిన దేశసేవ చేసికొనుచు, గాంధీజీ ఆజ్ఞానుసారము రాట్నము ద్రిప్పుకొనుచు, తీరిక వేళలలో కొలది మంది బాలికలకు సంగీతము నేర్పుచు, భగవద్ధ్యానముతో ముక్కుమూసికొని మూలగూర్చున్న ముదుసలి నగు నన్ని విక్రమపురవాసు లిట్లు సభకు పిలిచి సన్మానించి నందులకు నా బాధ్యత నేను సరిగ నిర్వర్తింప గల్గితినో లేదోయని సందియ మందుచున్నాను. బాధ్యత నిర్వహింపజాలనిదాన నని తెలిసియుండియు, సంఘసేవ కావ్వానము వచ్చినపుడు తిరస్కరింపజనదని యెంచి ఆహ్వాన సంఘమువారి యాజ్ఞను శిరసావహించితిని.

మఱియు నెల్లూరు పురస్త్రీలు చదువులయందు జాణలనియు, గానమున గాణలనియు ప్రతీతి. దీనికి తార్కాణముగ విఖ్యాత కవయిత్రీమణులు మొల్లయు, కాంచనపల్లి గనకమ్మగారును మీయారివారే. అట్టి మీమ్రోల నుపన్యసించుట సాహసమే యగును.

ఇంకను చర్చింపవలసిన విషయము లనేకము లున్నవి, అవి యన్నియు సమర్థురాలును, అధ్యక్షురాలును నగు శ్రీమతి జవ్వాది రాజరత్నమ్మగారికే వదలివైచి, యీసభా ప్రారంభ మొనర్చు శుభావకాశమును దయతో నాకొసంగిన మీపురవైశ్య సంఘమునకు నా కృతజ్ఞతా పూర్వక వందనము లర్పించుచు నింతతో విరమించుచున్నాను.

ప్రదర్శనములు

జనరల్ ఇండస్ట్రియల్ యెగ్జిబిషన్, గుంటూరు.

మే 30 మొదలు జూలై 6 వరకు

స్టాల్సును బుకింగు చేసికొనుడు. ప్రాస్పెక్టసులకు ఆర్గనైజరుపేర వ్రాసి తెలిసికొనుడు.

విడుదలకు సిద్ధంగా ఉంది

ఆశ, స్వార్థం—యీరెండే మానవునిలో మనుష్యత్వాన్ని నశింపచేసి పశుప్రాయునిగా చేస్తాయి. అప్పు డాజీవికి విచక్షణజ్ఞానం నశిస్తుంది. కుటిలభావాలు మెదడును తొలిచేస్తాయి. కుంతలదేశ మహామంత్రి కుంభీనసుడు యీరెంటికి లోబడిపోయాడు. అతని కుతంత్రాలు ఎల్లా పుట్టి, పెరిగి, అంత్యమవుతాయో మానే చారిత్రకచిత్రం.

→ చంద్రహాస

దర్శకుడు:
ఎన్. ఎల్. రంగయ్య
కవి:
శ్రీ తురగా

★
★★

వాణీవారి సృష్టి

బుకింగు వివరాలకు:— వాణీ పిక్చర్స్, 11, ఎడ్వర్డు ఎలియట్స్‌రోడ్, మైలాపూరు, మద్రాసు.

ఆంధ్ర విశ్వవిద్యాలయ పరీక్షా ఫలితా

—(ఆ)— పాషా—ఖులాసా!

గత మార్చి నెల పరీక్షలలో

❋ భావ సంచారి ❋

వేసవికాలం వచ్చిందంటే సంతోషించే వాళ్లు చాలామంది ఉన్నారు. మ్యాట్రిక్యులేషన్ పరీక్షలనన్నీ వెళ్లెక్కి కొమ్మలెక్కి సంతులు వెయ్యవచ్చునన్నిన్ని గంపెడంత ఆశతో, ముఖ్యంగా మొగపిల్లలు, ఎండల కోసం యెదురుచూస్తూ ఉంటారు. మండు తున్న ఎండలో మంచుగడ్డ బాగా అమ్ముకం అవుతుందనే ఆశతో మంచుగడ్డ తయారుచేసేవ్యాపారస్థులు మంచి లాభాలు లెక్కచూచుకుంటూ ఉంటారు. సోడాగాని, లైంజూసుగాని యీ కాలంలో మంచుగడ్డ అనుపానం లేకుండా సర్వసామాన్యంగా ఎవరూ తాగరు. పూర్వకాలంలోకూడా, అనగా యీ మంచుయుగమునకు పూర్వంకూడా (హిమ యుగమునకు పూర్వంకూడా) యెండలు బాగాఉండేవని నానమ్మకం. ఈమాట నిజమేనని కీ॥ శే॥ బాలగంగాధర తిలకుగారుకూడ ఒప్పుకొన్నారు. వేదములు యీ హిమయుగమునకు పూర్వమే రచింపబడినట్లుగా నిర్ధారణ చేసారు. కొన్ని వేల ఏండ్లక్రిందట ఉత్తర ధ్రువ ప్రాంతం యావత్తూ ఇప్పుడున్నట్లుగా మంచుతో గడ్డకట్టిఉండేదికాదనిన్ని, అప్పుడది మనుష్య నివాస యోగ్యంగానే ఉండేదనిన్ని, వేదాలు రచించిన ప్రాచీనార్యులు ఆ ఉత్తరధ్రువ ప్రాంతంలో నివసిస్తూఉండేవారనిన్ని, ఉత్తర ధ్రువప్రాంతంలో నివాసంగా ఉన్నప్పుడే ఆర్యులు వేదాలను రచించినారనిన్ని, అటు తర్వాత హిమయుగం వచ్చిన పిమ్మట ఆ ప్రాంతం క్రమేణ మంచుగడ్డతో ఆవరింపబడిన దనిన్ని, అందువల్ల వారు అచటనుండి బయలుదేరి అనేకశాఖలుగా అనేక దిశలుగా వలసపోయినారనిన్ని, ఒక శాఖవారు కైబరు కనుమగుండా కాబూలు కాంధహారు మీదుగా గంగాసింధునదీ ప్రాంతాలకు వచ్చిరనిన్ని, అప్పటినుండీ యీదేశం ఆర్యావర్తమనే పేరుతో వ్యవహరింపబడుతూ ఉన్నదనిన్ని అనేక శాస్త్రాధార ప్రమాణాలతో ఋజువుచేస్తూ బాలగంగాధరతిలకుగారు "వేదకాలపు ఆర్యుల ఉత్తర ధ్రువనివాసము" అనే గ్రంథాన్ని వ్యాసపురాణమంత బ్రహ్మాండమైన కథాకాండగా వ్రాసియున్నారు. తిలకుగారి గ్రంథం చదివిన తర్వాత నాలో నేను బాగా మథనపడి జీర్ణం చేసికొని మననం చేసికోగా, చేసికోగా, నాకు ఆఖరుకు ఒక్కటే సారాంశం తేలింది. వేదకాలం నాటికి హిమయుగం లేదనిన్నీ, యీ సోడాలు, యీ లైంజూసులు, యీ అయిస్ వేసిన, (మంచుగడ్డతో కూడిన) పానీయాలు యావత్తు వేదములు పుట్టిన తర్వాతనే పుట్టినవనిన్నీ నిస్సందేహముగా నిర్ణయించు కొన్నాను. ఇంతకూ, యీ సారాంశం నేను నిర్ధారణ చేసినందువల్ల ప్రయోజనము ఏమిటి? అని అడగండి — వేదకాలంనాటికి అయిస్ (మంచుగడ్డ) అమ్ములలో లేదు కదా, వేదకర్మ విహితులైన శిష్టులు, సనాతనిష్టులు, అయిస్ వేసిన పానీయములు త్రాగవచ్చునా? తాగ కూడదా? అది వేదకర్మనిషిద్ధ మౌతుందా? సాక్షాత్తు శాస్త్రనిషిద్ధమే అవుతుంది అని నా అభిప్రాయం. సోడాబుడ్డిలో ఉండేనీళ్లు బ్రాహ్మడు తోడి తెచ్చి బ్రాహ్మడు స్వయముగా నింపి బ్రాహ్మడు స్వయముగా గ్యాసు నింపి దుకాణంలో అమ్మడంలేదు. అందువల్ల ఆ సోడా శ్రోత్రియులు తాగడానికి వీలు లేదు. కాని "ఔషధం జాహ్నవీతోయం" అన్నాడు. గనుక, ఔషధప్రాయంగా, గంగాజలంతో సమానంగా భావించి సేవించవచ్చునని కొందరు వాదిస్తారు.

"ఔషధం జాహ్నవీతోయం" అనే వెన్నను ప్రకారంగా ఏదైనా సేవించవచ్చు. ఆమాటకు వస్తే ఎవ్రాబాండీ కూడా పుచ్చుకోవచ్చు. అదిగూడా గంగాజలతుల్యమే అవుతుంది. అందుకనే భర్తృహరికూడా "రోగశాంతికర కృత్యము భోగమనంగ జెల్లునే?" అని తీర్మానించాడు.

"శీతలవారిద్రావు వడజెందినవాడు, క్షుధార్త డిష్టకృష్టాతిత భక్ష్యమాంసకలితాన్నము సాపడు, మన్మథాగ్నితాపాతురుడైనవాడు జవరాలి గవుంగిటిలోన జేర్చు, నీరితిని రోగశాంతికరకృత్యము భోగ మనంగ జెల్లునే?"

వడదెబ్బతగిలి నోరెండినవాడు చల్లనినీరు తాగుతాడు. తాపశాంతికోసం. ఆకలిఅనే అగ్నిచల్లారడానికి మాంసం భక్ష్యం అన్నం సాపాటు చేస్తున్నాడు. అదేవిధంగా మన్మథాగ్ని తాపంచేత బాధపడుతున్నవానికి తాపోపశమనార్థం జవరాలి కవుగిలి ఔషధంగా నిర్ణయించారు పెద్దలు. కనుక రోగశాంతికోసం చేసినపనిని భోగం అని పిలువవచ్చునా?

ఇది శ్రోత్రియులకు తెలియని క్రొత్త సుభాషితంకాదు. ఎందువల్లనంటే ఇదిప్రబంధకవులందరూ పరిశోధించినవిషయమే. మన తెనుగుకావ్యాలను ఆధారప్రమాణంగా స్వీకరించేయెడల భారతంకంటె పాత తెనుగుగ్రంథం కన్పించడంలేదు. ఏదైనా ఒకటీ అరా అంతకుపూర్వమే ఉన్నప్పటికీ, అవి భారతంతోపోల్చి లెక్కచెయ్యవలసినవికావు. నాకు తెలిసినంతవరకు నలదమయంతుల విరహతాపమే తెనుగువాళ్ళకు తెలిసిన మొట్టమొదటి భారీప్రమాణమైన విరహతాపంగా కన్పిస్తోంది. సంస్కృతపండితులకు అనేకరకే విరహతాపాలుకొన్ని తెలిసిఉన్నా, సంస్కృతం తెలియని సాధారణ తెలుగులోకానికి విరహతాపాలలో యీ నలదమయంతుల విరహతాపమే మొట్టమొదటి పెద్దకేసుగా కన్పిస్తోంది. ఇంతకు పూర్వం మననాయకులకు నాయికలకు యీ మన్మథవడదెబ్బలు తగలడం ఎన్నడూ ఎరుగం. మొదట నలదమయంతులకు తగిలింది. అదేక్రమేణ చాలామందికి అటు తర్వాత తగిలింది. సామాన్యంగా ఏదైనా కలరాగాని, మసూచికంగాని తగిలితే ఒకస్త్రీకి ఒక పురుషుడికి జంటజంటగా తగలడం అంటూఉండదు. కాని, యీ మన్మథవడదెబ్బ తగిలితే, జంటలు జంటలుగా పడిపోతారు. దీనికి తాత్కాలికోపశాంతికోసమని కొన్ని చికిత్సలు చెప్పారు. కాని అవిఏవీనిన్నీ ఎవరికిన్ని సరిగ్గాగుణమిచ్చినట్లుగా కన్పించడంలేదు. అప్పుడు కోసి తెచ్చిన తామరాకులు తెచ్చి బంటినిండా కప్పవలేమంచిదన్నారు.

మొన్న నీమధ్య మా చిత్రజ్ఞావాడలో ఒక శతావధానిగారికి మన్మథవడదెబ్బతగిలింది. ఆయన వ్రాసిన ప్రబంధంలోకూడా ఒకరాజుకుమార్తెచేసిన శిశిరోపచారములలో పచ్చితామరాకులు పైనకప్పినట్లుగా వ్రాసారు. అందుకని యీ శతావధానిగారికికూడా పచ్చితామరాకులు తెచ్చి వంటినిండా కప్పి పడుకోపెట్టి దగ్గర కాపలాకూర్చున్నాము. కాని కొంచెంసేపటికి వొళ్లంతా గొంగళి పురుగులు పాకినట్లుగా అపరిమితంగా దురదపెట్టి గోకడం ప్రారంభించాడు. ఈదురదబాధతో చాలా అవస్థపడి మమ్ములను తిట్టిన తిట్లు ఇన్నీఅన్నీ కావు. "బుద్ధిమాలిన పనులు ఏమిట్రా ఇవి?" అని కొట్టబోయినాడు. దురద పుట్టితే పుట్టింది. కాని, శతావధానిగారు యీ శిశిరోపచారములవల్ల మళ్లీ బ్రతికి బట్టకట్టారు. అంతే చాలునని సంతోషించాము. ఆయనకు మళ్లీ స్మృతివచ్చి లేచాడు. అందుకు సంతోషించండి. తామరాకులుకప్పడం బుద్ధితక్కువ పని యని ఆయనసోటితో ఆయనేఅన్నాడు అటువంటిబుద్ధితక్కువ ఆయన గ్రంథంలోనే ఉన్నదని ఆయన ఇంకా గ్రహించలేదు. కాని నామట్టుకు నాకు బాగాఆలోచించాస్తే, నలదమయంతులకు తామరాకులు తామరాకులతోసహా బంటిమీద కప్పిఉంచడం ఎందుకో ఇప్పుడు బోధపడింది. అదురదవల్లనైనా విరహతాపంపోయి మన స్మృతి మళ్లీవస్తుందేమో అనేనమ్మకంతో చెలికత్తెలు ఆపని చేసారు. కాని, అది మహారాజులకు మహారాణీలకువచ్చే విరహతాపం అవడంచేత సామాన్యజనానికి తగ్గినట్లుగా సులభంగా తగ్గేదికాదు. పైపూతలవల్లను శరీర పైభాగానికిచేసే ఉపచర్యలవల్లనుకూడా అవిరహాబాధవాళ్లకు తగ్గలేదు. అందువల్ల ఆఖరుకు "చందనచారుచర్చలన్" అని "నలదమయంతులిద్దరు" అనేపద్యం ముగించవలసివచ్చినది. ఆపద్యాన్నిబట్టినాకుబోధపడిన విషయమేమిటంటే శరీరంపైన తామరాకువగైరా కప్పడంవల్లకూడా మన్మథవడదెబ్బ తగ్గకపోతే "చందనచారు" కాపెంచియివ్వవలెననే చర్చలోకి దిగవలసివస్తుంది. అనగా, చందనం చెక్కలుపేసి, సుగంధి ఆరుతో చారు కాచినట్లుగా కాచి, రెండుమూడు కప్పులు త్రాగిస్తేనేగాని బాధ తగ్గదు: పైపూతలవల్ల వ్యాధి తిరుగుముఖం చూపనియెడలలోపలికి మందు ఇవ్వక తప్పదు. దాన్ని గూర్చి చర్చిస్తూ కూర్చుంటే ప్రయోజనం లేదు. ఇచ్చితీరవలసిందే అని ఆపద్యాభిప్రాయం. "చందనచారు చర్చలన్" అంటే, "మంచిగంధంపూతలు" అని అర్థం చెప్పితే ప్రయోజనంలేదు. పైపూతలవల్ల ఇక ప్రయోజనంలేదు అని మొదటనే తెలిసింది. చందనచారువల్ల కూడా వ్యాధి తగ్గక పోతే, ఏ జవరలు ఆస్పత్రిలోనో ఇంటనే స్పెషలు వార్డులో చేర్పించి ఇంజెక్షనులు అనగా సూదిమందులు ఎక్కించవలసిందే.

అయితే, ఒక్కవిషయం మాత్రం బాగా జ్ఞాపకముంచుకోవాలి. వెన్నెలలోను ఆరుబయట తోటలలోను ఇసుకదిబ్బలమీదను యీ మన్మథవడదెబ్బతగిలినవాళ్లను పడుకోనియ్యకూడదు. ఎందుచేతనంటారా? అది వరకే ఒళ్లంతా అమితమైన తాపజ్వరంతో అట్లపెనంలాగున కాగుతూఉండిన సందర్భంలో, ఆరుబైట వెన్నెలలో పడుకొనిస్తే వెంటనే "న్యూమోనియా" తప్పకుండావస్తుంది. శ్వాసకోశంలో కఫం ప్రవేశించి కఫజ్వరంలోకి దిగుతుంది. శ్వాసకోశం చెడినదంటే మదనజనకుడైనసాక్షాత్తు విష్ణువైనా సరే, కామజ మదహరుడైన శివుడైనా సరే ఎవరైనా

(4-వ పేజీ చూడుడు)



ప్రేమ

శ్రీ చిట్టారామకృష్ణరావు

కోపాటోప తరంగభంగమతి నొక్కొం డుగ్రఖడ్గాహతిన్
బాపాత్ముండయి మాతృకంఠమును ద్రుంపన్ వేగ నాశీర్షమున్
తాపం బెయ్యెడ లేకఁ బ్రేమమున వత్సా! నీదు హస్తాంబుజం
బేపాటిం దపియించెనో యనెను! మాతృప్రేమ సామాన్యమే!

★

మానుగ గర్భమందు నవమాసములున్ శిశువున్ భరించి, యా
పైనఁగడుప్రయాస ప్రసవంబునకోర్చియు పథ్యపానముల్
పూనిక నిర్వహించి శిశుపోషణపుణ్యము నొందు మాతయే
మానిత పుణ్యజీవిగద! మాతను మించిన దైవమున్నదే!

★

తనువెల్లం గృశియించుఁగాక దృఢసంతాపాబ్ధిలో మున్గుఁగా
కనయంబార్తిఁ దొరంగుఁగాక కడుప్రేమాసక్తితో సంతతిన్
స్తన్యకుంభప్రవక్షీరనీరపరిరక్షాదక్షతన్ మెల్గవే!
జననీ! నీదు ఋణంబుఁ దీర్పఁదలమే జన్మాళి నెన్నేనియున్?

★

జననియు జన్మభూమియును స్వర్గముకన్నను మిన్నమిన్న యం
చనునుడి తథ్యమంచు భువిఁజాట నవశ్యములేదు లేద యే
లనఁగ జగంబునన్ జననమందినయట్టి సమస్త జీవులున్
జనని క్రమాసుధారసతుషారములేకను ధన్యులౌదురే!

★

దైవముఁ దండ్రియున్ మనకు ధారుణిఁ బెద్దగనేయ, వెండియున్
దైవముసాటి దైవమగుఁ దల్లి జగంబుల కల్పవల్లి; స
ద్భావమతల్లికాకుసుమ వల్లినిఁ దల్లిని గారవింప నా
పావన మాతృపూజ జలుపందగు మానవు లెల్లవేళలన్.

కాళిదాసు, షేక్స్పియరులు

వర్ణనారీతులలో ఉభయుల పద్ధతి విశేషాలు

కాళిదాసు, షేక్స్పియరు లిర్వురును కవిసార్వభౌములు, సాహిత్యజగత్తునం దద్వితీయులు; అట్టి మహాకవులనుగూర్చి విమర్శింపబూనుట సాహసమే. "కొట్టిన ఏనుగనే కొట్టవలయును, పట్టిన సింహమునే పట్టవలయును." అను సామెతను వినియుందురు. అట్టి చాపల్యమువలన నే నిట్టికార్యమునకు గడంగితిని. పండితులు క్షమింతురుగాక. ఈమహాకవు లిర్వుర రచనలయందును గల భేదములజూపించుట కొంతే బ్రయత్నింతును. అనగా నొకేవిషయమును ప్రదర్శించుటయం దెవరు గెలిచిరి, ఎవ రోడిరి అను విషయమును వెల్లడించుటకు గడంగుదును. అంతేకాని ఇర్వురయం దెవ రధికులు, ఎవరికి కవిత్వశక్తి మిక్కుటము అని నిర్ణయించుట యత్యంతకఠినము. కావున నే నాపనికి బూనుకొనను.

కవిసార్వభౌము డను కాళిదాసు సునిపుణుడను చిత్రకారుడు, సిద్ధహస్తుడు. రంగులు కలుపుటయం దేమి, గంభరతను ప్రతిఫలింపజేయుటయం దేమి యద్వితీయుడు; పెలుసు నీడల జూపించు శక్తి యపారము. మరియు వస్తువులను పరిష్కరించి సన్నివేశ మొనర్చుటయం దీయన అందెవేసిన చేయి. మరియొకరి నీయనతోడ బోల్చుటకుతీలులేదు. ఏయే వస్తువులను పరిష్కరించవలయును వాని నేవిధముగ నెచట చూపింపవలయును విషయద్వయమును గ్రహించిన వస్తాదు కాళిదాసుతప్ప మరి కానరాడు. ఈయన చిత్రకారుని దృక్కుల జగత్తును సందర్శించుచుండును; కవిలేఖినిని వ్రాయుచుండును. ప్రకృతియం దున్నదంతయు సౌందర్యద్యోతకము-లిపి చాతుర్యమున సమస్తమును సుసుందరముగ నొనర్తునను భావము హృదయముం దుదయించి యెరుగడు. స్వభావశోభయనుదాని నీయన యెరుంగును; గుర్తింపగలడు. అందువలన వాని నేరి పరిష్కరించి యొకచో సన్నివేశ మొనర్చుటయం దపూర్వప్రజ్ఞావంతుడని నుడువుట యతిశయోక్తి కాదు.

షేక్స్పియరున కేవస్తువును పరిష్కరించుట—శుద్ధ మొనర్చవలసిన పనిలేదు. ఆయన దృష్టికి కనుపడినవానిని గైకొనును. కార్యమగాని, బీభత్సరసకీర్తనముగాని కానరాదు. కాని షేక్స్పియరు పాపచిత్తరువుల సన్నటికంటెను నుజ్వల వర్ణముల రంజిల్ల జేయుచుండును. కాళిదాసు గ్రంథములయందు శ్మశానవర్ణనముగాని, నరకవర్ణనముగాని కాన్పింపదు. మ్యాక్‌బెత్తు కన్పట్టదు. అయాగో యంతకంటెను కానరాదు. కాని షేక్స్పియరు అత్యంత పాపసృష్టియగు కాలిబానును ప్రశంసింపకయుండజాలము. కాళిదాసు హిమాలయవర్ణనకు గడంగినప్పు డెచ్చటనయినను దాని ప్రకాండతను జూపింపవలసియుండెను. కాని యట్లొనర్పలేదు. కారణము-ప్రకాండవస్తువర్ణనమువలన పాఠకులశరీరము జలదరించును. అందువలన నట్లొనర్పక హిమాలయమందలి యప్సరసల మనోవికారములను చూపించుటకు గడంగెను. మరియు సూర్యకిరణములను వక్రముగ నొనర్చి, పుష్కరిణులయందు పద్మములను వికసింపజేసెను. ఇటులనే అనేక సుందరవస్తువుల సమాగమంబొనర్చి, హిమవత్పర్వతమును సుసుందరోద్యానవనముగ చిత్రించెను. కాళిదాసు అద్భుతసౌందర్యప్రియుడు. అందువలనే యీయన గ్రంథములయం దంతటను, అత్యంత రమణీయమగు వర్ణనలు గాన్పించుచుండును. అత్యంతక్లిష్టచ్ఛందముల ద్వారమున వెల్లడింపవలసి వచ్చినప్పుడుగూడ వానిని మృదుమధుర పదప్రయోగమున సులలితముగ నొనర్చెను.

పృథ్వియందు వర్ణనీయ సుపదార్థములు రెండు. అందొకటి యంతర్జగత్తు-మనస్సు. రెండవది బహిర్జగత్తు; సునిర్మలాకాశము-సుదూరవిస్తృతారణ్యశ్రేణి - మేఘమాలికలబోలి దృగ్గోచర మగుచుండు పర్వతపంక్తులనుగాని, బీభత్సరసకీర్తనముగాని కానరాదు. కాని షేక్స్పియరు పాపచిత్తరువుల సన్నటికంటెను నుజ్వల వర్ణముల రంజిల్ల జేయుచుండును. కాళిదాసు గ్రంథములయందు శ్మశానవర్ణనముగాని, నరకవర్ణనముగాని కాన్పింపదు. మ్యాక్‌బెత్తు కన్పట్టదు. అయాగో యంతకంటెను కానరాదు. కాని షేక్స్పియరు అత్యంత పాపసృష్టియగు కాలిబానును ప్రశంసింపకయుండజాలము. కాళిదాసు హిమాలయవర్ణనకు గడంగినప్పు డెచ్చటనయినను దాని ప్రకాండతను జూపింపవలసియుండెను. కాని యట్లొనర్పలేదు. కారణము-ప్రకాండవస్తువర్ణనమువలన పాఠకులశరీరము జలదరించును. అందువలన నట్లొనర్పక హిమాలయమందలి యప్సరసల మనోవికారములను చూపించుటకు గడంగెను. మరియు సూర్యకిరణములను వక్రముగ నొనర్చి, పుష్కరిణులయందు పద్మములను వికసింపజేసెను. ఇటులనే అనేక సుందరవస్తువుల సమాగమంబొనర్చి, హిమవత్పర్వతమును సుసుందరోద్యానవనముగ చిత్రించెను. కాళిదాసు అద్భుతసౌందర్యప్రియుడు. అందువలనే యీయన గ్రంథములయం దంతటను, అత్యంత రమణీయమగు వర్ణనలు గాన్పించుచుండును. అత్యంతక్లిష్టచ్ఛందముల ద్వారమున వెల్లడింపవలసి వచ్చినప్పుడుగూడ వానిని మృదుమధుర పదప్రయోగమున సులలితముగ నొనర్చెను.

పృథ్వియందు వర్ణనీయ సుపదార్థములు రెండు. అందొకటి యంతర్జగత్తు-మనస్సు. రెండవది బహిర్జగత్తు; సునిర్మలాకాశము-సుదూరవిస్తృతారణ్యశ్రేణి - మేఘమాలికలబోలి దృగ్గోచర మగుచుండు పర్వతపంక్తులను



'రంగనాథశాస్త్రి'

(4 వ పేజి చూడుడు)

'వైదిక పరిభాషలు'

బులుసు సీతారామశాస్త్రి

శాస్త్రిగారి స్థాలిత్యాలు, మరికొన్ని విశేషాలు

శ్రీజలమూత్రం రుక్మిణీనాథశాస్త్రిగారు నృపసంవత్సరాంధ్ర సంవత్సరాది సందర్భంలో వైదికపరిభాషలను గురించి విపులమగు వ్యాసము వ్రాసియున్నారు. అందు వారు కొన్నిమాటల అర్థవివరణమును సందేహములు, కొన్నిటి వివరణమున స్థాలిత్యములు వ్రాసియుండుటచే, నాకు తెలియవచ్చిన విశేషముల కొన్నిటి నిట వివరింపదలచితిని.

ఈ పరిభాషల ఉత్పత్తినిగురించి "వేదశాస్త్రాదులయెడలా, వాటితో సంపర్కం పెంచుకున్న శ్రౌతస్మార్తక్రియాకలాపాదుల యెడలా వైమనస్యం ఎక్కువైనమీద, అవి మరీ వక్రతకంగా తయారయినవి; ఇట్టివి చేయించేవారికి ఆనాటి వసిష్ఠధౌమ్యుల మర్యాదాప్రపత్తులు కలవైనవి. డంబము, పటాటోపము కావలసివచ్చినవి. కొంత మఱుగు తప్పనిసరి అయినది." అని వ్రాసిరి. వారు వ్రాసినట్లు వైదికపరిభాషల యుత్పత్తికిని, పైకారణములకును కార్యకారణసంబంధమెంత పరిశీలించిన నేమాత్రమును వ్యక్తమగుట లేదు.

ఈపరిభాషలలో శాస్త్రిగారు వ్రాసినటుల "మాటలను అర్థాన్నిబట్టి ప్రయోగించడం, విషయాన్ని బట్టి ప్రయోగించడం, పర్యాయంగా వాడడం, కొండగుర్తుగా వాడడం" అనుచుచు కొలదిగనున్నను, అత్యధికముగ "అవతలిమాట అర్థాన్ని ఇవతలిమాటకు వాడుకచేయడము, వొకటిరెండుమాటలు దాటినా అవతల ఉండే పదఅర్థాన్ని మొదటి మాటకు సంకేతం చేయడం" కాన్పించుచున్నది. వ్యతిరేక "లక్షణంగా వ్రాడటం" కూడ ఉన్నట్లు వారు వ్రాసిరి. కాని అది సరికాదని ముందు వివరణసందర్భమున తెలుపగలను.

ఈ మాటలను సాధారణముగ వేదము, శ్రౌతము, స్మార్తము మాత్రము వచ్చినవారే వాడుచుండిరి. కాని, సంస్కృత సాహిత్యము కాని, మతభాషకాని వచ్చినవారు వేద శ్రౌత స్మార్తములు చదివిననుకూడ వీని నుపయోగించుట కన్పట్టదు. ఏ ఒకటి రెండో తప్ప దక్కినవన్నియు పదసాహచర్యమునను సరించియే వాడుకచేయబడుచుండెను. ఈ కారణములవలన, ఏ భాషయు రాని తాముకూడ తమ దేశీయభాషకంటె ఇతరమయిన మరొక భాష మాటలాడవలయునను కోరికయే ఈ పరిభాషల యుత్పత్తికి కారణమని నా అభిప్రాయము. "యువాసు" అనగా బట్టఅర్థముచేయుటకు, ఆ మంత్రము బట్టలు ఇచ్చునపుడు చదువు మంత్రము కాన, ఆ మంత్రపు మొదటి మాటకు ఆ యర్థము దీసిరని శాస్త్రిగారు వ్రాసిరి. కాని అది సరికాదు. "యువాసు వాసాః పరివీత ఆగాత్" అను మంత్రమున "యువాసు" మాటకు దరువాతిదయిన "వాసాః" అనుమాటకు బట్ట అర్థముగనుక పదసాహచర్యముబట్టియే ఈ యర్థము వచ్చినది. "ఏతత్సామగాయనం నాస్తి" అనుశ్రుతివలన, "ఏతత్సామగాయనం" అనుమాటకు దరువాతి పదమువలన లేదను నర్థము గ్రహించినట్లు శాస్త్రిగారు వ్రాసిరి. "ఏతత్సామగాయనం నాస్తి" అనుమంత్రమే ఎచటను కన్పింపదు. "ఏతత్సామ గాయన్నాస్తే" అని మంత్రము. "గాయన్ ఆస్తే" అని పదచ్ఛేదము. భారు సంస్కృతభాష వచ్చినవారు కానందున మామూలుగా "నాస్తి" అను మాటకు గల లేదను అర్థమును "గాయన్నాస్తే" లోని "నాస్తే" ను "నాస్తి" గా దీసికొని వైదికులు వాడుకొనుచున్నారు. దీనిబట్టియైన ఈపరిభాషను భాషాజ్ఞాన మంతగాలేని వేదశ్రౌతస్మార్తపండితులే వాడిరని నిర్ణయింపవచ్చును. 'ఇంద్రాణి' యనుమాటకు విధవ అను నర్థ మెటుల వచ్చినదో రుక్మిణీనాథశాస్త్రిగారి కేమియు దెలియలేదు. సి. పి. బ్రౌనుదొర తన నిఘంటువున వ్రాసియుండుటచే, బండితులు చెప్పకుండ వారు వ్రాయరుకనుక 'ఇంద్రాణీ విధవా' అని ఎచటనో ఉందునని ఊహించినారు. 'ఇంద్రాణీవాఽవిధవా' అని కృష్ణయజుర్వేద బ్రాహ్మణ మందలి తృతీయాష్టకములోని 'సత్యం ప్రపద్యే' అను ప్రశ్నములోని మంత్రము. 'అవిధవా' అనుదానికి వికల్పమనుట 'ఇంద్రాణి'కి విధవ యనునర్థము సిద్ధము. అట్లే తద్భావ్యమున నర్థము వ్రాయబడియున్నది. 'అపహత' అను మాటకు పిశాచ మను నర్థము "అపహతా అసురారక్షోగంధర్వపిశాచాః" అనుమంత్రములో 'అసురా' శబ్దమునుండి వచ్చినదో, 'పిశాచా' అనుమాటనుండి వచ్చినదో శాస్త్రిగారికి సందేహము. ఎక్కువ మాటలు పదసాహచర్యమువల్లనే గ్రహింపబడుట బట్టియు, అట్టి సాహచర్యమునకు ఒకటిరెండుమాటలు వ్యవధాన మంగీకృతమైనందునను ఈయర్థము పిశాచపదమునుండియే తీసికొన్నట్లు నిర్ణయింపవలయును. దీనిని నాడువారిలో జాలమంది అట్లే చెప్పుదురు.

త్వాష్ట్రీమునకు సరి పను నర్థము "త్వాష్ట్రీః పశవ ఉచ్యంతే" మంత్రమువలన వచ్చియున్నదని శాస్త్రిగారు వ్రాయుచు అవేదమంత్రము కాదేమోయని, ఆమంత్రము సస్వరముగా వారు వినకపోబట్టి, సంశయించిరి. "తస్మా త్త్వాష్ట్రీః పశవ ఉచ్యంతే తంత్వష్టారమృత్త" అనికృష్ణయజుర్వేద సంహిత ప్రథమాష్టక పంచమప్రశ్న ప్రథమానువాకములోని మంత్రము.

"యదగ్నే" అంటే కానీ అని అర్థము వ్రాసి, దానికి కారణమైన మంత్రమును శాస్త్రిగారు విడిచినారు. "యదగ్నే యాని కాని చాతే" అని కృష్ణయజుర్వేద చతుర్థాష్టక ప్రథమప్రశ్నమందలి మంత్రము. 'యదగ్నే' తరువాతి 'యానీ'ని చాటిన 'కానీ' పదమునలన నీయర్థము వచ్చినది. 'వషట్కారము' లనగా చీవాట్లని అర్థము వ్రాయుచు వషట్కారమున పూజార్థమే కాని తద్వ్యతిరేకార్థము లేనందున, శుద్ధ యెద్దు మొద్దుస్వరూపమును బృహస్పతి యన్నట్లు వ్యతిరేకలక్షణచే ఈయర్థము వచ్చియుండునని శాస్త్రిగారు వ్రాసిరి. అది సరికాదు. సంధ్యావందనమున గాయత్రీ జపమునకు ప్రారంభమున, నంత్యమున-జేయు నంగన్యాస కరన్యాసములలో "శిఖాయై వషట్" అను మంత్రము కలదు. అమ్మంత్రము బఱించుచు పిడికిలి ముడిచి, శిఖాప్రదేశమును స్పృశించవలయును. అట్లు స్పృశించునపుడు మెట్టికాయలు మొట్టుచున్న రీతిగ కన్పడును. అందువలన 'వషట్' అను దానికి మొట్టికాయ లను అర్థమును వైదికులు సంకేతించుకొనిరి.

ముష్టెత్తుకుంటున్నాడనుటకు "అగ్నేయంతి" చేస్తున్నాడనుట "అగ్నేయంతి ద్రవిణం భిక్షమాణాః" వలన వచ్చినదని శాస్త్రిగారు వ్రాసిరి. "అగ్నిం యంతి ద్రవిణం భిక్షమాణాః" అని మంత్రము; శాస్త్రిగారు వ్రాసినట్లు కాదు. "అగ్నిం యంతి" పదముల అపభ్రంశ రూపమును "అగ్నేయంతి"గా భాషాజ్ఞానము లేని వైదికులు వాడుచున్నారు; సగము అను అర్థమునకు "అసురఘ్నమింద్ర సఖం" లోని "సఖం" అనుమాటను సగముగా తీసికున్న రీతిగానే. 'అగ్నేయంతి'గా 'అగ్నియంతి'ని గ్రహించుటవలన 'ఇంద్రసఖం' లోని 'సఖం' ను సగముగా గ్రహించుటవలన భాషాజ్ఞానములేనివారే ఈ పరిభాష వాడియుందు రని ధ్రువపడుచున్నది.

స్తనములనుగూర్చి సంకేతించుకున్నశబ్దాలలో శాస్త్రిగారి "అర్మంద దగ్నిస్తనయన్నివ ద్యౌః", "ఏతేవా ఇడాస్తనాః" అనునవి కాక, ఇంకను ముఖ్యమైన "తస్యా ఏతే స్తనా ఆసన్" బకటికలదు. "తస్యా ఏతే" అనగా స్తనములని సంకేతము. "ద్రాపే అంధసస్పతే దరిద్ర నీలలోహిత" అని నమకమంత్రము. ఇచట దరిద్రత్, నీలలోహిత అని పదచ్ఛేదము. "సామగాయన్నాస్తే" అనుకోటవలె. భాషాజ్ఞానములేని ఈ సారి భాషికులు దరిద్రం అనుకీతి ధ్వని ననుసరించి పదవిభాగము జేసి ఆయర్థమును రెండుమాటలు వ్యవధానమున్నను 'ద్రాపే' అనుమాటకు గ్రహించియుండిరి. పైయనేక సందర్భముల ననుసరించి పదసాహచర్యమే ఈపరిభాషకు ముఖ్యసూత్రముగ దలంపవచ్చును. అదిలేని, యర్థము ననుసరించిన మాటలుకూడ గొన్నియున్నను అది యున్నచోట జాగ్రతనే ప్రధానముగ గైకొనుట యుచితము. కాబట్టి వైదికులు వాడుకొనుచున్నారు. దీనిబట్టియైన ఈపరిభాషను భాషాజ్ఞాన మంతగాలేని వేదశ్రౌతస్మార్తపండితులే వాడిరని నిర్ణయింపవచ్చును. 'ఇంద్రాణి' యనుమాటకు విధవ అను నర్థ మెటుల వచ్చినదో రుక్మిణీనాథశాస్త్రిగారి కేమియు దెలియలేదు. సి. పి. బ్రౌనుదొర తన నిఘంటువున వ్రాసియుండుటచే, బండితులు చెప్పకుండ వారు వ్రాయరుకనుక 'ఇంద్రాణీ విధవా' అని ఎచటనో ఉందునని ఊహించినారు. 'ఇంద్రాణీవాఽవిధవా' అని కృష్ణయజుర్వేద బ్రాహ్మణ మందలి తృతీయాష్టకములోని 'సత్యం ప్రపద్యే' అను ప్రశ్నములోని మంత్రము. 'అవిధవా' అనుదానికి వికల్పమనుట 'ఇంద్రాణి'కి విధవ యనునర్థము సిద్ధము. అట్లే తద్భావ్యమున నర్థము వ్రాయబడియున్నది. 'అపహత' అను మాటకు పిశాచ మను నర్థము "అపహతా అసురారక్షోగంధర్వపిశాచాః" అనుమంత్రములో 'అసురా' శబ్దమునుండి వచ్చినదో, 'పిశాచా' అనుమాటనుండి వచ్చినదో శాస్త్రిగారికి సందేహము. ఎక్కువ మాటలు పదసాహచర్యమువల్లనే గ్రహింపబడుట బట్టియు, అట్టి సాహచర్యమునకు ఒకటిరెండుమాటలు వ్యవధాన మంగీకృతమైనందునను ఈయర్థము పిశాచపదమునుండియే తీసికొన్నట్లు నిర్ణయింపవలయును. దీనిని నాడువారిలో జాలమంది అట్లే చెప్పుదురు.

త్వాష్ట్రీమునకు సరి పను నర్థము "త్వాష్ట్రీః పశవ ఉచ్యంతే" మంత్రమువలన వచ్చినదని శాస్త్రిగారు వ్రాయుచు అవేదమంత్రము కాదేమోయని, ఆమంత్రము సస్వరముగా వారు వినకపోబట్టి, సంశయించిరి. "తస్మా త్త్వాష్ట్రీః పశవ ఉచ్యంతే తంత్వష్టారమృత్త" అనికృష్ణయజుర్వేద సంహిత ప్రథమాష్టక పంచమప్రశ్న ప్రథమానువాకములోని మంత్రము.

"యదగ్నే" అంటే కానీ అని అర్థము వ్రాసి, దానికి కారణమైన మంత్రమును శాస్త్రిగారు విడిచినారు. "యదగ్నే యాని కాని చాతే" అని కృష్ణయజుర్వేద చతుర్థాష్టక ప్రథమప్రశ్నమందలి మంత్రము. 'యదగ్నే' తరువాతి 'యానీ'ని చాటిన 'కానీ' పదమునలన నీయర్థము వచ్చినది. 'వషట్కారము' లనగా చీవాట్లని అర్థము వ్రాయుచు వషట్కారమున పూజార్థమే కాని తద్వ్యతిరేకార్థము లేనందున, శుద్ధ యెద్దు మొద్దుస్వరూపమును బృహస్పతి య

ఈవారపు శుభాశుభాలు

దైవజ్ఞులు రావినూతల ఆంజనేయులుగారు

మే 19-వ తేదీ మొదలు 25-వ తేదీవరకు వారఫలితాలు

(ఫలితములను జన్మలగ్న, (చంద్ర) గోచార లగ్నముల ననుసరించి గ్రహించవలను. మహాదశ విదశల ననుసరించి మారవలను గాన ప్రమాణములుగ నెంచరాదు.)

ధరలు

ప్రత్తి, పట్టు, ఉన్ని

ప్రత్తిధర మందముగనున్నను 24-19 తేదులలో ముసంఘధర హెచ్చగలదు. వ్యాపారకరుకు క్రింటినారాముకన్న హెచ్చుతుంది. పట్టు, ఉన్ని నిలిచియుండును.

బంగారు

తులమునకు 0-1-6 మొదలు 0-2-0 వరకు ధర తగ్గవచ్చు. ఆభరణముల వ్యాపారం మందంగా యుంటుంది.

వెండి

తులమునకు 0-0-3 మొదలు 0-0-6 వరకు ధర హెచ్చవచ్చు.

ఇనుము

పట్టాలు, చీలలు మొదలగు వానికి ధర 19, 21, 24, తేదులలో క్రమేణా హెచ్చుతుంది.

అభ్రకము

వ్యాపారము అంత ప్రోత్సాహకరము కాదు.

వాటాలు-ఋణపత్రములు

ప్రత్తి, రబ్బరు, ఇనుము యంత్రముల వాటాలు హెచ్చును. ఋణపత్రముల చెలామణి నిలిచియుండును.

ధాన్యములు

ఆహారవస్తువులు, గోధుమలు, బియ్యము నిలచియుండును. తైలములు కొంచెము ధర హెచ్చును. మసాలావస్తువులు, వేరుశనగ క్రమేణ హెచ్చును. కాయధాన్యములు సందులు, పెసలు, మినుములు, క్రింతటివాగం కన్న హెచ్చును. బెల్లము, చింతపండు, కొంచెము తగ్గును.

వర్షము

ఉత్తరసర్కారులలో మంచి వర్షము 20, 22 తేదులలో కురియును.

లగ్నఫలములు

మేషం

(అశ్విని, భరణి, కృత్తిక 1 పాదం.)

19, 20, 23, 24 తేదులు ఏమీ ఇబ్బందులు కలుగకుండా సుఖముగా గడువగలవు. మీ మిత్రులకు ఆహ్లాదము కలిగించి కలుసుతారు. ఉద్యోగములో వ్యాపారములో ఏమీ ఒడుదుడుకులు ఉండవు. కాని 21,22 తేదులలో మీకు డబ్బు చలామణి తగ్గడం వల్ల కాని,ఋణబాధలు నొక్కడంవల్ల కాని మనోధైర్యము తగ్గవచ్చు. 25 వ తేది ఆదాయముకన్న ఖర్చు హెచ్చుతుంది. లేదా అనవసరభయమునకు గురికావచ్చు.

వృషభం

(కృత్తిక 2, 3, 4 పాదాలు రోహిణి, మృగశిర 1, 2 పాదాలు.)

ఈ వారంలో 23, 24 తేదుల్లో తప్ప మీకు ఏమీ ఎదురు ఉండదు. 19, 20 తేదుల్లో మీరు చేసే ఎత్తులు ఎదుర్కొనడానికి ఎవరివల్లకాదు. నూతన యత్నాల్లో మీకుల లాభం ఉంటుంది. 21, 22 తేదుల్లో మీరు ప్రకటించే భావాలు బహుజనాకర్షణీయం కాగలవు. 25 వ తేది శృంగారము, విలాసము మీ మనస్సును ఆకర్షించవచ్చు. 23, 24 తేదులల్లో ఊహలు తప్పుదారి తీయవచ్చు. ప్రయాణం నూతనయత్నం ఆపండి.

మిథునం

(మృగశిర 3-4 పాదాలు, ఆరుద్ర, పునర్వసు 1-2-3 పాదాలు) మీకు ధనాధిపతి అనుకూలం కావటంచాత 21 నుండి 24 దాకా మీరుపట్టిన కార్యాలను బుద్ధిబలంతో నెరవేర్చుకుంటారు. వ్యాపారంలో మీ పరుగు అందుకొనడం కష్టం. 23, 24 తేదుల్లో మిత్రుల ఆదరణకు పాత్రులు అవుతారు. 19, 20, 25 తేదుల్లో ఖర్చు ఎక్కువకావడానికి ప్రయాణంలో డబ్బు పోగొట్టుకోడానికి ఆదాయానికి మించిన వ్యయం కావడానికి కలుంది. బిడ్డల ఆరోగ్యం సరిగా యుండదు.

కర్కాటకం

(పునర్వసు 4 పాదం. పుష్యమి. ఆశ్లేష) ఈ వారంలో ఆరోగ్యంలో ఏమీలోటు యుండదు. కాని క్లిష్టసమస్యలను 22 తేదీ వరకు ఎదుర్కొనవలసివస్తుంది. మీకు ఇష్టముకాని పనులు చేయించవలెనే యత్నాలు జరుగుతవి. కాని మీరు సాధారణముగా లొంగరు. మీ మీ కార్యాలు అనుకూలం కావడానికి జాగ్రత్తగా మెలగవలసివస్తుంది. 23 నుండి మీ పరిస్థితులు బాగుపడుతవి. ఓర్పుకు తగినఫలం పొందుతారు. 23, 24 తేదులు నూతనయత్నాలకు మిగుల అనుకూలం.

సింహం

(మఘ, పుబ్బ, ఉత్తర 1 పాదం) 19, 20 తేదుల్లో మీ సోదరులతోటి మనస్తాపం తగ్గి సామరస్యం కలుగుతుంది. 25 తేదీ ప్రయాణం ఎక్కువ లాభకారి కావచ్చు. 21, 22 తేదుల్లో పనులలో ఆలస్యం,విషయాంధ ఎక్కువగాయుంటుంది. మీ ఆరోగ్యం కూడా సరిగాయుండదు. 23, 24 తేదుల్లో ప్రారంభించిన పనికి విఘ్నం కలుగవచ్చు. అజాగ్రత్తగా యుండడం మంచిదికాదు. 25 తేది శుభవర్తమానం వస్తుంది.

కన్య

(ఉత్తర 2. 3. 4 పాదాలు హస్త. చిత్త 1. 2 పాదాలు)

ఈవారంలో 22 దాకా మీ ఆరోగ్యంలో కాని, ఉద్యోగ వ్యాపారనిర్వహణంలో కాని ఏమీలోటు ఉండదు. మీపై అధికార్లకు మీ సలహా అవసరం అవుతుంది. ధర్మకార్యంలో ప్రవేశం కలుగవచ్చు. 23 నుండి మీ యత్నాలు అంతగా నెరనేరవు. ఇంటి వ్యవహారాలు కొంతకలత కలిగించవచ్చు. ఆపదాదుకు లోనుకావచ్చు. 25 తేది మిత్రులు కలసి మెలసియుండరు. ప్రయాణం అనుకూలం కాదు.

తుల

(చిత్త 3. 4 పాదాలు స్వాతి విశాఖ 1. 2. 3 పాదములు)

ఈవారములో 25 మాత్రం అంత అనుకూలంగాదు. 19, 20 తేదులు వ్యాపారాదులలో అనుకూలంగాయున్నా మిత్రులతో మెలకువగా సంచరించడం అవసరం. 21, 22 తేదులు బిడ్డలకు అంత ఆరోగ్యకరంకాదు. కాని నూతనయత్నం జయప్రదం అవుతుంది. 23, 24 తేదుల్లో కానివారిని ఎదుర్కొనడం తటస్థించవచ్చు. బాధ్యతగల పనుల్లో కలసి పనిచేయవలసివస్తుంది. 25 తేదీ ప్రియమిత్రులతో మనస్పర్ధ కలుగవచ్చు; లేక అనారోగ్యం గా యుండవచ్చు. 20, 21 తేదుల్లో అకస్మాత్తుగా ప్రయాణం కలుగవచ్చు, కాని లాభకరం కాదు.

వృశ్చికము

(విశాఖ. 4 పాదం. అనూరాధ. జ్యేష్ఠ)

ఈవారంలో ముఖ్యంగా 20-21-22 24 తేదుల్లో మీకు ఎదురుఏమీ యుండదు. యత్నకార్యసిద్ధి, ఆరోగ్యవృద్ధి యుంటుంది. ప్రారంభించిన పనులు నిర్విఘ్నంగా నెరవేరుతై. ఇదివరలో ఇరుగుపొరుగు వారితో లేని సామరస్యంకలుగుతుంది. నౌకరి వ్యాపారాలస్థితి బాగుంటుంది. తలవనితలంపుగా 25 తేది ప్రయాణంకలిగినా లాభకరంగా యుంటుంది. విందులో పాల్గొనవచ్చు.

ధనుస్సు

(మూల. పూర్వాషాఢ. ఉత్తరాషాఢ. 1 పాదం.)

22 వ తేదీవరకు సోదరులపొగాని, తల్లికి గాని అనారోగ్యంగా యుండవచ్చు. కాని ఉద్యోగ వ్యాపారాదులను పొరుపుతో జరుపుతారు. మీఎదుట మీకు కానివారు తలవంచవలసి వస్తుంది. అయినను మీరు మర్యాదగానే నడుచుకుంటారు. 23-24 తేదుల్లో దూరపుమిత్రులనుండి వుత్తరాలు రావచ్చు. 21, 23, 25, తేదులు నూతన యత్నానికి, ఉమ్మడి వ్యవహార పరిష్కారానికి అనుకూలం.

మకరం

(ఉత్తరాషాఢ. 2. 3. 4 పాదాలు. శ్రవణం. ధనిష్ఠ. 1. 2. పాదాలు.)

మీకు 21 వరకు డబ్బుచెలామణి చాలా తగ్గుతుంది. అయినవారిలో మనస్పర్ధలు కలుగడానికి యత్నం సఫలం కాకపోవడం చాత మనస్సు చాలా చికాకుగా యుండడానికి వీలుంది. 22 నుండి క్రమేణా ఆర్థికస్థితి మేలవుతుంది. స్నేహితులు అగుకుంటారు. 19,20 తేదుల్లో అజీర్ణం ఉష్ణాధిక్యం కలుగవచ్చు. మాటలలో పొరబాటు కలుగవచ్చు నూతన యత్నానికి అనుకూలంకాదు.

కుంభం

(ధనిష్ఠ 3, 4 పాదాలు, శతభిష పూర్వాభాద్ర 1, 2, 3 పాదాలు) 19-20 లలో యత్నభంగం యుంటుంది. 21-22 తేదుల్లో అనవసరంగా డబ్బు వమ్ము చేసికోవచ్చు. వ్యాపార ఉద్యోగాదుల్లో చురుకుగా పని చేయలేరు. నూతనయత్నానికి ముఖ్యకార్యముగింపులకు పైతేదులు అనుకూలం కాదు. 23 నుండి మీ ప్రయత్నాలకు ఏమీ అడ్డు యుండదు. దూరపు మిత్రులను కలుస్తారు. సువార్తలు రాగలవు. 24-25 లలో ప్రేమించినవారితో విలాసంగా గడుపుతారు.

మీనం

(పూర్వాభాద్ర 4 పాదం. ఉత్తరాభాద్ర రేవతి.) 21-22-25 తేదులు నూతనయత్నానికి మిగుల అనుకూలం. ఇతర తేదుల్లో గ్రామాంతరంలో యున్న బంధుమిత్రుల విషయమై చింత కలుగుతుంది. 23-24 తేదుల్లో వ్యయం ఎక్కువగా యుంటుంది. యత్నకార్యములు తలచినట్లుగా జరుగవు. రావలసిన డబ్బు చేతికి రాదు. మీ అభిప్రాయాలను చక్కగా తెలియపరచలేరు. 19-20 తేదుల్లో ఆరోగ్యము సరిగా యుండదు, లాభం స్వల్పంగా యుంటుంది.

తమాషా! ఖులాసా!

(3 వ పేజి తరువాయి)

కా ఎందుకు? హిట్లరుయొక్క కుడిభుజంగా ఉంటూవున్న హెస్ హెస్సుకు యోగశాస్త్రమంటేను, వశీకరణ తంత్రాలంటేను చాలా నమ్మకం ఉందట. ఆమాట జర్మనురేడియోలో జర్మను అధికారులే తెలియజేశారు. సుభాసుచంద్రబోసుగారికి ఇటువంటివాటిల్లో నమ్మకం ఉందంటే మనవాళ్లల్లో కొందరు విపరీతవిషయంగా చెప్పకొన్నారు. ఇప్పుడు హెర్ హెస్సుకే అటువంటి నమ్మకం ఉన్నదని నాజీలు అంటున్నారు. మెస్మరిజం మొదలైన వశీకరణతంత్రాలలో నమ్మకం ఉండడం చేతనే జర్మనీనుంచి అకస్మాత్తుగా యెగిరివచ్చి ఆకాశగోడుగుతో స్కాట్లండులోకి వాలినాడు. ఇంగ్లాండులో యుద్ధఖైదీగా ఉన్నాడు.సమస్తోపచారాలు పొందుతున్నాడు. హెస్సు అంటే మేధస్సు, యశస్సు, తేజస్సు, వర్చస్సు, వయస్సు కలవాడు గనుక బ్రిటిష్‌వారికి ఆశిస్సు ప్రారంభించాడు. "నామనస్సు ఎప్పుడూ మీ శ్రేయస్సు కోరుతోంది" అని హెస్సు అంటున్నాడు ఇంగ్లీషు ప్రభుత్వంతో. వశీకరణ తంత్రంలో కొంత ఉపాసన ఉన్నవాడని హిట్లరు అంటున్నాడు గనుక, నాజీలతో రాజీ చెయ్యడానికిన్ని అందుకో సంతన తంత్రం ప్రయోగించడానికిన్ని అక్కడికి ఆకాశగోడుగుతో అవతరించాడేమో? హెస్సుయొక్క వశీకరణ తంత్రం నిజంగా పనిచేసినట్లయితే, యీదెబ్బతో మన మంత్రశాస్త్రానికీ, తంత్రశాస్త్రానికీ మళ్లీ ప్రాణప్రతిష్ఠ చేసినట్లే అవుతుంది. అది పనిచేయకపోయినా మన గాంధిమహాత్ముడు బోధించే అహింసామంత్రం సత్యాగ్రహతంత్రం పనాతప్పకుండా లోకానికి అక్కరకురావాలి. ఆఖరుకు జర్మనీవాళ్లు యీమర్మంకూడా, యీ సత్యాగ్రహ మంత్రంకూడా, మన దగ్గర నుంచి సంగ్రహిస్తారేమో కొంత కాలానికి! ఎవడు చెప్పగలడు? బ్రహ్మచారి హిట్లరు ఎంత ఖుస్సు బుస్సు మనినప్పటికీ, హెస్సు బిడ్డలతండ్రి గనుక, యుద్ధం అంటేను జననాశనం అంటేను జంకుతున్నాడు. దారాపుత్రాదు లందరూ నాశనం అయిన తర్వాత అతని కీరాజ్య మెందుకు? సామ్రాజ్య మెందుకు? ధర్మరాజులవారుమాత్రం ఏమన్నారు? అదేమాట అన్నారు. "నిరి నాకేలందునా గ్రాసవాసోదైన్యంబులు వచ్చు నా యరయ నీ చుట్టాలకున్?". నన్ను ఆశ్రయించుకొని ఉన్న యీ చుట్టాలకున్నూ యీ ఆశ్రితజనానికిన్ని గ్రాసానికీ గుడ్డకూగతిలేని దైన్యం దరిద్రం వస్తుందేమో అనేభయంచేతనే నిరి కావలెనని కోరుచున్నాను గాని, లేకపోతే నా కెందుకు? అని అన్నారు. ఇంకో విషయముకూడా హెస్సు లెస్సగా ఆలోచించాడు. ఒకవేళ మన దారా పుత్రాదులు యీ జయించినరాజ్యాలు అనుభవించినప్పటికి యీనెత్తురుకూడు తినేవాళ్లకు మనశ్శాంతి ఎట్లా ఉంటుంది? అందుకనే సంధి చేసుకోవడం ఉత్తమం, కర్తవ్యం అనే అభిప్రాయం తెలియజేస్తున్నాడు. రుడోల్ఫు హెస్సు మనస్సు ఇన్నాళ్ళకు మారిందికాబోలు. "శాంతములేక సౌఖ్యమూ లేదు-సారసదళాక్షనయనా - దారసుతులూ ధనధాన్యమూలుండినా-శాంతములేక సౌఖ్యమూ లేదు" అని మన తెనుగు త్యాగరాజులవారు ఆమాట ఎన్నాళ్ళక్రిందనో గ్రహించి లోకసంగ్రహార్థం కర్ణామృతంగా బోధించారు. కాని, హెస్సు ఇప్పటికది తెలుసుకుంటున్నాడు. ఈ త్యాగరాయకృతి గ్రామఫోను రికార్డును ఎవరైనా హెస్సుకు విన్పిస్తే బాగుండును. ఇంగ్లాండులోనే ఇంకా కొన్నాళ్లు యుద్ధఖైదీగా వుండి ఆ జర్మను చిచ్చుబాంబులమధ్య, ఆ పంచాస్త్రులమధ్య ఇంకా హెస్సు తపస్సు చెయ్యాలి. నాజీ అహంకార మనే తమస్సు పోవాలి. హెస్సులో ఆత్మజ్ఞానమనే ఉషస్సు పుట్టాలి. అప్పుడే అతనికీ అందరికీ విశ్వశ్రేయస్సు- ఇదే భగవంతుని ఆశిస్సు.

ఓం శాంతిశ్శాంతిశ్శాంతిః

బ్రహ్మకృపాహి కేవలం.

మీకు తెలుసునా?

ఇప్పుడు ప్రపంచం మొత్తంమీద 30,000,000 రేడియో సెట్లు ఉన్నట్లు లెక్కలవల్ల తేలిందట.

* * *

యూరపులోని స్వీడన్, నార్వే, ఫిన్లాండుదేశాలు దినక్రమంగా సముద్రమట్టంకన్నా ఎత్తుఎత్తుగా ఎదుగుతున్నవనీ, జర్మనీ, డెన్మార్కు మొదలైనమరి కొన్ని దేశాలు తద్వ్యతిరేకంగా సముద్రమట్టంకన్నా తగ్గుతగ్గుకు కుంగుతున్నవనీ ఒకానొక భూగోళశాస్త్రునిపుణుడు పరిశోధనల మూలంగా కనుగొన్నాడట.

* * *

ఇండియాలో పత్తినూలు పరిశ్రమా, పత్తి బట్టల పరిశ్రమా అయిదువేలయేండ్లక్రితం నాటికే చాలాబాగా వ్యాప్తిలో వుండినవట.

* * *

నేటి రప్యానియంతకు గల 'స్టాలిన్' అనే పేరు అతని నిజమైనపేరు కాదట. అది అతని బిరుదుపేరట. అతని నిజమైనపేరు జోసెఫ్ జుగాషివిలీఅట. మనిషి ఉక్కువలె బలిష్ఠంగా వుండడంవల్ల రష్యన్ భాషలో ఉక్కుమనిషి అని అర్థమిచ్చే 'స్టాలిన్' అనే బిరుదు అతని కేర్పడ్డదట. క్రమంగా అదే అతనిపేరుక్రింద చలామణి అవుతున్నదట.

* * *

ఇప్పుడు వార్తలలో ప్రముఖంగా వినిపిస్తూవున్న 'ఇరాకు' దేశానికి ఆపేరు కొత్తగా యేర్పడింది. గత యుద్ధానికి పూర్వం ఈరాజ్యంపేరు మెసపొటేమియా.

వాఙ్మయవిద్యావిధానము

కాళిదాసు షేక్సుపీ —(౨)—

బ్రేమతమును

(3-వ పేజి తరువాయి)

మొదలగునవి. ఈ రెంటియందును అత్యంతసౌందర్యద్యోతకమగు నవన్నియు కాళిదాసు రచనలయందు గాన్పించును. మానవజాతియందు రమణీమణులు సుందరములు. వారి పవిత్రప్రణయము మరింత సుందరము. కాళిదాసు ప్రణయమునే పలుముఖముల ప్రదర్శించుటకు బ్రయత్నించెను. హృదయవృత్తులయందు మానవమనము నాకర్షించువానినాయనగ్రంథములయందు మిక్కుటముగ గాంచగలంగరుము. తండ్రి పుత్రుని యంకమునందిడుకొని ముద్దిడుకొనుట, తండ్రి యరణ్యమున కేగునని పుత్రుడు దుఃఖించుట, పుత్రిక యత్తవారింటి కేగునని వృద్ధుడగు తండ్రి శోకించుట,ప్రియతమయకాల మృత్యువువలన భర్త దుఃఖాభిభూతుడగుట,భర్త యకాలమరణమువలన భార్య మోహాభిభూతయై పడిపోవుట,ప్రియురాలివిరహోన్మత్తతవలన ప్రియుడు కంటికి కనుపడినవాని నన్నిటిని జూచి ప్రియురాలినిగూర్చి ప్రశ్నించుట, ఒక్కచో లతలను మరియొక్కచో మయూరములను ప్రియతమయని తలంచి యాలింగన మొనర్చుకొనుట మొదలగున వన్నియు మానవుని మోహనీయ భావములు గావా. ఇట్టి భావములను బ్రదర్శించుటయందు కాళిదాసు నిరుపమానుడు; సిద్ధహస్తుడు. కాని, యొక్కమారు పరస్పర విరోధభావములు సమిగూడి, యంతరాకాశమును అంధకారముగ నొనర్చి హృదయక్షేత్రమందు తీవ్రయుద్ధము జరుగు సందర్భములయందు కాళిదాసు ప్రవేశింపడు. అట్టి ఘట్టములయం దడుగిడువాడు షేక్సుపియరు మాత్రమే. ఒకదిక్కున దుర్జయదురాకాంక్ష పాపకార్యము లొనర్పవలయునని నుడువుచుండును. రెండవదిక్కున స్నేహము, దయ, కృతజ్ఞతలను అడ్డము వేయుచుండును. ఒకదిక్కునపాపస్మృతి,యనుతాపములవలన హృదయము భారాక్రాంత మగుచుండును. వెంటనే దానిని ప్రకటింప దలచుచుండును. కాని మరునిముసమునే యాభావమును మరుగుపరచుటకు కార్యాంతరమున వ్యాపృతమగును. అంతియేకాదు. ఆకార్యాంతరరూపమే బ్రదర్శింపబడును. ఈవిధమగు హృదయవృత్తుల జటిలతను,మానవస్వభావపు అస్థిరతను, ఒక్కమారుగ బుట్టి వికసించు పరస్పర విరోధభావసమూహ వికాసమును షేక్సుపియరుతప్ప మరియెవ్వరును మాపింపజాలరు. షేక్సుపియరు మానవులను సృష్టింపగలడు. నీ కెట్టి మానవుడు గావలయుననినట్టి మానవుని షేక్సుపియరుగ్రంథములయందు గాంచగలవు. నీకు శకుంతలవంటి సరళ హృదయయు, సాంఘికకుటిలత్వము లెరుగని బాలిక కావలయునా, మిరందా, దెశిదిమోనాలను గాంతుము. గృహకార్యనిర్వహణము మొదలగువానియందు మిక్కిలి పటుత్వముగల స్త్రీని గాంచదలచితివా డేమ్‌కు విక లిగా న్పించును. పతిపరాయణయగు స్త్రీని వీక్షింపదలచితివా హోర్మియా యున్నది. జగత్తును మోహింపజేయుటకు మాయాజాలమునుపరచి, యందడుగిడువానిని సర్వనాశన మొనర్చు దుర్బుద్ధిశాలిని యగు భువనమోహినిని వీక్షింపవలె నందువా, క్లియోపెట్రా యున్నది. దురాకాంక్షవలన జర్జరిత హృదయయు, లోకులమీద నధికారమును చలాయింపవలయు నను తలంపున, పాషాణతుల్య మగు దృఢసంకల్పముతోడ మానవులను పాపకార్యము లొనర్చుటకు ప్రేరేపించు సైతానురూపమునందుండు పాపిష్ఠిని గాంచదంచితివా, లేడీమ్యాక్‌బెత్తు కలదు. వీరందరును మానవులేగదా. పాషాణహృదయయగు లేడీమ్యాకుబెత్తు రాజ్యలోభమువలన, బాలుడ్రావు చంటిబిడ్డను చంపుటకు వెనుదీయదు. ఆమెయు స్త్రీయేగదా. కాని రాజుపోము తన తండ్రిపోమువలె గాన్పించినందువలన, స్వహస్తముల రాజహత్య నొనర్పజాలకుండెను.

ఇట్టి మానవులను సృష్టించుటయందు కాళిదాసు అసమర్థుడని పేరుగనుడువవలయునా! ఆతడు మానవహృదయమందలి సుసుందరాంశమును సుసుందరముగ బ్రదర్శింపగలడు. ఉదా:-శకుంతల భర్తృగృహమున కరుగునప్పుడే కణ్వబుషిని చూపించెను. కారణము—పుత్రిక యత్తింటి కరుగునప్పుడు తండ్రికి కలుగు దుఃఖము మిక్కిలి మనోహరము. కావున నా విషయమును చూపించి కణ్వుని తొలగించెను. తిరిగి నాటకమునం దాయనజాడయే కానరాదు. శకుంతలచరిత్ర మిక్కిలి హృదయరంజకము. అందువలన మొదటినుండి చివరవరకు చదువుచుందుము. సుకోమలహృదయయగు శకుంతల ప్రథమప్రణయ మత్యంతసుందరము గాదా? ఈప్రణయానురాగమువలన నారుణకష్టములు సంభవిల్లినను, తలిదండ్రులను, సమసుఖదుఃఖములను సఖులను, హరిణశిశువును, చిరవర్ధితమగు నవమల్లికాలతను వీడి యరుగుట అత్యంత సుందరము కాదా! రాజు తిరస్కరించినప్పుడు మూగబాలికయోలి దాసుకొనబ్రయత్నించుట అంతకంటెను మనోహరము కాదా! ఆ సమయమున నాకింత రాగ స్పందనము గూడ సుందరమే. ఇట్టి యవస్థనా నంతరము పునర్మిలనము కలుగు.

మనోహరము. కాళ్యపుని తపోవనము చాలా గాంచినంతనే సమస్తాపరాధములను తుడిచి ఆ మోహనప్రియుని హస్తమునం దా సమర్పణ మొనర్చుట మరింత మనోహరముకాదా? కాళిదాసు మహాకవి.కావునయిట్టి సౌందర్య జ్యోతుల వెలువరింపగలిగెను. మరియొక సుందరచరిత్రను గాంచదలచితివా,విక్రమోర్వశీయమును దెరువుమ రాజుస్వభావము సుందరము. మహారాజు సూర్యభగవాను నర్చించి సూర్యలోకమునుండి వచ్చుచుండెను. ఆకస్మికముగ అరణ్యరోదనాదము శ్రవణగోచర మాయెను. దైత్యకేసరి యప్సరస్త్రీని ఎత్తుకొనిపోవుచున్నాడని విని వెంటనే దైత్యకేసి హస్తమునుండి యప్సర నుద్ధరించెను. స్త్రీ హృదయము నాకర్షించుటకు వీరత్వముతో బోల్పదగినది మరియొక్కటి లేదు గదా. మహారాజు వీరత్వమును గాంచినంతనే యప్సరస్త్రీకి ఆయనయం దనురాగ మేర్పడెను. ఆ యనురాగము సుందరముకాదా? సుసుందరియగు విద్యాధరి యనురాగము నిష్ఫలముకాలేదు. క్రమక్రమముగ రాజుకు ధారిణీదేవియం దనురాగము తరుగజొచ్చెను. అందువలన ధారిణీదేవి యామెను మిక్కుటముగ నవమానపరచెను. కాని యందులకామె పల్లెత్తి ప్రత్యుత్తర మొసగియైనను నెరుగదు. చివరకు ధారిణీదేవి వ్రతమొనర్చి సూర్య చంద్రులు సాక్షులుగ నిట్లనుడివెను:"నేటినుండియు నాభర్త ప్రియురాలిని స్వీయసోదరినిగ దలచుచుండును." ఆహా యీవిషయ మత్యంత మనోహరముకాదా!

ఊర్వశితోడ రాజు విహారార్థము హిమాలయమున కేగెను. అచ్చట వసంతకాలమందు పుష్పోద్యానములయందును- నిర్జనప్రదేశములు - సెలయేళ్లయొడ్డున- సాయంకాలసమీరమందు - పరస్పరసహవాసమున పరమసుఖమున కాలయాపన మొనర్చుచుండిరి. ఒకదినమున నూర్వశి కార్తికేయుని యుద్యానవనమును బ్రవేశించెను. కార్తికేయుడు చిరకుమారుడు. అందువలన స్త్రీ లెవ్వరును నాయనయుద్యానవనమందు బ్రవేశింపగూడదు. పోయినచో దేవకార్యములకు వ్యాఘాతము కలుగును. అందువలన స్త్రీ లచట కాలిడినచో లతలై పోవుదు రనుశాపము కలదు. ఊర్వశి లతే యాయెను. అంత విరహోన్మత్తుడగు రాజు మేఘమును గాంచి దైత్యుడని తలచి, ఊర్వశిని తిరిగి దొంగలించెనని భావించుచు దిట్టజొచ్చెను. అప్పుడు మేఘుడు రాజుతలమీద వర్షించెను. అంత రాజు కంపితశరీరమున "అరే పాపాత్మా, దైత్యుడా, నాసర్వస్వమును హరించుటయేగాక నామీద బాణవర్షమును సురిపించెదవా" అనుచుండ వర్షపుచినుకులాగెను. వృక్షాగ్రమందుండి మయూరమొండు మెడను చాచి దేనినో చూచుచుండెను. ఆవృక్షమును సమీపించి మయూరమును గాంచి యిట్లనియె: "నీవు చాలదూరమువరకును చూచుచున్నావు. నీ కెచ్చటనయిన నా ప్రియురాలు గాన్పించుచున్నదా" అన మయూరము ఒక్ ఒక్ అని యనెను. ఆ ప్రత్యుత్తరమునకు రాజు త్రగ్రహగ్రస్తుడై "నే నెవడనో యెరుగుదువా?పురూరవుడను. నుత్రింపలేదా" అని యనుచుండ మయూరము కకకయనుచు నటనుండి యెగిరిపోయెను. చివరకు రాజు అనేకకష్టములకు లోనై, గౌరీపాదభక్తమను అలక్తకమణి సంయోగమువలన ఊర్వశి నుద్ధరించెను. కాని ప్రయోజన మేమి? ఊర్వశి మహారాజును గాంచి యిట్లనియె: "రాజా, మీరిక రాజధాని కరుగుడు. నేను రాను." అన రాజిట్లనియె: "ఊర్వశీ, నీవు మేఘుడు గమ్ము" అనినంతనే యూర్వశి మేఘమాయెను. మహారాజు మేఘము నధిష్ఠించి ముహూర్తకాలములో ప్రయాగను బ్రవేశించెను. ఇంతకంటెను చిత్తవినోదకరమగు విషయ మేమున్నది? కాళిదాసు గ్రంథములను చదివి రాజుతోడ కార్తికేయుని ప్రమోదకాననమున తిరుగజాలనివారికి కాళిదాసు గ్రంథపఠనము వ్యర్థమేగదా!

(మిగతది పై ఆదివారము)

పితృస్మృతి

సీ. అవనీధరక్షమ నాదిశేషుని బోలి
వాక్పటుత్వమున సర్పసతిఁబోలి
సుగుణమణిగణముచే ఫణివల్లభునిబోలి
యీశ్వరభక్తి నహీనుఁబోలి
బహుముఖైశ్వర్యతఁ బాప ఋషిఁబోలి
హరిభక్తిఁ మంటయం దనంతుఁబోలి
ఆయురారోగ్య విద్యల వ్యాళేశరుఁబోలి
నామసామ్యమునఁ బన్నగముబోలి

సీ. నలయు శ్రీ భుజగక్షమావిభుని జనకు
నాత్మజావత్సలుని విభవాతిశేయుని
శాంతమతి సజ్జనప్రియు సత్కవీంద్రు
నాత్మశాంతిఁ బర మేశు నభిమతింతు.

ఏలూరు, 8-5-41. ఇట్లు భుజంగరాయపుత్రిక, వాడ్రేవు రంగనాయకమ్మ.

గ్రంథసమీక్ష



ప్రఖ్యాత పురుషులు

(Men in the Lime light-Life-sketches.)

ఖాసా సుబ్బరావుగారు, ఇండియన్ ఎక్స్‌ప్రెస్సు పత్రికా సంపాదకుడు. 108 పేజీలు. వెల ఒక రూపాయ.

శ్రీ ఖాసా సుబ్బరావుగారిపేరు ఆంధ్రదేశమునకు బాగా పరిచితమైనదే. పూర్వం స్వరాజ్యపత్రికలో సంపాదకీయ వ్యాసకర్తగా, ప్రస్తుతం ఇండియన్ ఎక్స్‌ప్రెస్సు పత్రికా సంపాదకులుగా వారి తేజోశక్తిని ఆంధ్రదేశము బాగా గ్రహించియున్నది. ఇటీవల వారు ఉప్పులూరి కాళిదాసుగారి సంపాదకత్వమున వెలువడుచుండిన"ఆన్వర్డు" అనే ఇంగ్లీషు వారపత్రికలో దక్షిణ ఇండియాలో ప్రఖ్యాతులైన ఒక డజనుమందిని గురించి విమర్శాత్మకమైన వ్యాసములను వ్రాసియుండిరి. అవి అప్పుడు "చిత్రలేఖ" అను నామాంతరమున వెలువడియుండినవి. యిప్పుడు అసలు రచయితపేరుతో, గ్రంథరూపమున ప్రకటింపబడినది.

ఇంగ్లీషుశైలినిగురించి తెలుగులో విమర్శించుట కష్టము. పైగా, అనేకసంవత్సరములు అనుదినాభ్యాసముచేత శ్రీ సుబ్బారావుగారి శైలి ఒక స్థిరత్వమును చెందినది. సంపాదకీయవ్యాసమునందేమి, స్వతంత్రరచనయందేమి అదేపరళి సాగుచున్నది. "The Style is the man" అని యున్నదను కోండి. అయినా, సందర్భానుగుణంగా, విషయమునకు తగినట్లుగా, రచనారూపమునకు తగినట్లుగా, శైలిని మార్చగలిగియుండుటం అత్యవసరము. ఒకరీతిగనున్న రచనలు రాణించవు.

యస్. శ్రీనివాసయ్యంగారు, టి. ప్రకాశం, కే. శ్రీనివాసన్, పోథన్‌జోసెఫ్, డా॥ సి. ఆర్. రెడ్డి, యస్. దొరస్వామి అయ్యర్, బులుసు సాంబమూర్తి,వి. వి. గిరి, డా॥ పట్టాభి సీతారామయ్య, సర్ యస్. రాధాకృష్ణన్, యస్. సత్యమూర్తి, సి. రాజగోపాలాచారిగార్లనుగురించినవి ఈడజను వ్యాసములు. ఇందులో టి. ప్రకాశం, డా॥ సి. ఆర్. రెడ్డి, డా॥పట్టాభిసీతారామయ్య, సర్ యస్. రాధాకృష్ణన్‌గార్లనుగురించి కే. ఈశ్వరదత్తుగారు తమ "Sparks and Fumes" లో వ్రాసియున్నారు. ఈ శ్వరదత్తుగారి భాష ఏ. జి. గార్డినర్‌ను మాతృకగాగలది. సుబ్బారావుగారి భాష కష్టపడి సాధించినది. ఈ ప్రఖ్యాతులను గురించి విమర్శించుటలో అప్పటికి ఇప్పటికీ కాలభేదమువల్ల భేదము ఉండనే ఉన్నది.

సి. రాజగోపాలాచారిగారిపై సుబ్బారావుగారు తమ విమర్శకశక్తినంతా అతి నిశితముగ ప్రయోగించినారు. ఆచార్లవారియందు సుబ్బారావుగారికి ఒకప్పుడుండిన అతిపూజ్యభావమువల్లనే వారు అంత నిస్సంకోచముగా, విస్పష్టంగా విమర్శింపగలిగినారు. మరెవ్వరును అట్లు వ్రాయ సాహసించరు. అందుకు సుబ్బారావుగారిని ఎంతైనా పొగడవచ్చును.

ఇందుకు విపరీతముగా, ఎస్. దొరస్వామి అయ్యరుగారి విషయమై సుబ్బారావుగారు అతిసానుభూతితో, అయ్యరుగారిని ఆదర్శవ్యక్తిగ చిత్రించినారు. అయ్యరుగారు సుగుణపుంజమని అంగీకరింపవచ్చును గాని, మహనీయుల జీవితమును విమర్శాబుద్ధితో పరిశీలించునప్పుడు, దొరస్వామి అయ్యరుగారు పురుచ్చేరి అరవిందాశ్రమముచేరుటవల్ల లోకమునకు కలిగినలాభ మేమి? ఆ పద్ధతి అందరును అనుసరింపదగినదా? అట్టి త్యాగము నందలి పరమార్థమేమి అని కొంత మీమాంస జరిపియుండినయెడల సుబ్బారావుగారు మేలుచేసినవారై యుందురు.

తక్కిన అందరివిషయంలో కొంత ప్రశంస, కొంత విమర్శ ఉన్నది.

కాని, సుబ్బారావుగారి రచనాశక్తిని మెచ్చుకొనుటతోబాటు, నాకు ఒక విధమైన అసంతృప్తి కలిగింది. ఈ మహనీయులందరు జాతీయ జీవితమున అగ్రస్థానము వహించియున్నారుకదా. వీరు జాతీయలక్ష్యమును సాధించుటకు ఏమిచేసిరి? ఆ చేసినదానిలో లోపమేమి? ఎందుకు వీరు మనలను లక్ష్యమునకు చేరువగా తీసుకొని పోలేక పోవుచున్నారు? అనునట్టి విషయములను చర్చించుటకు సుబ్బారావుగారు తగినవారుగదా. ఎందుకు చేయలేదు? ఎందుక

ఆంధ్ర విశ్వవిద్యాలయం పరీక్షా ఫలితాలు

—(౫)—

గత మార్చి ఏప్రిలులో జరిగిన యీ క్రింది పరీక్షలందు పేరు పొందినవారి సంఖ్యలనూ ఉత్తీర్ణులైనవారు ఉత్తీర్ణులైనారు.

మెట్రిక్యులేషను పరీక్ష

2 వ తరగతి 100.

3 వ తరగతి 10 15 19 21 22 28 42 45 46 62 65 74 75 79 80 82 91 93 97 98 101 105 109 and 111.

ఇంటర్మీడియటు పరీక్ష

1 వ తరగతి: 1 6 18 59 147 149 154 159 161 167 169 171 182 183 186 197 212 214 219 228 231 233 234 243 252 273 280 292 310 312 338 536 588 540 548 558 569 581 583 587 595 606 610 614 620 649 709 712 713 714 716 719 725 728 735 760 776 787 805 816 831 838 859 1038 1039 1040 1044 1045 1051 1052 1060 1061 2070 1072 1074 1075 1079 1080 1084 1086 1089 1095 1101 1110 1159 1173 1229 1261 1266 1270 1273 1278 1285 1295 1297 1301 1304 1308 1315 1318 1326 1441 1443 1446 1447 1449 1456 1465 1487 1488 1489 1490 1495 1496 1498 1499 1500 1512 1516 1520 1524 1530 1532 1536 1539 1548 1640 1642 1645 1646 1647 1656 1669 1674 1676 1691 1701 1717 1735 1743 1750 1777 1833 1845 1852 1862 1863 1871 1914 1917మరియు1923.

2 వ తరగతి:— 5 7 12 14 15 16 27 29 31 44 45 48 50 54 57 58 62 71 72 74 76 78 83 86 88 150 153 157 174 175 180 187 194 198 200 207 208 209 210 211 220 235 240 242 245 262 271 272 274 277 278 279 284 290 295 296 298 305 312 315 317 318 322 334 343 345 349 360 364 367 369 373 377 385 386 387 392 407 421 422 426 428 537 539 542 544 546 548 564 566 567 571 572 586 598 603 609 611 615 616 623 636 644 647 648 651 656 661 665 669 676 679 685 686 691 694 695 698 699 702 703 704 705 707 710 711 718 724 726 729 730 731 736 737 739 741 742 744 745 747 755 756 758 761 765 767 769 774 781 782 792 799 800 802 812 815 822 824 829 837 844 845 846 849 851 855 858 866 868 870 875 878 879 880 881 884 885 887 889 890 1043 1049 1054 1057 1059 1064 1065 1066 1073 1081 1085 1093 1096 1109 1112 1114 1120 1123 1126 1127 1128 1130 1131 1132 1133 1134 1135 1136 1137 1140 1145 1151 1153 1156 1160 1161 1165 1169 1170 1171 1177 1179 1184 1185 1186 1188 1189 1260 1263 1265 1269 1274 1282 1286 1287 1296 1307 1311 1313 1314 1319 1323 1327 1332 1333 1340 1342 1343 1345 1346 1348 1351 1352 1353 1354 1355 1356 1366 1374 1383 1385 1440 1450 1451 1453 1455 1461 1462 1464 1467 1469 1470 1474 1476 1477 1485 1491 1494 1497 1502 1503 1506 1514 1515 1523 1527 1529 1531 1538 1541 1547 1555 1556 1558 1559 1568 1569 1570 1572 1573 1641 1643 1644 1649 1653 1661 1670 1673 1679 1684 1688 1689 1702 1703 1705 1710 1713 1714 1715 1716 1719 1724 1728 1730 1731 1733 1737 1741 1742 1748 1749 1759 1766 1767 1768 1769 1771 1772 1774 1835 1840 1846 1855 1868 1869 1875 1878 1882 1888 1889 1892 1897 1904 1909 1924 1931 1944 1945 1950 1951 1955 1956 and 1957.

1 వ భాగంలో ఉత్తీర్ణులు

2 13 19 20 22 23 25 32 46 49 63 64 67 69 85 87 112 115 148 151 156 166 168 170 176 179 181 184 191 192 193 195 199 203 206 215 216 223 225 226 230 236 241 244 246 248 253 254 258 263 266 276 281 283 286 293 299 301 303 304 306 308 320 321 323 329 335 337 341 342 344 346 347 351 352 354 355 356 357 365 370 371 375 380 391 394 395 397 404 408 409 412 413 424 429 435 440 441 447 449 451 456 457 458 459 460 545 519 555 574 575 589 591 601 617 625 629 633 637 638 645 650 653 655 659 662 663 670 672 675 681 682 687 688 689 690 692 693 696 700 708 721 733 750 752 757 766 773 777 803 808 825 832 836 841 847 854 865 867 871 872 874 888 892 893 902 904 908 912 917 923 937 939 945 946 953 955 1047 1053 1055 1076 1088 1097 1105 1108 1124 1138 1143 1152 1162 1164 1166 1168 1172 1182 1190 1191 1192 1203 1207 1262 1264 1271 1290 1317 1324 1325 1334 1335 1344 1350 1357 1359 1362 1368 1369 1372 1373 1377 1387 1398 1401 1403 1404 1413 1454 1504 1509 1511 1518 1521 1533 1535 1537 1545 1546 1549 1550 1551 1554 1561 1562 1563 1564 1566 1567 1571 1575 1586 1591 1593 1598 1639 1648 1655 1660 1662 1664 1665 1666 1667 1671 1675 1681 1683 1686 1690 1693 1700 1708 1711 1721 1739 1740 1756 1757 1763 1780 1781 1782 1784 1788 1789 1795 1848 1856 1858 1864 1876 1883 1885 1899 1901 1908 1919 1929 1936 1937 1938 1960 1964 1968 1969 1970 1974 1978.

2-వ భాగంలో ఉత్తీర్ణులు

10 13 17 19 20 21 22 23 24 25 26 32 33 46 49 61 63 66 68 69 70 79 80 81 85 87 89 91 92 105 116 117 118 148 151 152 158 162 163 164 165 166 168 170 173 179 181 184 185 188 189 192 193 195 196 199 201 203 204 206 215 216 221 222 225 226 232 236 237 244 248 249 250 254 156 257 258 263 265 266 276 282 283 286 288 291 294 297 299 300 302 304 306 308 309 316 320 321 324 326 327 328 329 337 344 346 351 352 353 356 357 362 365 366 370 372 374 381 389 390 391 394 397 398 400 401 404 412 413 415 416 417 424 425 427 429 431 432 434 435 452 466 467 541 545 553 554 560 561 563 568 570 577 584 589 590 592 593 594 596 599 600 602 604 605 608 613 621 625 626 629 630 631 633 643 646 650 654 658 659 660 663 666 668 670 673 674 675 677 680 681 682 684 687 688 689 690 692 693 697 700 717 720 722 723 732 733 738 740 743 746 749 750 751 752 753 757 759 762 763 764 766 768 770 772 773 777 778 780 783 786 790 791 793 795 796 797 801 804 806 807 808 810 818 819 820 821 823 825 826 830 832 833 834 836 840 848 852 854 856 857 861 864 865 867 871 872 874 876 886 888 893 897 902 903 904 905 930 932 933 936 958 959 960 961 1037 1041 1042 1047 1048 1050 1053 1055 1062 1067 1069 1076 1077 1078 1087 1988 1090 1091 1092 1100 1102 1103 1104 1105 1108 1113 1122 1124 1125 1138 1149 1152 1154 1162 1164 1167 1168 1172 1174 1175 1182 1190 1191 1205 1215 1257 1258 1262 1264 1267 1268 1271 1275 1176 1277 1279 1289 1293 1294 1298 1299 1300 1306 1312 1316 1317 1331 1322 1328 1329 1330 1336 1344 1350 1363 1365 1369 1370 1372 1373 1379 1382 1386 1387 1398 1399 1416 1442 1444 1445 1452 1454 1457 1458 1459 1460 1466 1468 1471 1472 1473 1475 1492 1493 1501 1504 1507 1508 1510 1513 1518 1519 1521 1537 1540 1544 1545 1546 1548 1549 1550 1561 1562 1563 1564 1565 1566 1571 1574 1575 1579 1581 1600 1652 1655 1658 1660 1662 1663 1667 1671 1680 1682 1685 1690 1692 1693 1697 1704 1707 1709 1711 1712 1718 1720 1727 1734 1740 1744 1751 1752 1756 1761 1763 1764 1773 1780 1781 1798 1832 1838 1839 1841 1842 1843 1844 1848 1853 1856 1859 1860 1861 1864 1866 1867 1870 1873 1876 1877 1879 1880 1881 1883 1885 1887 1893 1899 1901 1908 1910 1919 1922 1926 1928 1929 1930 1932 1937 1939 1940 1941 1942 1943 1948 1954 1958 మరియు 1982.

3 వ భాగంలో ఉత్తీర్ణులు

3 4 8 10 28 34 36 41 73 79 80 105 121 126 129 145 158 164 189 223 287 288 289 302 309 328 378 415 416 417 427 431 440 441 448 449 452 473 478 479 482 483 488 492 495 500 504 510 513 525 541 552 560 561 574 577 590 605 631 641 612 613 645 646 681 706 715 717 721 722 751 753 754 762 768 783 790 791 794 796 798 807 810 827 835 848 852 862 891 892 903 910 929 933 963 967 970 971 976 977 978 982 993 994 999 1002 1003 1004 1006 1007 1009 1010 1011 1014 1026 1027 1031 1037 1041 1062 1063 1068 1071 1078 1082 1087 1090 1091 1092 1098 1100 1103 1104 1117 1142 1157 1175 1219 1222 1225 1227 1229 1242 1245 1250 1252 1253 1254 1255 1256 1267 1273 1278 1284 1289 1293 1294 1300 1306 1309 1310 1316 1324 1331 1338 1363 1364 1367 1378 1379 1381 1382 1389 1417 1418 1419 1420 1424 1426 1428 1437 1439 1442 1445 1458 1468 1459 1460 1468 1471 1473 1479 1484 1485 1492 1493 1507 1509 1510 1511 1517 1525 1526 1534 1540 1548 1552 1554 1567 1574 1602 1604 1605 1606 1607 1609 1616 1619 1622 1626 1628 1630 1650 1658 1665 1668 1675 1680 1681 1683 1686 1692 1712 1 27 1735 1744 1751 1755 1757 1758 1803 1804 1806 1807 1812 1814 1817 1818 1826 1832 1836 1837 1838 1843 1847 1850 1860 1865 1867 1873 1880 1891 1893 1894 1903 1922 1925 1726 1933 1935 1936 1938 1946 1947 1953 1983 1984 1985 1987 1988 1993 1998 2001 2003 2004 2005.

నెం 285 671 918 920 928 966 అభ్యర్థుల ఫలితాలు ప్రకటింప ఆపివేయబడెను.

బి. యస్. సి. (ఆనర్సు) పరీక్ష

2 వ భాగం మొకటి సబ్జెక్టులలో (ప్రధానం)

1 వ తరగతి 127 129 130 132 133.

2 వ తరగతి 126 128 131.

బి. ఏ. డిగ్రీపరీక్ష

3 వ భాగం గ్రూపు 6 సంస్కృతము ప్రాచీన భారత చరిత్ర ఎవరులేరు.

పేపరు వార్తలు

(19 5-1941)

మదరాసు స్టేషను

(వి. యు. యం. 211 మరియు 41.27 మీటర్లు) ఉదయం : 7-30 కం. "స్వాగతం" (రికార్డులు), 7-35 కం. తెలుగులో వార్తలు. 7-45 కం. తమిళమున వార్తలు. 7-55 కం. ఫిలింపాటల రికార్డులు. 8-20 కం. శ్రీ కే. నటరాజన్ (గాత్రం) 8-50 కం. ఆంగ్లమున వార్తలు. 9-0 కం. ముగింపు.

(211 మరియు 81.85 మీటర్లు.) మధ్యాహ్నము : 1-30 కం. ఆంగ్లమున వార్తలు. 1-35 కం. శ్రీ కే. నటరాజన్ (గాత్రం) 2-0 కం. తమిళవార్తలు. 2-5 కం. తెలుగు వార్తలు. 2-10 కం. మాల్టా (ఆంగ్లమున ప్రత్యేక కార్యక్రమం) 2-25 కం. గ్రామఫోను రికార్డులు. 3-0 కం. ముగింపు.

(211 మీటర్లు సాయంకాలం: 4-0 కం. పిల్లలకై ప్రసారం (తమిళం) 4-30 కం. యూరోపియను సంగీతపురికార్డులు. 5-0 కం. శ్రీ వి. సేతురామయ్య (ఫిడేలు) 5-45 కం. జంత్రసమ్మేళనం. 6-0 ఆంగ్లమున వార్తలు. 6-5 కం. శ్రీమతి రుక్మిణి రాజగోపాలన్ (గాత్రం) 6-30 కం. శ్రీ వి. సేతురామయ్య (ఫిడేలు) 7-0 కం. తమిళమున నాటిక. 7-15 కం. వాణిజ్యవార్తలు. 7-20 కం. తెలుగులో వార్తలు. 7-35 కం. తమిళమున వార్తలు. 7-50 కం. శ్రీమతి రుక్మిణి రాజగోపాలన్ (గాత్రం) 8-30 కం. శ్రీ టి. ఆర్. బాలసుబ్రహ్మణ్యం (గాత్రం)9-0 కం. ఆంగ్లమున నాటిక. 9-15 కం. స్థానికవార్తలు, ప్రకటనలు. 9-20 కం. ఆంగ్లమున వార్తలు. 9-30 కం. బి. బి. సి. వార్తలు. 9-45 కం. వర్తమాన విశేషాలు, (బి. బి. సి. ప్రసారం) 10-0 కం. శ్రీ టి. ఆర్. బాలసుబ్రహ్మణ్యం (గాత్రం)10-30 కం.ముగింపు

(41.27 మీటర్లు.) సాయంకాలము : 4-0 కం. నుండి 5-45 కం. వరకు 211 మీటర్లలో వలె. 5-45 కం. విరామం.

(60.98 మీటర్లు) సా. 6-0 కం. నుండి 6-5 కం. 211 మీటర్లలో వలె. 6-5 కం. గ్రామీయులకై ప్రసారం, 6-30 కం. కన్నడమునవార్తలు. 6-40 కం. నుండి 9-30 కం. వరకు 211 మీటర్లలో వలె. 9-30 కం. యూరోపియను సంగీతం. 10-30 ముగింపు.

* * *

తిరుచినాపల్లి స్టేషను

1-వ ప్రసారం. (896 మీటర్లు.) ఉదయము : 7-30 కం. సంగీతం. 7-45 కం తమిళమున వార్తలు. 7-55 కం. శ్రీమతి అన్నపూర్ణి వైద్యనాథన్ (వీణ, గాత్రం) 8-30 కం. గ్రామఫోనురికార్డులు. 8-50 కం. ఆంగ్లమున వార్తలు. 9-0 కం. ముగింపు.

2-వ ప్రసారము. మధ్యా : 1-0 కం. గ్రామఫోను రికార్డులు. 1-30 కం. ఆంగ్లమున వార్తలు. 1-35 కం. శ్రీమతి అన్నపూర్ణి వైద్యనాథన్ (వీణ గాత్రం) 2-0 కం. ఆంగ్లమున వార్తలు. 2-5 కం. వేసంగిపాఠాల. 2-30 కం. ముగింపు.

3-వ ప్రసారం. సాయంకాలం: 5-0 కం. వాద్యసంగీతం. 5-15 కం. శ్రీ మైసూరు రంగప్ప (మురళి) 6-0 కం. ఆంగ్లమున వార్తలు. 6-5 కం.సీతాజనం టాకీపాటల రికార్డులు. 6-15 కం.సంగీతపాఠం.6-30 కం. గ్రామీయులకై ప్రసారం. 7-0 కం. నుండి 7-15 కం. వరకు మదరాసులో వలె 7-15 కం. శాంతాఆప్టే, ఉమ్రావియా బేగం రికార్డులు. 7-30 కం. ప్రకటనలు. 7-35 కం తమిళమున వార్తలు. 7-50 కం. శ్రీ మైసూరు రంగప్ప (మురళి) 8-30 కం. రుక్మిణీ కళ్యాణం - హరికథాకాలక్షేపం (శ్రీ యన్. కృష్ణమాచార్యా) 9-20 కం. ఆంగ్లమున వార్తలు: 9-30 కం. బి. బి. సి. వార్తలు 10-0 కం. ముగింపు.

పత్తికొండ

మే 15:—వారమురోజులనుండి గ్రామమున ఒకపిచ్చిగాడిద పరుపులను, మనుష్యులను కరచుచున్నది. దానివలన ప్రజలు చాల బాధపడుచున్నారు. పరుపులుకూడ చాల దెబ్బతింటూన్నవి. దీనినిచూచి ఆగాడిదను ప్రజలు చంపివేసిరి.

ఎండలు తీవ్రముగ నున్నవి. సాయంకాలమున చెడుగాలి వీచుచున్నది. దీనివలన ప్రజలు రోగాద్యుపద్రవములకు పాలుపడుదురేమోయని భీతి జనించుచున్నది.

నిన్నరాత్రి కొంచెము వర్షము కురిసినది.

శ్రీ కాకుమాను లక్ష్మయ్య చౌదరిగారి అరెస్టు

బెజవాడ, మే 15:—

పశ్చిమ కృష్ణాజిల్లా ఏజంటు కాకుమాను లక్ష్మయ్య చౌదరిగారు వుదయం 6 గంటలకు సూర్యప్రకాశరావుగారు యిచ్చిన అల్పాహారములు పుచ్చుకొని పూలేగంపుతో జిల్లాలు చూ బారిలో వస్త్రప్రదానములు అందుకొనుచూవెళ్లి దేవాలయమునందు పూజలు కావించి 9 గంటలకు సత్యాగ్రహముచేయగా బెజవాడ టవును సబు ఇనస్పెక్టరుగారు అరెస్టుచేసి బెజవాడ సబుకలెక్టరుగారి వద్ద హాజరుపరచగా 17-5-41 తేదివరకు రిమాండునందు బెజవాడ సబుజైలునందు వుంచవుత్తర్వుచేసిరి. (స్వ. వి.)

గుడివాడ

మే 14:—శ్రీ తుమ్మల సీతారామబ్రహ్మంచౌదరిగారి అధ్యక్షతన గుడివాడ మ్యునిసిపల్ కౌన్సిలు సభ నిన్నటిదినం జరిగియుండెను. గత జనాభాలెక్క ప్రకారం మ్యునిసిపాలిటీ జనాభా పెరిగినందున కవున్సిలుసభ్యులసంఖ్య యిరువదికి హెచ్చించవలసినదిగ ప్రభుత్వము కోరబడెను. స్థానిక బోర్డు హైస్కూలును మ్యునిసిపల్ పరిపాలనలోనికి తీసుకొనువిషయమై విచారించుటకు ఒక ఉపసంఘము నియమింపబడెను. పెదఎరుకపాడు పాఠశాలలో ఆటవస్తువులవ తయారుచేయుట, ఫ్రెట్ వర్కు మొదలగు చేతిపనులను నేర్పుటకు నిశ్చయింపబడెను. శ్రీధీ మేశ్వరస్వామివారి ఆలయము ఎదుర ఉన్న ఖాళీస్థలమును పార్కుగా వినియోగించేపక్షములో అచ్చట కేడియోపెట్టరాదని కలెక్టరుగారు విధించిన షరతును కవున్సిలువారు అంగీకరించిరి. తొమ్మిదవవార్డులో చాకిరేవు యుపయోగము నిమిత్తము కొంత స్థలమును సంపాదించుటకు తీర్మానింపబడెను. జిల్లా బోర్డువారి రహదారిబంగాళాను మ్యునిసిపాలిటీకి వశపరచు విషయమై ప్రభుత్వం హాయ మపేక్షింపబడెను. (స్వ. వి.)

భూమితనఖాబ్యాంకు మహాజనసభ

అమలాపురము, మే 18:—

నిన్నటికోజున అమలాపురము భూమితనఖాబ్యాంకు మహాజనసభ సమావేశమయ్యెను. అందు మొదట శ్రీకృష్ణగారు సాలుసరి నివేదిక చదివిన తరువాత ప్రశిడెన్సీరిస్టారు వారిచే సలహాఇవ్వబడిన కొన్ని బైలాలు సవరణ అమోదింపబడెను. మరియు డైరెక్టరులలో కాళీగాయున్న రెండుస్థానములకు అమలాపురం వాస్తవ్యులయిన శ్రీ పాలెపు లక్ష్మీనరసింహం, సవరప్పాలెం నాస్తవ్యులయిన శ్రీ సత్తిరామన్న బి. ఎ. గార్లను ఏకగ్రీవముగా యెన్నుకొనిరి. శ్రీ శ్రీకృష్ణగారి నివేదికలో జరుగుచున్న సంవత్సరమందు సంఘములవారు వ్యాపారము జరుగుననియు రాష్ట్రమందలి భూమి తనఖాబ్యాంకులన్నిటిలోను మొదటిగా రాబచ్చుననియు చెప్పిరి. (స్వ. వి.)

ఆంధ్రవిశ్వవిద్యాలయమునకు త్రివీటక బహూకృతి

వాల్తేరు, మే 14.—

డా॥ నా అన్నామలై చెట్టియారు త్రివీటక గ్రంథాలయమొక్క కొన్ని పెట్టెలు భారతదేశమున పంపుటకు ప్రొఫెసర్ యన్. పన్. గారికి పంపిరి. ఒక పెట్టె 400 గ్రంథాలు. శ్రీప్రొఫెసరుగారు ఆంధ్రవిశ్వవిద్యాలయమునకు బహూకృతిగా పంపిరనియు, వాటిని విశ్వవిద్యాలయమువారు కృతజ్ఞతతో స్వీకరించిరనియు ప్రకటింపబడెను.

మాతృభాషలోనే విద్యనేర్పవలెను

విద్యావిధాన సంస్కరణావశ్యకత

32 వ రాష్ట్రీయ విద్యామహాసభ

శ్రీ ఏ. రామయ్యరుగారి అధ్యక్షోపన్యాసము

(స్వకీయవిలేఖరి)

రిషీవ్యాలీ, మే 16:—

32 వ మద్రాసు రాష్ట్రీయ విద్యామహాసభ నిన్న యుదయము రిషీవ్యాలీలో జరుచు నాపల్లి జాతీయ కళాశాల ప్రిన్సిపాలైన శ్రీ ఏ. రామయ్యగారి అధ్యక్షతను ప్రారంభమాయెను. దాదాపుగా రాజధానిలోని అన్నిజిల్లాలనుండి ప్రతినిధులనేకులు విచ్చేసిరి. ఈమహాసభ రిషీవ్యాలీవంటి గ్రామపరిసరములలో జరుగుటను బహుశా ఇదియే ప్రథమపర్యాయము.

సభాస్థలమునకు ప్రతినిధులు స్వచ్ఛందసేవకులు, ఆహ్వానసంఘసభ్యులు, స్త్రీలు, ఇతరులునుకూడి ఊరేగింపుతో వెళ్లిరి. ఇచ్చటి పాఠశాలబాలికలచే గానము వినిపించిన పిమ్మట ఆహ్వాన సంఘాధ్యక్షులు రావు సాహెబ్ సి. వెంకట్రామయ్యర్ గారు తమ స్వాగతోపన్యాసమున ఇప్పటి పరిస్థితులలో ఈసమావేశము యొక్క ఆవశ్యకతను గూర్చి వర్ణించిరి. విద్యయొక్క ముఖ్యోద్దేశమునకు ఇదివఱకు ప్రాముఖ్య మొసంగలేదనియు, అందువలన అంతట, అసంతృప్తి వ్యాపించుచున్నదని నుడివిరి. వారి యుపన్యాసమున ముఖ్యముగా గమనింపదగినదేమనగా "వృత్తి విద్యావిధానమునకు సరియైన స్థాన మొసగలేదని తలచుచుగా చెప్పుచున్నారు. కాని నాఆక్షేపణ యేమనగా ప్రస్తుతపు విద్యావిధానము సంపాదనకు మాత్రమే యుద్దేశింపబడినది. దానివలన మనలో స్వార్థపరత్వము నానాటికి ఎక్కువయగుచు ఇప్పటి అనర్థములకు మూలమగుచున్నది. ఇటువంటి పరిస్థితులలో మనము సమావేశ మగుటచే దీని ప్రాముఖ్యత మరింత అధికమగుచున్నది. ఈ మన సమావేశము ఒకక్రొత్త శకమును ప్రారంభించునని నా ఆశయము. విద్యాభ్యాసముయొక్క ముఖ్యోద్దేశము విశ్వమానవప్రేమను వ్యాపింపజేయుటయే. విశ్వమానవకల్యాణమునకు మారుగా జాతీయవాదమునకే ఎక్కువ ప్రాముఖ్య మిచ్చిన దోషమే ఇప్పటి ఇక్కట్లకు కారణభూతమైనది. ప్రజాస్వామిక సంస్థలలో నేటి అనర్థములకు కారణము ప్రజలు తమ కర్తవ్య నిర్వహణముపై గమనించక తమ హక్కుబాధ్యతలపై లక్ష్యముంచుటయే. కాబట్టి మన హక్కులను మాత్రమే తెలుపక, విశ్వమానవకల్యాణము లక్ష్యముగా నుంచుకొని కర్తవ్యనిర్వహణమునకు ప్రాముఖ్య మిచ్చు విద్యావిధానమే అత్యుత్తమమును అత్యావశ్యకమైనది."

తరువాత శ్రీ బి. సంజీవరావు సమావేశమును ప్రారంభించుచు బాలబాలికలను ఆదర్శప్రాయులుగను, ఉదారబుద్ధిగలవారుగను చేయుటచే పాఠశాల విలువ విదితమవని చెప్పిరి. తరువాత యాదర్శప్రాయమగు నూనవు డెట్లుండవలయు నను విషయమును విపులముగ చర్చించిరి. మరియు ఈక్రింది విధముగ యుపన్యసించిరి.

"పేదరికమను పిశాచమును నశింపజేయుట మనవిధి. మనజీవితము పరిపూర్ణముగా నుండనేగాని మనసారం ఏపనినిగాని చేయజాలము. ఈ విషయమున యుపాధ్యాయులు ప్రతి ఎట్లున్నది? ఆతనికి తిండి, బట్ట, గృహమును తనపని నిర్వహించుటకు వలసిన పరికరములు అవసరము. వ్యాధిగ్రస్తుడైనప్పుడును, వృద్ధాప్యములోను తగిన ఆధారము కల్గింపవలయును. ఇవన్నియు గల్గినవారు కొందరుమాత్రమే.

సహజమైన యభిరుచిలేనిచో యుపాధ్యాయ వృత్తి నవలంబింపకూడదనుట యొక ముఖ్యాంశము. వ్యక్తిగత జీవితమందుటు యుపాధ్యాయుని ప్రథమ కర్తవ్యము. తరువాత యితడితరుల మనోభిప్రాయముల గ్రహింపగలశక్తి కలిగియుండవలెను. ప్రపంచమున శాంతిసౌఖ్యముల నెలకొల్పుటకు అట్టివారి అవసరము.

మన బిడ్డలకు ముఖ్యముగా బోధింపవలసినది సర్వమానవప్రేమ. వారు స్వార్థపరత్వమును త్రోసివేసి సర్వమానవులను ఏకదృష్టితో చూడవలయును. ప్రేమసందేశ మంతటను వ్యాపింపజేయవలెను. మనము నేర్పుచోవు విద్య మానవునకు బలమైన సాధనములను కొంగిన నాలను. మానవుడు వానిని సద్వినియోగమునట్లు చేయవలయును."

పిదప శ్రీ యస్. సుందరరావుగారు, ఒకసంఘేన మిచ్చిరి. విద్యావిషయక ప్రదర్శనమునను కార్యదర్శియగు శ్రీ జె. డ్యానియల్ గారు మాట్లాడుచు పై ప్రదర్శనమును నూర్చిరను, దాని యుపయోగములను నూర్చియు యుపన్యసించిరి. చిత్తూరుజిల్లా ఎడ్యుకేషనల్ ఆఫీసర్ శ్రీ టి. పి. సంతోష కృష్ణనాయడుగారు ప్రసంగమును ప్రారంభించుచు దానిని ఏర్పాటుచేసిన న్యాయిలుల్ గారికి తమ కృతజ్ఞతలను తెల్పిరి. ప్రతి పాఠశాలయందును యిటువంటి ప్రదర్శనముల నేర్పాటుచేసినచో విద్యార్థులకును వారి తల్లితండ్రులకును చాలా సహాయకారిగా నుండు నని పలికిరి.

తరువాత శ్రీ ఎస్. టి. రామానుజముగారు విషయనిర్ణయ సంఘమునకు జరుగబోవు ఎన్నికలనుకంటి సూత్రప్రాయముగ తెలియబరచిరి. పిదప పబ్లిసిటీ ఆఫీసరు శ్రీ ఇ. ఎస్. సుబ్రమణ్యంగారు కొన్ని ప్రకటనలుచేసిరి. పాఠశాల బాలికల మంగళముతో ప్రాతఃకాల కార్యక్రమము ముగిసెను.

అధ్యక్ష ప్రసంగము

శ్రీ ఏ. రామయ్యరుగారు తమ అధ్యక్ష ప్రసంగమున ఇట్లు చెప్పిరి:—

ఈ క్లిష్టదినములలో నిజమైన విద్యావశ్యకత మరింత హెచ్చైనది. ముప్పదిఏండ్ల క్రితము గోఖలే కాలము నాడు ప్రాథమిక విద్య సార్వజనికముగ నిర్బంధముచున్నదా అనిపించెను. ఈ మధ్య వార్ధా ప్రాతిపదిక విద్యావిధానము అమలు జరుగునా అనిపించెను. కాంగ్రెసు ప్రభుత్వము మనకమ్మార్థిగ గాకపోయినను కోయంబత్తూరు, మచిలీపట్టణములందు రెండు పాఠశాలలను స్థాపించెను; గాని అవి నేడు మూయబడెను. దీనికి డబ్బు లేదని నాకు చెప్పెదరు. ఎక్కడ ప్రారంభించిన అక్కడ జయమును గాంచినను వార్ధా విద్యావిధానము కొంత పెట్టుబడిన అది స్వయంపోషకముగానుండగా ప్రభుత్వము దానికి తగిన అవకాశమిచ్చి పరిశీలించిన పాపమున పోలేదు.

ఈ మధ్యన వచ్చిన ప్రాథమిక విద్యా సవరణ బిల్లు చివరకు ప్రాథమిక విద్యనైనా ప్రభుత్వ బాధ్యత లేకుండ జేయుచున్నది మలబారులో 150 ప్రాథమిక పాఠశాలల నెత్తివేసినారు. ప్రైవేటు సంస్థలకు ఇచ్చు విరాళములు కుదింపబడినవి.

మాధ్యమిక విద్యా సంస్కరణ

ప్రభుత్వము హైస్కూళ్లు సందర్భమున కేబోవు సంస్కరణము ఏదో స్వర్గమును ఒలక బోయునని కొందరు తలంచుచున్నారు. బైఫర్కేషను (విభజన) పద్ధతి అంతి అభిలషణీయమనునా అని నేను శంకించుచుంటిని. వాల్దవ పారం చివరకు హైస్కూళ్లు నడుపవచ్చువారిని విశ్వవిద్యాలయ తరగతులకు అనువను కోర్సును చదివించిన. ఒకమాదిరిగ నుండెడిదిను మాస్టారిగిరి కోసం ఒక కోర్సు నేర్పరచుచున్నారు. పారిశ్రామిక తరగతులకు సావకాశమే గనిపించదు. ప్రభుత్వము వేయు ఈ ఉద్యోగపు ఎఱ నిరుద్యోగమును ఎంతవరకు నివారించగలదు. అసలు పునాదులనుండి క్రొత్త భవనాన్ని నిర్మింపవలసి యున్నది.

స్వయంకృషి

విద్యార్థులకు సరియైన దైహిక మానసిక తర్ఫీదులు నివ్వవలెను. స్వయంకృషి చేత, ప్రతిభవల్ల ఆతడు రాణించునట్లు చూడవలెను. ప్రస్తుత విద్యావిధానము నిరుపయోగమై పోయినది. దేనివల్లనైతే మీరింతవారలైరో దానినే ఖండించెదరా అను వారికి ఈ విద్యావిధానమున్నను ఇప్పటి పెద్దలు స్వయంకృషివల్లనే ప్రముఖులైరి. నూటికి కోటికి దీనివల్ల బాగుపడినార్మ జములోకి రారుగదా.

మాతృభాషా ప్రాధాన్యం

ఆంగ్లభాషద్వారా విద్య నేర్చుకొనుమరుట అపరాధమనవలెను. ద్విభాషామండలములందును, వివిధభాషా మండలములందును కొన్ని ఆటంకము లున్నంతమాత్రమున దీనిని మాతృభాషలద్వారా బోధన త్రోసివేయరాదంచుట సవ్యముగాదు. ఆంగ్లభాషద్వారా తిరిగి పాఠ్యబోధన జరుగుటకు ప్రభుత్వము ప్రయత్నములుచేసి చెనుక అడుగువేయుచున్నారని వినుచున్నాము. అది నిజమే అయినచో అంతకన్న ఘోరం మింకగలదు.

మొదటి బడిపిల్లకోర్సులోనైన బయట భాషమనేర్పుట హితముగాదు. వివిధ విషయములపై వ్యాసములు వారిచే వ్రాయింపవచ్చును.

శాస్త్రపదములు

భారతదేశములోని భాషలన్నిటికి ఈ శాస్త్రపదములు సాంకేతిక పదములు ఒకే విధముగ నుండవలెను. ఆంగ్లపుస్తకములందువలెనుండిన బాగుగనుండును. అందుమూలమున భాష భ్రష్టముగాదు.

ఆంగ్లభాష

మాతృభాషకుదోడు ఆంగ్లభాష నిర్బంధ భాషేతర విషయముగ బోధింపవలయును. వారు గ్రంథములచదివి ఆభాషయందు దమ అభిప్రాయములు వెలిబుచ్చు కొనవలెను. తప్పులేవైనప్పటికిని నార్జించవలెను. ఇందు ప్రమాణము సెంతమాత్రము తర్జింపరాదు.

వార్ధావిద్యావిధానము

—(౫)—

'ప్రజాభిమతమును పొందలేదు'

సర్ మహమ్మదు ఉస్మాన్ గారి అభిప్రాయము

చెన్నపురి, మే 18:—

ఏ విద్యావిధానము గాని విజయవంతము గావలెనన్న ప్రజాభిమతమును పొందవలెను. వార్ధా విద్యావిధానమునకు ప్రజాభిమతము తగినంత కనుపడలేదు గావున అది విఫలమైనదనవలెను. అని మద్రాసు యూనివర్సిటీ వైస్ ఛాన్సలరు సర్ మహమ్మదు ఉస్మాన్ గారు నిన్న సాయంత్రం మద్రాసు బేసిక్ (ప్రాతిపదిక) స్కూలు వార్షికోత్సవ సందర్భమున అధ్యక్షత వహించుచు చెప్పిరి.

ప్రార్థనానంతరము స్కూలు హెడ్మాస్టరు అయి వి. నటేశన్ గారు వార్షిక నివేదికను సమర్పించిరి.

లోబోసతి (శ్రీ. ఎల్. లోబో డివిజనల్ ఇన్స్పెక్టరు ఆఫ్ స్కూల్సుగారి భార్య) బహుమతుల పంచిరి.

బేగాములు విచారించవలెను

జర్రయ్యసతి ప్రస్తుత విద్యావిధానమునకు ప్రత్యామ్నాయముగ వార్ధా విద్యావిధానము వచ్చినదనియు, ప్రతి విద్యార్థి ఒకచేతి పరిశ్రమద్వారా విద్యను నేర్చుకొనవలెననియు, ఆ పరిశ్రమలవల్ల వచ్చినడబ్బుతో ఉపాధ్యాయునికి ఉపాధిగల్పించవలెననియు, విద్యార్థి మనోవికాసమును పెంపొందించుటయు ఈ ఉద్యమ ప్రతిపాదకుల ఉద్దేశ్యమై యున్నదనియు, ఏ విధానమునుగాని త్రోసివేయుటకుగాని, హర్షించుటకుగాని ముందు దాని బేగాములు కూలంకషముగ చర్చింపవలెననిరి.

'ఆదరణ రహితమైనది'

జి. ఎల్. లోబోగారు ఈ రాష్ట్రములో వార్ధావిద్యావిధానము చిచ్చినదనే చెప్పవచ్చునని రి. దీనిఅభివృద్ధినిగూర్చి లెక్కలు చూచిన ఈ సంగతి తేలగలదు. రెండేండ్లుగ దీనికి ప్రచారము జరిగినను ప్రజాదరమునుగాని, ఉత్సాహమునుగాని గొనలేకపోయిరి. వార్ధావిధానము అసలు తప్పసిద్ధాంతములపై ఉత్పన్నమయినదనియు, అది ఆచరణ రహితమైనదనియు తమ నమ్మకమనిరి. ఈ పాఠశాలకు 'బేసిక్ స్కూలు' అనేపేరు తగియుండలేదనిరి.

ప్రభుత్వము వార్ధాస్కీమునకు ముందే ఈ పరిశ్రమస్వరూపము విద్యావిధానమునకు కల్పింప నిశ్చయించుకొనిరి. అందువల్ల వార్ధావిధానములో 'వింత' గాని 'క్రొత్త' గాని ఏమియునులేదు. పరిశ్రమపై కొంత కృషి, బోధన జరిగినను ఒక్కపరిశ్రమద్వారా సర్వవిషయములు బోధింపవలెననుట సాధ్యముగానిపని గోజుకు రెండు మూడుగంటలు పిల్లకాయలను నూలువడకుచు కూర్చుండమనిన చాలమంది పాఠశాలల వదలిపోగలరు. రాట్నము త్రిప్పుట తప్ప వారికేమియు తెలియదు. ప్రజలు దానిపట్ల అభిమానము చూపలేదు. గావున అది దుస్సాధ్యము, దుర్ఘటమనిరి.

సర్ మహమ్మదు ఉస్మాన్ గారు వార్ధావిధానము ఆచరణ సహితమని హెడ్మాస్టరే చెప్పలేదు. గాన అది ఆచరణ రహితమని తేలిపోవుచున్నదనియు, వార్ధావిధ

ఆర్యవైశ్య యువజన
మహాసభా సమావేశము

ఆంధ్రపత్రిక

1941 సం. మే 18 తేది ఆదివారము

ఆంధ్రవిశ్వవిద్యాలయ
ఇంటర్మీడియేట్ పరీక్షా ఫలితాలు

ఆర్యవైశ్యపతాకోత్సవము

శ్రీ పి. ఏ. రాజు శ్రేష్ఠిగారు జరుపుట

20 వ ఆర్యవైశ్యమహాసభ ప్రారంభదృశ్యములు

అధ్యక్షాదిప్రముఖుల ఊరేగింపు

స్థాయిసంఘ సమావేశము

(స్వకీయ విలేఖరి)

నెల్లూరు, మే 17:—

నేటి ఉదయం 20 వ ఆర్యవైశ్య మహాసభాధ్యక్షులను కొప్పరపు, సుబ్బయ్యశెట్టి గారిని సభాప్రారంభకులను తెల్లాకుల జాలయ్యశెట్టిగారిని, (గుంటూరు మ్యున్సిపల్ చేర్మన్) ఆహ్వాన సంఘాధ్యక్షులను పైడా, సుబ్బరామశెట్టి గారిని యితర సభాధ్యక్షులను, మద్ది వెంకట సుబ్బయ్యశెట్టి (గుంటూరు) గారిని, గొప్ప ఉత్సవముతో సభా మందిరమగు సుంకు నారాయణస్వామి నగరమునకు తీసుకొనిపోయిరి.

ఉత్సవము పోవు వీధులందు చక్కని తోరణములతోడను, స్వాగతపత్రములతోను అలంకరింపబడెను. కృష్ణ మందిరం వీధి, చిన్నబజారు, సంతపేట, స్టోన్‌హౌస్ పేట, నవాబుపేట, గుండా సభామంటపమునకు తీసికొని పోయిరి. దారిపొడుగునను పైవారలను పుష్పమాలలతో నింపివేసిరి.

పతాకోత్సవము

శ్రీ పి. యే. రాజుశెట్టిగారు (కోయంబుత్తూరు) పతాకోత్సవము జరిపి, సభావేదికపైకివచ్చి ఆరవమున పతాకోత్సవము గూర్చి నెప్పిరి. ఆ ఉపన్యాసమును ఆంధ్రభాషలోనికి తర్జుమా చేయబడి, అద్భుతవేషి పంచిపెట్టిరి.

కోయంబుత్తూరు వాస్తవ్యులు, శ్రీ పి ఏ. రాజు శ్రేష్ఠిగారు నెల్లూరున జరిగిన 20 వ ఆర్యవైశ్యమహాసభలో పతాకోత్సవ సందర్భమున నొసంగిన యుపన్యాసము:—

అశేషార్యవైశ్య మహాజనులారా! మాతా పితృ సమానులారా!

దూరదేశీయునను, మాతృభాష యగు 'ఆంధ్రభాష'యందు పరిచయము చాలతక్కువగా కలవానను. అట్టి నన్ను, అభిలార్య మహాజనసమక్షమున, పండిత ప్రకాండ మధ్యమున సంఘసేవాతత్పరుల సమావేశమున పతాకోత్సవము జరుపుటకు నియమించిన ఆహ్వానసంఘమువారికి నా వందనములు నాకున్న లోపములు మొదటనే మనవి జేసితిని. ఆ లోపముల మన్నించి, నాచే యీ కార్యమును జయప్రదముగా జరిపించు భారము మీ యందరిపైనునిచి, యీ కార్యక్రమమునకు గడంగుచున్నాను.

పతాకముయొక్క ప్రాముఖ్యము వర్ణనాతీతమైనది. పతాకము ఒక సంఘముయొక్కగాని, దేశముయొక్క గాని, వ్యక్తియొక్కగాని, యాదర్శమునకు, గొప్పతనమునకు ఒక గుర్తు. ఇట్టి గుర్తులను ప్రతి దేశమువారును, ప్రతిసంఘమువారు, ప్రతి యుద్యమమును, కలిగి దాని శ్రేణిల తమ గూఢయములను కార్యక్రమములను, ఉద్యమములను వ్యాప్తి నొందించుకొందురు.

అందువలన మన యార్య వైశ్య సంఘమునకు కూడ యొక్క పతాక యుండవలసినదే. ఉండవలసినదే కాదు. ఉండినది కూడ. ఈ పతాకమును చేతబట్టుకొనియే, మన పూర్వులు దేశదేశములకును, దేశాంతరములకును, సప్తద్వీపములకును, పయనమై అచ్చటి తమ పతాకమును, వలసప్రదేశములను, రాజ్యములను స్థాపించిరి.

ఈ పతాకము యొక్క ప్రభావము వలననే మనవైశ్యులు, దేశమునందలి సమస్త సంపదలకు నిలయములై, కుబేరులని పేరుగాంచిరి.

ఈ పతాకమునందు మీ రసేకచిహ్నముల గాంచగలరు. అందు మన కులదేవతను, మానమునకై ప్రాణమును తృణప్రాయముగ త్యజించిన నాకరికోమణిని గాంచగలరు. ఆ పవిత్రపరంజ్యోతి ప్రాంతమున నూటరెండు నక్షత్రములున్నవి. అయ్యవి అగ్నిప్రవేశ కాలమున, ఆయమ యాజ్ఞానుసారము, ధర్మరక్షణార్థమును, ప్రాణత్యాగ మొనర్చిన పవిత్రవంశములను తెలుపును. అందుగల త్రాసు స్వదేశ వాణిజ్యమును, ఓడ విదేశ వ్యాపారమును, కర్మాగారము, పరిశ్రమలను సూచించును. వైశ్యులకు పెద్ద యని జెప్పబడిన కుబేరుడు పితవర్ణనని శాస్త్రము చెప్పుచున్నది. గనుక ఈ పతాకము సుపుత్రవర్గముతో వరలుచున్నది. ఇయ్యది మనయందు సహజముగ చేరియున్న సాత్విక గుణమును ప్రతిపాదించును. మానవుడు వేదాంతముచే బ్రతుకజాలడు. ఉదరపోషణకు సంసారయాత్రకు 'కర్మ' నాచరింపవలసి యుండును. అట్టి 'కర్మ' రజోగుణప్రాధాన్యము కలదని పెద్దలు చెప్పుదురు. గాన కర్మమీద ఆధారపడియుండు వైశ్య వంశములు నక్షత్ర రూపమున పసుపురంగుతో సూచింపబడినవి.

మరియును ఈపతాకము, తమోగుణమును వర్జించి తటస్థభావమును నిగ్రహించి, శక్తివంతమై చైతన్యరూపమైన జీవాత్మ తనవనలకు చైతన్య రహితములైన పదార్థములను వినియోగించుకొనుచు పరమాత్మను చేరతగిన తత్వజ్ఞానమును కూడా బోధించుచున్నది. ఇట్టి పతాకవందనోత్సవభాగ్యము కలిగినందులకు చాల గర్వించుచున్నాను. ఆహ్వాన సంఘమువారికి పునః ప్రణామము లాచరించుచున్నాను. ఈపతాకము మన వైశ్యమహాసభ లాచంద్రార్కముగా జరుగునటుల కటాక్షించుగాత. ఈ పతాకము వైశ్య మహాజనుల సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడునుగాత.

ఈపతాకము పూర్వమువలెనే ఆర్యవైశ్యుల వర్తకమును, ఖండఖండములవలకు కొనిపోవుగాక, ఈ పతాకము, భారతప్రజానీకమునందు వైశ్య సంఘమునకు ప్రాముఖ్యత చెందించుగాత.

మహాసభ

20 వ ఆర్యవైశ్యమహాసభ నెల్లూరులో నేటి ఉదయం సుంకు నారాయణస్వామి నగరులో 9 గం. ప్రారంభమైనది. సభామంటపము చక్కగా నలంకరింపబడెను. ఈ సభకు శ్రీయుతులు మద్ది వెంకటసుబ్బయ్యశెట్టి, బి. యన్. గుప్త, పోలిశెట్టి, ఆదినారాయణ గుప్త, కె. యన్. శెట్టి, యం. వి. పావన్న గుప్త, జవ్వాజి, అప్పారావు గుప్త, సి. వి. రంగంశెట్టి, పి. గోపాలకృష్ణశెట్టి, బి. రామచంద్రగుప్త, యం. వి. గోపాలుశెట్టి, కటకం రాధాకృష్ణశెట్టి, వోలేటి వెంకటకృష్ణయ్యశెట్టి, పువ్వాడ చిన్నసుబ్బరాయులుశెట్టి, గుండ్లపల్లి శ్రీరాములుశెట్టి, నాతా సుబ్రహ్మణ్యశెట్టి, ఈదెళ్ళ వెంకటనరసింహం, అయితా వెంకట్రాయులుశెట్టి, గునుపాటి వెంకటసుబ్బయ్యశెట్టి, రావుసాహెబు రామలింగంశెట్టి, యెల్లిశెట్టి సుబ్బరాయుడు, యెడ్లపల్లి జయరామశెట్టి, నూనె వరదరాజులుశెట్టి, యెడ్లపల్లి చిన్నయ్యశెట్టి, చుంచూరు సుబ్రహ్మణ్యశెట్టి, రావుసాహెబు సుబ్బయ్యశెట్టి చుంచూరు రామయ్యశెట్టి, చీమకుర్తి సుబ్బయ్యశెట్టి, చుంచూరు వెంకటరమణయ్యశెట్టి, కామిశెట్టి, సుబ్బరాయులు, చుంచూరు కన్నయ్యశెట్టి, తలపూరు వెంకటసుబ్బయ్యశెట్టి, మెంటా వెంకటచలంశెట్టి, పెమ్మూరు లక్ష్మణగుప్త, పెట్టేటి శీతారామశెట్టి, పోకుల పెద్దకన్నయ్యశెట్టి, పేమూరు వరదయ్యశెట్టి సుంకు వెంగట్రాయశెట్టి, మున్సిపల్ వైస్ చెర్మన్‌గార్లు వచ్చియుండిరి. ఇంకను యీసభలో 5000 ప్రజలు, 1000 స్త్రీలు యుండిరి. బాలికల దైవప్రార్థనతో సభను ప్రారంభించిరి. ఆహ్వానసంఘాధ్యక్షుడు పైడా సుబ్బరాయశెట్టి, తమ స్వాగతోపన్యాసము జదివిరి. తెల్లాకుల జాలయ్యశెట్టిగారు తమ ప్రారంభోపన్యాసమును జదివి సభను ఉపక్రమించిరి.

గత సంవత్సర సభాధ్యక్షుడైన మద్ది వెంకటసుబ్బయ్యశెట్టిగారు ఉపన్యసించుచు తాను వృద్ధులనియు, ఆహ్వానసంఘాధ్యక్షులు పైడా సుబ్బరామశెట్టి, పంజాబు సింహము వంటివారనియు, కొప్పరపు సుబ్బయ్యశెట్టి గారు రాయలసీమ సింహమని చెప్పి, అధ్యక్షులకు గల చిహ్నమును తన మెడలో నుండి తీసి సభాధ్యక్షులగు కొప్పరపు సుబ్బయ్యశెట్టిగారి మెడలో వేసిరి. యితరులు పిమ్మట సుబ్బయ్యశెట్టిగారిని పొగడుచు పద్యముల నవేశములు చదివిరి. సభాధ్యక్షులు కరతాళధ్వనులమధ్య సభాపీఠ మలంకరించి అధ్యక్షోపన్యాసము జదివిరి. గత సంవత్సరపు కార్యదర్శి గారు సంవత్సర నివేదికను జదివిరి. విషయనిర్ణయసభ మధ్యాహ్నము సమావేశమగును.

* * *

ఐదేండ్ల బాలిక ఉపన్యాసము

కోయంబుతూరు జి. రామచంద్రగుప్త అడ్వకేటుగారి కుమార్తె ఉమాబాయి గారు అయిదు ఏండ్ల బాలిక స్త్రీలసభలో యీ క్రింది ఉపన్యాసము చదివినది. మూడువేల స్త్రీలు నిశ్చర్యపడిరి.

ఆర్య, వైశ్య, స్త్రీ రత్నములారా, తల్లులారా,

మన కులాభివృద్ధికిని సంఘాభివృద్ధికిని దేశౌన్నత్యమునకును ఆధారభూతులై యుండువారు స్త్రీలే. బిడ్డలను దేశభక్తులుగాను వీరపురుషులుగానుచేయు మహత్కార్యములలో ముఖ్యభాగము స్త్రీలదే. విద్య లేక అజ్ఞానమందు మునిగియుండు స్త్రీలు బిడ్డలను వీరపురుషులుగా యెట్లు చేయగలరు? మగవారు చేయు యుద్యమములయందువారు జయమొందుటకు, స్త్రీల సాయము అత్యావశ్యకముగానున్నది. రాజునకు మంత్రులు ఎటు సహాయభూతులో ఆలాగే పురుషులకు స్త్రీ సాయము అవశ్యము. దుర్మంత్రియుండు రాజ్యము చెడురీతిని అజ్ఞాన అంధకారముచే మూఢులైన స్త్రీలుండు కుటుంబములను వంశములను నశించును.

గనుక తల్లులారా మీరు మమ్ములను విద్యావంతులగాను జ్ఞానవంతులగాను వైర్యస్థైర్యగుణ భూషితులుగాను చేయ మిమ్ములను వేడెదను. (నమస్కారములు.)

సెంట్రల్ కమిటీ మీటింగు

నెల్లూరు, మే 16:—

నేడు ఉదయము శ్రీకొప్పరపు సుబ్బయ్యశ్రేష్ఠిగారి అధ్యక్షతక్రింద ఆర్యవైశ్య మహాసభ సెంట్రల్ కమిటీ సమావేశమై రానున్న సంవత్సరమునకు కార్యనిర్వాహకులను ఎన్నుకొనిరి.

అధ్యక్షుడుగా కొప్పరపు సుబ్బయ్యశ్రేష్ఠి, ఉపాధ్యక్షుడు మద్ది వేంకటసుబ్బయ్యశ్రేష్ఠి, కార్యదర్శి, రావుబహదూరు కుంపూడి భగవంతంగుప్తగార్లనుఎన్నుకొనిరి. కార్యనిర్వాహక వర్గమునకు చుంచూరి రత్నమ్మగారు, కొల్లాకాశి విశ్వనాథ గుప్తగారు, తెల్లాకుల జాలయ్య గుప్తగారు, పైడా సుబ్బరామయ్య గుప్తగారు, రాజా పెద్ద సుబ్బరాయుడుగారు, పసుమర్తి వీరభద్ర స్వామిగారు, జె. నమ్మాళ్వారుగారు, కె. నాగభూషణరావుగారు, పి. యస్. యన్. తీర్థగిరి శ్రేష్ఠిగారు, యం. వి. గోపాలశెట్టిగారు, జి. రామచంద్ర గుప్తగారు, యం. ఏ. పాపన్న గుప్తగారు, శ్రీ చుంచూరు కన్నయ్యగారు, పి. రాధాకృష్ణ గుప్తగారు చుంచూరి రాధమ్మగార్లు నియమించబడిరి. భోజనము కాలమైనందున సభ తాత్కాలికముగా విరమించిరి.

స్థాయిసంఘ సమావేశము

(ట్రంకుటెలిఫోను ద్వారా)

నెల్లూరు, మే 18:—

20 వ ఆర్యవైశ్యమహాసభ స్థాయిసంఘం నేడుదయము సమావేశమైనది. శ్రీ కొప్పరపు సుబ్బయ్యశ్రేష్ఠిగారు అధ్యక్షతన వహించిరి. ఆరు మాసములలోగా ప్రతి గ్రామములోను ప్రాథమికసంఘములను స్థాపించుటకు తీర్మానించబడెను.

శ్రీ మద్ది వెంకటసుబ్బయ్య శ్రేష్ఠిగారికి సంఘోద్ధారక అను బిరుదు నిచ్చుటకు తీర్మానింపబడెను. (స్వ. వి.)

కాగితముపెల అమితముగా హెచ్చుట

దేశభాషా పత్రికలవారు తమ యిబ్బందులు ప్రభుత్వమునకు దెలుపుట

సం॥ రా॥ గవర్నరుకడ రాయబారము

నైనిటాలు, మే 15:—

లక్నోలోగల హక్, సాక్షికత్, బొద్ అక్బర్ అను మూడు దేశభాషా పత్రికల సంపాదకులు గవర్నరువద్దకు రాయబారము వెళ్లి అన్ని వార్తాపత్రికలవారు అందు ముఖ్యముగా దేశభాషా పత్రికలవారు ప్రస్తుతములో నగుచున్న యిబ్బందులను తెలుపుకొనిరి.

వార్తాపత్రికలు ముద్రితమగు కాగితము యితర అచ్చుపరికరాల వెల 250% వరకు ఎక్కువైనందున వార్తాపత్రికలు యిపుడు నష్టముతో నిర్వహింపబడుచున్నవనిన్నీ యుద్ధవార్తలగూర్చి వ్యాపించునట్టి లేనిపోని వదంతులను ప్రతిఘటించుటకు దేశభాషా పత్రికలు ముఖ్యమనియు, ప్రభుత్వశాఖలకు తెల్పింపబడు దేశభాషాపత్రికల చందా రేటును ఒకప్రతికి రూ. 3-8-0నుండి రూ. 6 లకు ప్రభుత్వము హెచ్చించవలెననియు యుద్ధప్రచారము జేయుటకు కొన్నిపత్రికలకు ప్రభుత్వము ధనసాహాయ్యము కూడా చేయవలెననియు పైరాయబారమువారు గవర్నరుగారికి విన్నవించుకొనిరి. గవర్నరుగారు రాయబారం వచించిన విషయమునన్నిటిని సావధానముగా విని వాటినిగూర్చి తగురీతిని ఆలోచించునట్లు దెలిపిరి.

(అ. ప్రె.)

యుద్ధవిమానమునకు విరాళం

కటకం, మే 15:—

యుద్ధవిమానము కొనునిమిత్తము ఒరిస్సా యుద్ధనిధినుండి 5000 పౌనులు ఇంగ్లాండుకు పంపబడెను.

(అ. ప్రె.)

ఎ. ఆర్. పి. రెగ్యులేషనులు

బందరులో అమలు జేయుట

(స్వకీయవిలేఖరి)

బందరు, మే 16:—

విమానదాడినుండి రక్షణ భాగ్యమునకుగాను, ప్రభుత్వ ఆర్డరులప్రకారము కృష్ణాజిల్లా కలెక్టరుగారైన రావుసాహెబు పి. వి. సుబ్బారావుగారు ఇండియా డిఫెన్సు చట్టము 52 (1) సెక్షన్ క్రింద బందరుపట్టణములోను, సముద్రతీరగ్రామములలోను దీపములు వెలిగించుపద్ధతినిగురించి ఉత్తర్వులను 12-5-41 తేదీన పోలీసువారికిని, బందరు మునిసిపల్ కమీషనరుగారికిని, రెవిన్యూదినజవల్ ఆఫీసరుగారికి జారీచేసిరి. ఈ ఉత్తర్వులను ప్రజలకు కరపత్రములద్వారాను, టంకువేసియు తెలియజేయబడును. బజారులోని కాఫీహోటల్సు, పాపులు, సినిమా వారు అడ్వర్టైజుమెంటుకుగాను దీపములు నుపయోగింపరాదు. పైరేటునిశేషనస్థలములలోను, అందుకు సంబంధించిన బిల్డింగులు, వాటి పరండాలలోను దీపపుకాంతిని బయటకు కనుబర్చుదీపముల పెట్టరాదు. యిండ్లలోని కాంతిగల దీపముల కాంతిని వీధులలోనికి ప్రసరించకుండ కాంతిని తగ్గించు పద్ధతులను వినియోగించవలెను. వీధులలోని పబ్లికు లైట్లకు షేడ్లువేయవలెను. వీధులలో ప్రయాణము చేయునపుడు, కిరసనాయిలు దీపపు కాంతిగాని, మైనపువత్తి దీపపు కాంతినిగాని మించకుండియుండు కాంతిగల దీపములనే ప్రజలు వాడవలెను. బహిర్గత ప్రదేశములో ప్రజలు పెట్రోమాక్సు లైటుగాని అట్టికాంతినిచ్చు యితర లైట్లనుగాని వాడరాదు. మోటారుకార్లకు ముందుండు లైట్లను కాంతి తగ్గించుటకు రంగుగల గుడ్డలను లైట్లకు కట్టవలెను. యింతియగాక సముద్రపు వైపునకు ప్రయాణముచేయు మోటార్లు లైట్లను ఆర్పివేయవలెను. పట్టణములో తిరుగు బండ్లకు వాడుదీపములకాంతి కిరసనాయిలు దీపముయొక్క గాని, మైనపువత్తి దీపముయొక్క కాంతిని మించకుండునట్లు గుడ్డలో లైట్లయొక్క కాంతిని తగ్గించవలెను. లైట్లవాడు విధానములో పైవిషయములు కొన్నిమాత్రమే. యితర విధానములుకూడా కరపత్రముల ద్వారా తెలుసుకొననగును. సముద్రపు అంచు పల్లెలలో యిండ్లలోని దీపముల కాంతి బయటకు కనుపించకుండా ఉండాలి. యిండ్లవెలుపల ఖాళీప్రదేశములలో పెట్రోమాక్సులైటుగాని, యిట్టికాంతినిచ్చు యితరవిధములైన లైట్లను వాడరాదు.

ఈ రెగ్యులేషన్‌లను ధిక్కరించువారికి ఏ పోలీసుఆఫీసరైనను, లేదా జిల్లామేజస్ట్రేటువల్ల అధికారముపొందిన ఏ ఇతరఆఫీసర్లు అయినను దీపముల రెగ్యులేటు చేయుననుల ఆర్డరులు యిచ్చుటకును, రెగ్యులేషన్‌లకు భిన్నముగా ప్రవర్తించువారిపై తగు చర్య తీసుకొనుటకును అధికార మివ్వబడినటుల తెలియుచున్నది.

మద్రాసు గవర్నరుగారి యుద్ధనిధి సహాయార్థముగాను బందరు డివిజనలు యుద్ధసంఘమువారి యాజమాన్యమున ఏర్పడిన ఎంటరుటైన్‌మెంటు కమిటీవారి అధ్వర్యమున నిన్న సాయంకాలము బందరు బృందావన టాకీహౌలునందు, జిల్లాకలెక్టరుగారైన రావుసాహెబు పి. వి. సుబ్బారావు పంతులుగారి సమక్షమున బెనిఫిటు ఎంటరుటైన్‌మెంటు ఇవ్వబడెను. శ్రీ కలెక్టరుగారు యుద్ధ విజృంభణగురించి చెప్పుతూ, ప్రజలు యుద్ధమునకు ధనసహాయము చేయవలెననియు, ఏ. ఆర్. పి. రెగ్యులేషన్‌లు అమలులో పెట్టబడువాటికి ప్రజలు దోహదము నివ్వవలెననియు, హెచ్చరించిరి. ఎంటరుటైన్‌మెంటు కమిటీ కార్యదర్శియు బందరు మునిసిపల్ కమీషనరుగారైన శ్రీ యస్. సీతారామయ్య నాయుడుగారి కృతజ్ఞతా వందనముతో సభముగిసెను.

* * *

బందరు, మే 15:—

ఆంధ్రరాష్ట్ర గౌడమహాజనసభ బందరులోని మచ్చులసావిడిలో (బలరామునిపేట) జరుగును. 30-5-41, 31-5-41 తేదీలలో విషయనిర్ణయసభలును 1-6-41 తేదీ మహాజనసభయును జరుగును. మహాసభ ప్రారంభము, మద్రాసు కార్పొరేషను మేయరుగారయిన శ్రీ సి. బాసుదేవుగారు జరుపుదురు. శ్రీ బత్తిన మార్కండేయులు బి. ఏ. గారు సభాధ్యక్షత వహించుదురు.

కృష్ణాజిల్లా కలెక్టరుగానున్న రావుసాహెబు శ్రీ పల్లి వెంకటసుబ్బారావు పంతులుగారు కలెక్టరుహోద్దా నిన్న సాయంకాలము శ్రీ మహంతు మహాశయోగారికి ఒప్పగింతచేసిరి. శ్రీ సుబ్బారావుగారు 31-7-41 వర్కు శెలవులోనుండి బందరులోనే యుందురు. (స్వ. వి.)

ఆర్యవైశ్య స్త్రీప్రబోధము

(ఐ)

13-వ ఆర్య వైశ్య మహిళా మహాసభ

శ్రీమతి నాళం సుశీలాదేవి ప్రారంభోపన్యాసము

(స్వకీయ విలేఖరి)

నెల్లూరు, మే 17:—

నేడు సాయంకాలము సుంకు నారాయణస్వామి నగరులో 13 వ ఆర్యవైశ్య మహిళా మహాసభ జరిగినది. స్త్రీలు ఘనూరు మూడువేలకు పైగా సభ నలంకరించియుండిరి. స్త్రీల ఉత్సాహము చెప్పనలవి కాదు. సభకు వచ్చినవారు శ్రీ బత్తుల కామాక్షమ్మ, పాదర్తి సుందరమ్మ, నాళం సుశీలాదేవి, కొల్లా కనకవల్లి తాయారమ్మ, ఆర్. సుబ్బమ్మ, యం. ఏ., ఓలేటి సరస్వతమ్మ, పూటూరు లక్ష్మీకాంతమ్మ, కె. సుశీలమ్మ, పత్తి కాంతమ్మ, పత్తి సుశీలమ్మ, కొల్లా సతీ తులశమ్మగార్లు కలరు. రాజమహేంద్రవరము వాస్తవ్యులు నాళం సుశీలాదేవిగారు సభను ప్రారంభించిరి. ఆహ్వాన సంఘాధ్యక్షురాలు శ్రీ చుంచూరు రాధమ్మ, ఉపన్యాసము చదివిరి. శ్రీ జవ్వాజి రాజరత్నమ్మగారు కరతాళధ్వనులకు మధ్య ఆధ్యక్షస్థానము నలంకరించి తమ ఉపన్యాసము చదివిరి (ఈ రెండు ఉపన్యాసములను నిన్న ప్రకటించితిమి.

ప్రారంభోపన్యాసము

నెల్లూరు, మే 17:—

నేడిచట సమావేశమైన పదమూడవ ఆర్యవైశ్యమహిళాసభను ప్రారంభించుచు రాజమహేంద్రవరం వాస్తవ్యురాలు శ్రీమతి నాళము సుశీలాదేవిగారు యీ క్రింది విధముగ నుపన్యసించిరి:—

సోదరీమణులకు వందనములు

ప్రపంచమంతయు ప్రచండయుద్ధముచే దద్దరిల్లిపోవుచున్న ఈ మహాక్లిష్టసమయమున మన మిక్కడ సభ గూడితిమి. ఈ సభ ప్రజాసంఘమున కంతకును వర్తించు సభ కాదు. ప్రత్యేక మొక కులసభ. ఈ సందిగ్ధ దినములలో కులసభలను కులసంస్థలను నిర్వహించు మంత భారమో మీకు వేఱుగ చెప్పనక్కఱలేదు. అయినను ఆహారపానీయము లెట్లు మనకు ముఖ్యావశ్యకములో, అట్లే సంఘాభ్యున్నతి కరములగు కార్యములును అవశ్యాచరణీయము లనుచున్నవి. ఏ సంఘమువారా సంఘముయొక్క అభ్యుదయ ప్రయత్నము లేమరక యెప్పటి కప్పుడు చేయకుండినచో, భారతదేశము యొక్క జాతీయతకే విఘాతము సంభవించును.

అంతేకాక, యిట్టి ఆపత్సమయమునందే ప్రతిసంఘమునకును బాధ్యతలు హెచ్చుగ నుండును. మన పాలకప్రభువులు యుద్ధమున మునిగియుండుటచే, దేశీయులకు తమ తమ పనులలో బాధ్యతలు హెచ్చుచుండుట సహజము. విదేశములనుండి ఎగుమతులు నిశ్శేషముగ స్తంభించిపోయిన యీ కాలమున, గృహపరిశ్రమల విలువ జ్ఞప్తికి వచ్చుటయె కాక, హెచ్చుగుచున్నది కూడ.

పూర్వకాలమున మన భారతదేశము గృహపరిశ్రమలమీదనే ఆధారపడియుండెడిది. నాగరకత ముదిరి తేజము గోలుపోయిన నేటికాలమున మనదేశము యంత్రములలో నిరుకుకొని యిడుమల నుడుచుచున్నది.

గృహపరిశ్రమ లనగానే, గృహధిష్ఠాన దేవతలగు నారీమతల్లులు నయనపథమున నగపడుచున్నారు. ఇంటిరాచరికమునకు ఇల్లాలే ఏలికసాని కదా. కావున గృహపరిశ్రమల పోషింపవలసిన బాధ్యత అంతయు ఇల్లాలిపైనే మోపబడుచున్నది. స్త్రీల శక్తి సామర్థ్యములు మన వేదశాస్త్రపురాణములలో అతిమాత్రముగ అగ్గింపబడియున్నవి. కాని, మాంద్యమున కలవడిన నేటి స్త్రీ ప్రపంచమున అట్టి మహత్తరశక్తి లోపించినది. ఇపు డిప్పుడు స్త్రీల యున్నతస్థానము కొంచెము కొంచెముగ గుర్తింపబడుచున్నది. కాని, మన వైశ్యకులమునందలి స్త్రీల స్థితి మాత్రము తక్కిన కులములందలి స్త్రీల స్థితికంటె అన్ని విషయముల యందును వెనుకబడియున్నదని చెప్పవలసివచ్చినందుకు నన్ను మన్నింప గోరుచున్నాను.

విద్య

వైశ్యకులము సర్వతోముఖముగ నభివృద్ధి నందవలయునన్న, ప్రధానసాధనము విద్యాసముపార్జనము. ప్రాయికముగ వైశ్యులు ధనవంతు లగుటచే, వారికి విద్య నభ్యసింపవలసిన యవసరములేదని ఒక విపరీతమైన అభిప్రాయము మనవారిలో ప్రబలుచున్నది. ఇది కేవలము పొరబాటును ప్రమాదము పైయున్నది. వైశ్యులు ధనవంతులగుటచే, వారే విద్య నేర్వవలసిన అవసరమును అర్హత యు అధికారము గలవారని నేను ఖండితముగ చెప్పగలను. వారు ధనవంతులు కావున పరసహాయము లేకయె విద్య నేర్వగలరు. వారు ధనవంతు లగుటయే కాక దానశీలురు గనుటచే, విద్య నేర్పినచో పాత్రాపాత్రత ఎఱింగి తమధనము సద్వినియోగము చేయగలరు. మఱియు వారు వాణిజ్యజీవులగుటచే, పరదేశముల జేగి వర్తకమర్మములు తెలిసికొనగలరు. కావున వైశ్యులు తక్కినకులములవారి కంటె అన్నివిధముల చేతను విద్య నేర్వవలసినవారని చెప్పితిని.

కాని మనకులమువారిలో విద్యాసక్తి మిక్కిలి తక్కువగనున్నదని చెప్పుటకెంతయు చింతించుచున్నాను. ఇంక మన యాడుబిడ్డల చదువు సంగతి తలచుకొన్న నా శరీరము గగుర్పొడుచుచున్నది. వారిచదువులన్నియు పెండ్లి చదువులుగ మాత్రమే పరిణమించుచున్నవి. మనస్త్రీలు చదువురానివారగుటచే, సాటి స్త్రీల నలువురలో నగుబాట్లకు లోనయి తలయెత్తి తిరుగలేనిదుస్థితికిపాల్పడుచున్నారు.

ఈ దుస్థితి తొలగించుటకై తల్లులు తమ పిల్లల చదువువిషయమై శ్రద్ధవహించి, వారికి ఉచితమైన విద్య వచ్చునటుల చేయవలెను. విద్యయనగా, బిఏ, ఎమ్ ఏ డిగ్రీల విద్యయని నా యభిప్రాయముకాదు. దేశభాషలలో నెక్కుడుగ రాజభాషలో కొలదిగ విద్య నభ్యసించి, సంగీతము చిత్రలేఖనము మున్నగు లలితకళలలో ప్రావీణ్యము సంపాదించుకొనుటయని నా యభిప్రాయము.

మన వైశ్యస్త్రీలు విద్య నేర్చినచో, మన జాతియందలి అజ్ఞానతమము నశించి, సహజ స్వభావముచేతనే మృదుహృదయలు, సాధుచరితలు, దానపరాయణలు నైన కారణమున సాటిసంఘములలో సానలుదీరిన జాతిరత్నములవలె ప్రకాశింపగలరని నా యాశయము.

సంగీతము

చదువు తరువాత రెండవస్థాన మలంకరించునది సంగీతము. ఇయ్యది స్త్రీల కత్యావశ్యకము. విశేషించి నా కత్యంతాభిమానము నైనది. గానకళకు సరస్వతీమూర్తియే మూలప్రకృతి. నిజమున కది సహజ సుకుమార గాత్రలగు స్త్రీల సొత్తు. వారు దాని నపేక్షించుటచే, మెల్లగ నాకళను పురుషమూర్తులు కైవసము చేసికొన్నారు. కాని యిపుడు మఱల మనము ఆ కళను ఆచికొనవలసియున్నది. పురుషస్థాపితములగు నానేక గానకళాపరిమత్తులలో స్త్రీల కంత ప్రవేశమెక్కడను నిచ్చుటలేదు. ఆపరిషత్తులు స్త్రీలచే స్థాపితములై, స్త్రీలచేతనే నడుపబడుచుండుచో, స్త్రీలలో నీకళమీద నావిద్య పెంపొందగలదు. నే నెఱిగినంతవఱకు మన యాంధ్రదేశమున నట్టిసంస్థ 'మహిళాగానసభ' యను పేరితో రాజమహేంద్రమున మాత్రమే కాన్పించుచున్నది. అందైనను వైశ్యస్త్రీలు, వైశ్యబాలికలు ఉత్సాహముగ పాల్గొనుట కాన్పింపదు. ఇది సత్రైతింగి వైశ్యస్త్రీలు తాము నేర్చియు, తమ బాలికలకు నేర్పించియు కళాపోషణకు గడంగుదురు గాకయని ఆశించుచున్నాను.

ఖద్దరు

తరువాత నేను చర్చింపదలచినది ఖద్దరు. ఇయ్యది గృహపరిశ్రమలలో కెల్ల నతిముఖ్యమైనది. మానవుని దేహధారణకు ప్రధానమైన కూడు గుడ్డలలో నేటి నాగరకసంఘమున కూటికంటె గుడ్డకె ఎక్కువ ప్రాముఖ్యమీయబడినది. అట్టి గుడ్డకు మనము పరదేశములపై నాధారపడియుండుట మిగుల శోచనీయము. మన వైశ్యస్త్రీలు వస్త్రధారణమున వ్యామోహితులై ఖద్దరుబట్టలు మోటుగ భావించుచున్నారు. ఖద్దరువస్త్రధారణము వలన గృహపరిశ్రమలు పోషింపబడి, మన ధనము మనదేశమున నిలుచుటయేగాక, మన స్త్రీలు నిర్మలములగను, వాంఛారాహిత్యమువలన ప్రపంచమున సామాన్యముగ సాధింపరానివిషయముండును. ఇయ్యది నా అనుభవైకవేద్యమైన విషయము. అంతేకాక, మహాత్మాగాంధీజీ ఖాదీ అహింసలమూలమునవనే, ఎన్నటికైనహిందూదేశమునకు స్వరాజ్యప్రాప్తి కలుగునని గట్టిగ చెప్పుచున్నాడు. కావున నిరపాయమైనట్టియు, నిరుపమానమైనట్టియు, పీడజనుల పాలిటి కల్పకమైనట్టియు ఖాదీవస్త్రధారణ విషయమున ముందంజవైచి, ప్రతిదినమును తీరిక సమయములలో రాట్నముపై నూలు దీయుచు, కూలివాండ్రచే తీయించుచు తమ సహజౌదార్యమునకు నిదర్శనముగ దీనజనులకు కూడు గల్పించి, లోకమున కాదర్శస్త్రీలు కావలెనని కోరుచున్నాను.

ఇంతే కాక, తమ అవకాశమునుబట్టి యింటికడనే చిన్నచిన్న తోటలను పెంచి, కాయగూరలను పండించుట, కుట్టు, అల్లిక, నేతపని, చిత్రలేఖనము మున్నగునవి చేయుట, యింటికి వలసిన సాధన సామగ్రిని సాధ్యమైనంతవఱ కింటివద్దనే తయారు చేయుట మున్నగునవి నేర్చి పురుషునకార్థిక పరిస్థితులలో తోడుపడుట ముఖ్యావశ్యకమైనది. ఇట్టి చిట్టిచిట్టి పనులచేతనే గృహపరిశ్రమలు అభివృద్ధి నొంది, కొన్ని నాళ్లకు మన మనుకొనియుండలేనంత వింతఫలితములు నొసంగును.

ప్రకృతి వైద్యము

తర్వాత నింకొక్కవిషయమున మన గృహిణులు శ్రద్ధ తీసికొనవలసియున్నారు. అది గృహవైద్యము. గృహవైద్య మనగనె చటుక్కున స్ఫురించునది ప్రకృతివైద్యమే. సాధారణముగ ఇండ్లలో వైద్యావసరము సంభవించినపుడు, నీటికి మాటికి బోలెడంత ధనమును వ్యయపరచి యింగ్లీషువైద్యులను పిలిపించి వారిచ్చు మందులిళ్లను మింగి, వారి సూదిపోట్లకు కత్తిపోటులకు శరీరము నప్పజెప్పి మిన్నకుందురు. ఆమందులు శరీరమునకు సరిపడకపోయినచో, అవి రసవిషగంధకము లగుటచే ప్రాణములను సైతము హరించును. ఎన్ని చిక్కులున్నను, ఎంత ధనవ్యయమైనను ప్రజలందఱు ఆ అపాయపద్ధతినే ఆశించెదరు. కాని ప్రకృతి చికిత్సను మాత్ర మవలంబింపరు. ఇపుడా వైద్యమునుగూర్చి విస్తారము చెప్పుటకు వీలులేదు. కాని ప్రకృతి చికిత్సయంత సౌకర్యమైనదియు, చౌకయైనదియు, నిరపాయమైనదియునగు వైద్యమింకొకటి లేదు. స్త్రీలు సాహసించి ప్రకృతివైద్యము నాచరించుచో దేశము ఆరోగ్యవంత మగును.

వరకట్నములు

అన్నిటికంటె ముందు మన వైశ్యస